VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

700874

File Copy
Dept of Information & Public Relation, Hyd A.P.

8 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం A 203

విశాలాంధ్ర

నంపుటి 11] విజయవాడ • 13 జూలై 1961 గురువారం • [సంచిక 118

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మలెపిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ నూరాపురం కర్నూలు జిల్లా

కేరళ స్థానికసంస్థల ఎన్నికల్లో లీగ్, కాంగ్రెస్, ప్రజా సోషలిస్టుపార్టీల ఒప్పందం?

తిరువనంతపురం, జూలై 12

కేరళ స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్‌లు ఒకరితో ఒకరు పోటీ పడకుండా పద్ధతిగా జిల్లాలో వాలనే ఒడంబడికకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఇక్కడ జరిగిన కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుల సమావేశ ఫలితంగా ఈ ఒడంబడిక కుదిరిందట.

'వట్టి విజ్ఞప్తులతో వలస విధానాన్ని నిర్మూలించడం అసాధ్యం'

నుక్రుమా గౌరవార్థం క్రెమ్లిన్‌లో జరిగిన విందులో నికిటా కృశ్చేవ్ ఉద్ఘాటన

మాస్కో, జూలై 11

"వట్టి విజ్ఞప్తులతోనూ, కోర్కెలను వెలిబుచ్చడంతోనూ మాత్రమే వలస విధానాన్ని నిర్మూలించడం సాధ్యం కాదు" అని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేడు క్రెమ్లిన్ భవనంలో ఘనా అధ్యక్షుడు డాక్టర్ నుక్రుమా గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ అన్నారు. నుక్రుమా ప్రస్తుతం సోవియట్ అతిథిగా మాస్కోలో ఉన్నారు.

కృశ్చేవ్ తన ప్రసంగంలో, ఇంకా ఇలా అన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

"ఆల్జీరియా, అంగోలా, మొదలైన ఆఫ్రికా ప్రజలు, జాతీయ విముక్తి కోసం పెద్దపెట్టున పోరాడుతున్నారు.

"కాంగోలో ఇరాన అనుసరిస్తున్న విధానం వలస పాలక దేశాలకూ, గుత్తపెట్టుబడిదారీ సంస్థలకూ ప్రయోజనకరంగా ఉంది. ఐరాసలోని కార్యనిర్వాహక శాఖలలో ప్రస్తుతం పిటికే ప్రాబల్యం ఉంది.

ఐరాస కార్యదర్శివర్గం ఆవశ్యకత

ఐరాస ప్రధాన కార్యదర్శి పదవిని రద్దుపరచి, ముగురు కార్యదర్శులతో కూడిన ఒక కార్యదర్శి వర్గాన్ని ఏర్పరచవలసిన అవసరాన్ని కృశ్చేవ్ పదేపదే నొక్కి చెప్పారు.

అట్లాంటిక్ కూటమికీ, వార్సా సంధికీ చెందిన దేశాలు, తటస్థ దేశాలూ అనే మూడు విభాగాలు దీనికి ఐరాస పక్షపాతదేశాలన్నీ వస్తాయనీ, అందువేత ఈ మూడు విభాగాల తరఫున ముగ్గురు కార్యదర్శులను నియమించాలనీ కృశ్చేవ్ పదేపదే నొక్కి చెప్పారు.

"ఐరాస సంస్థను కాపాడాలనే ఉద్దేశంతో చేసిన ప్రతిపాదనే ఇది. విశ్వరాజ్యసమితి వాస్తవంగా దేశాల మధ్య వివక్షతత్వాన్ని పెంపొందించేదానని, చీలికలు తేకూడదు" అని కృశ్చేవ్ అన్నారు.

"సోషలిస్టు దేశాల ప్రతినిధి అయిన ఒక కమ్యూనిస్టును, ఐరాస ప్రధాన కార్యదర్శిగా పశ్చిమ రాజ్యాలవారు ఎన్నటికీ రానివ్వరు" అని కృశ్చేవ్ అన్నారు.

"ఒక కమ్యూనిస్టు ఐరాస ప్రధాన కార్యదర్శి కావడం ఊహించదగిన విషయంగానూ, తిరుగుబాటులాంటి పరిణామంగానూ, పశ్చిమరాజ్యాలవారు పరిగణిస్తారు"నని అన్నారు.

"సోషలిస్టు దేశాలలో అపారమైన జనసంఖ్య ఉంది. సత్యమూ, బలమూ, వాటి పక్షాన ఉన్నాయి. అటువంటి దేశాలు కన్నవకుండా సామ్రాజ్యవాదులు అభీష్టాలకు తలఒగ్గి, వాటి అభ్యర్థులకే ఎందుకు ఓటు వేయాలి" అని కృశ్చేవ్ ప్రశ్నించారు.

సోవియట్ హక్కుల రక్షణకే దృఢ నిర్ణయం

ఐరాస ప్రస్తుతం సామ్రాజ్యవాదుల చేతిలో ఒక సాధనంగా ఉన్నదనీ, ఐరాసలో తమ పెత్తనాన్ని కొనసాగించుకోవాలనే సామ్రాజ్యవాద దేశాలు అనుకుంటున్నాయనీ, ఆయన విమర్శించారు. ఆ సంస్థ తన విధ్వంసక ధర్మాన్ని నిర్వర్తించకుండా ఈ సామ్రాజ్యవాద దేశాలు అడ్డుతగులుతున్నాయన్నారు.

"ఒకవేళ ప్రపంచంలోని దేశాలన్నీ కలిసి సోవియట్ ప్రయోజనాలకు వ్యతిరేకమనూ, సోవియట్ భద్రతకు ప్రమాదకరమనూ, అయిన ఒక నిర్ణయాన్ని చేసినప్పటికీ, అటువంటి నిర్ణయాన్ని సోవియట్ గుర్తించదు. సాయుధబలంతో తన హక్కులను కాపాడుకొని తీరుతుంద"ని కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

"అందుకు అవసరమయిన సాధనాలు మాకు మాకేశంలో ఉన్నవి" అన్నారు.

"తన స్వాతంత్ర్యానికి విఘాతం ఇచ్చి, దానిని కాపాడుకోడానికి కావలసిన సాధనసంపత్తి కలిగివున్న స్వాతంత్ర్య కాముక దేశం ఏదైనాసరే ఇటువంటి నిర్ణయమే చేసుకుంటుంద"ని కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

ప్రణాళిక పథకాల మంజూరులో జాప్యం

1345 పథకాల్లో ఇప్పటికి 177 మాత్రమే మంజూరు

హైదరాబాద్, జూలై 11

ప్రస్తుత ఆర్థిక సంవత్సర కార్యక్రమంలో చేర్చబడ్డ 1345 ప్రణాళికా పథకాలలో 177 మాత్రమే ఇప్పటికి మంజూరయి వున్నాయని నేడిక్కడ జరిగిన ప్రణాళికాభివృద్ధి సమన్వయ సంఘ సమావేశంలో వెల్లడి అయింది.

పథకాలను మంజూరు చేయటంలో ఇంత జాప్యం జరగడం చాలా తీవ్రమయిన విషయమని సమావేశం అభిప్రాయపడింది.

ఈ సమస్యపై సంఘంలో ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులూ, శాఖాధిపతులూ సభ్యులు.

సమావేశంలో పాల్గొన్న ప్రణాళికా కమిటీ సభ్యుడు శ్రీ త్రివేది మాట్లాడుతూ, శాసనసభ బడ్జెట్‌ను ఆమోదించిన వెంటనే రాష్ట్రప్రభుత్వం అందులో చేర్చబడ్డ పథకాలను మంజూరు చేయాలనీ, ఏప్రిల్ - జూన్ నెలల మధ్య శాఖలు అభివృద్ధి కార్యకలాపాలు చురుకుగా సాగించవలసిన తరుణమనీ అన్నారు.

ఈ ఏడు బడ్జెట్ ప్రణాళికా పథకాలకు కేటాయించిన రు 49 కోట్లలో 8 కోట్ల 99 లక్షలు ఏప్రిల్, మే మాసాల్లో ఖర్చయింది.

ద్వితీయ ప్రణాళిక గురించి సమావేశంవారు పరిశీలన జరిపారు. ద్వితీయ ప్రణాళిక మొత్తంచూస్తే ఆర్థిక లక్ష్యాలను మించిపోయినట్లు తేలింది. రు. 181 కోట్ల, 100 లక్షల ద్వితీయ ప్రణాళికలో ఖర్చుచేయవలసివుంటే దాదాపు రు.188 కోట్ల 50 లక్షలవరకు ఖర్చు అయింది. ఆర్థిక లక్ష్యాలను మించిపోయిన మూడు రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి. మిగిలినవి మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలు.

స్కీముల మంజూరులో జాప్యం

ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారు సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళికలో చేర్చిన వివిధ పథకాలను మంజూరు చేయడంలో చాలా జాప్యం జరుగుతున్నదనీ, ఈ జాప్యాన్ని అరికట్టడానికి తగు నిర్దిష్ట చర్యలను తీసుకోడానికి నిర్ణయించామనీ తెలియజేశారు.

ఈ జాప్యానికి అసలు కారణం లేదనీ అన్న ప్రశ్నకు సమాధానంచెబుతూ "అప్పర్ డివిజన్ గుమాస్తానుండి ప్రభుత్వ కార్యదర్శివరకూ అందరూ బాధ్యులేనని" అన్నారు.

జిల్లాలవారీగా, అవసరమైతే బ్లాకువారీగా ద్వితీయ ప్రణాళిక సాధించిన ఫలితాల సమీక్షలను ప్రచురించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పుతున్న వివిధపరిశ్రమలకు ఇంజనీర్లు దొరకటంలేదని సమన్వయ సంఘంలో సభ్యులు తెలియజేశారు.

ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యార్థులను మరింత ఎక్కువగా చేర్చుకోవటట్లు, సీట్లు హెచ్చించేటట్లు విద్యాశాఖ చూడాలనీ, ఆ విధంగా ఎక్కువమంది ఇంజనీర్లు శిక్షణ పొందడానికి వీలవుతుందనీ సమావేశం వారు సూచించారు.

ఆర్. టి. సి. డివిజనల్ కార్యాలయం

విజయవాడ తరలింపు

హైదరాబాద్, జూలై 11

రోడ్డు రవాణా కార్పొరేషన్ డివిజనల్ కార్యాలయాన్ని బందరు నుండి విజయవాడలో నిర్మించిన కొత్త భవనాలకు తరలించుకున్నారు. విజయవాడ బస్‌స్టాండుకు ఆనుకొని ఈ కొత్త భవనాలున్నాయి. జూలై 15 నుండి ఈ కార్యాలయాలు విజయవాడ చేరతాయి.

చైనా విదేశాంగ మంత్రి చెన్ యీకి కృశ్చేవ్ విందు

మాస్కో, జూలై 11

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ గౌరవార్థం ఇక్కడ క్రెమ్లిన్ భవనంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఇటీవల విందు ఏర్పాటు చేశారు.

విందుకు ప్రముఖ సోవియట్ నాయకులు బోర్జోవ్, కోసిగిన్, మికోయాన్, విదేశాంగ మంత్రి గ్రోమికో స్కాన్‌బోర్, ప్రథమ డిప్యూటీ విదేశాంగ మంత్రి కుజ్నెట్సోవ్, విదేశ వ్యాపార ఉపమంత్రి కుమికిన్ మొదలైనవారు హాజరయ్యారు.

విందు అనంతరం స్నేహపూర్వక సంభాషణలు ఉభయపక్షాల మధ్య జరిగాయి.

ఫిన్లండుకొత్తరాయబారి

న్యూఢిల్లీ, జూలై 11

భారతదేశంలో ఫిన్లండు కొత్త రాయబారిగా నియమించబడిన శ్రీ ఆర్థర్ హెలినియస్ నేడు తన అర్హతా పత్రాలను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించారు.

ఆగ్నేయ రైల్వేలో ఒక చోట ఒక యింజనూ, బాలంగు బాగన్లూ పట్టాలు తప్పాయని వార్త.

ఆల్జీరియా, అంగోలా ప్రజల స్వతంత్రపోరాటానికి జేజేలు

మాస్కో, జూలై 11

"వట్టి విజ్ఞప్తులతోనూ, కోర్కెలను వెలిబుచ్చడంతోనూ మాత్రమే వలస విధానాన్ని నిర్మూలించడం సాధ్యం కాదు" అని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేడు క్రెమ్లిన్ భవనంలో ఘనా అధ్యక్షుడు డాక్టర్ నుక్రుమా గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ అన్నారు. నుక్రుమా ప్రస్తుతం సోవియట్ అతిథిగా మాస్కోలో ఉన్నారు.

కృశ్చేవ్ తన ప్రసంగంలో, ఇంకా ఇలా అన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

"ఆల్జీరియా, అంగోలా, మొదలైన ఆఫ్రికా ప్రజలు, జాతీయ విముక్తి కోసం పెద్దపెట్టున పోరాడుతున్నారు.

"కాంగోలో ఇరాన అనుసరిస్తున్న విధానం వలస పాలక దేశాలకూ, గుత్తపెట్టుబడిదారీ సంస్థలకూ ప్రయోజనకరంగా ఉంది. ఐరాసలోని కార్యనిర్వాహక శాఖలలో ప్రస్తుతం పిటికే ప్రాబల్యం ఉంది.

ఐరాస కార్యదర్శివర్గం ఆవశ్యకత

ఐరాస ప్రధాన కార్యదర్శి పదవిని రద్దుపరచి, ముగురు కార్యదర్శులతో కూడిన ఒక కార్యదర్శి వర్గాన్ని ఏర్పరచవలసిన అవసరాన్ని కృశ్చేవ్ పదేపదే నొక్కి చెప్పారు.

అట్లాంటిక్ కూటమికీ, వార్సా సంధికీ చెందిన దేశాలు, తటస్థ దేశాలూ అనే మూడు విభాగాలు దీనికి ఐరాస పక్షపాతదేశాలన్నీ వస్తాయనీ, అందువేత ఈ మూడు విభాగాల తరఫున ముగ్గురు కార్యదర్శులను నియమించాలనీ కృశ్చేవ్ పదేపదే నొక్కి చెప్పారు.

"ఐరాస సంస్థను కాపాడాలనే ఉద్దేశంతో చేసిన ప్రతిపాదనే ఇది. విశ్వరాజ్యసమితి వాస్తవంగా దేశాల మధ్య వివక్షతత్వాన్ని పెంపొందించేదానని, చీలికలు తేకూడదు" అని కృశ్చేవ్ అన్నారు.

"సోషలిస్టు దేశాల ప్రతినిధి అయిన ఒక కమ్యూనిస్టును, ఐరాస ప్రధాన కార్యదర్శిగా పశ్చిమ రాజ్యాలవారు ఎన్నటికీ రానివ్వరు" అని కృశ్చేవ్ అన్నారు.

"ఒక కమ్యూనిస్టు ఐరాస ప్రధాన కార్యదర్శి కావడం ఊహించదగిన విషయంగానూ, తిరుగుబాటులాంటి పరిణామంగానూ, పశ్చిమరాజ్యాలవారు పరిగణిస్తారు"నని అన్నారు.

"సోషలిస్టు దేశాలలో అపారమైన జనసంఖ్య ఉంది. సత్యమూ, బలమూ, వాటి పక్షాన ఉన్నాయి. అటువంటి దేశాలు కన్నవకుండా సామ్రాజ్యవాదుల అభీష్టాలకు తలఒగ్గి, వాటి అభ్యర్థులకే ఎందుకు ఓటు వేయాలి" అని కృశ్చేవ్ ప్రశ్నించారు.

సోవియట్ హక్కుల రక్షణకే దృఢ నిర్ణయం

ఐరాస ప్రస్తుతం సామ్రాజ్యవాదుల చేతిలో ఒక సాధనంగా ఉన్నదనీ, ఐరాసలో తమ పెత్తనాన్ని కొనసాగించుకోవాలనే సామ్రాజ్యవాద దేశాలు అనుకుంటున్నాయనీ, ఆయన విమర్శించారు. ఆ సంస్థ తన విధ్వంసక ధర్మాన్ని నిర్వర్తించకుండా ఈ సామ్రాజ్యవాద దేశాలు అడ్డుతగులుతున్నాయన్నారు.

"ఒకవేళ ప్రపంచంలోని దేశాలన్నీ కలిసి సోవియట్ ప్రయోజనాలకు వ్యతిరేకమనూ, సోవియట్ భద్రతకు ప్రమాదకరమనూ, అయిన ఒక నిర్ణయాన్ని చేసినప్పటికీ, అటువంటి నిర్ణయాన్ని సోవియట్ గుర్తించదు. సాయుధబలంతో తన హక్కులను కాపాడుకొని తీరుతుంద"ని కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

"అందుకు అవసరమయిన సాధనాలు మాకు మాకేశంలో ఉన్నవి" అన్నారు.

"తన స్వాతంత్ర్యానికి విఘాతం ఇచ్చి, దానిని కాపాడుకోడానికి కావలసిన సాధనసంపత్తి కలిగివున్న స్వాతంత్ర్య కాముక దేశం ఏదైనాసరే ఇటువంటి నిర్ణయమే చేసుకుంటుంద"ని కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

అయూబ్ - కెన్నెడీ సంభాషణలు

కాశ్మీర్ సమస్య ఒక చర్చనీయాంశం

వాషింగ్టన్, జూలై 11

పాకిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్‌ఖాన్ ఈనాడు వాషింగ్టన్ చేరుకున్న కొద్దిసేపట్లోనే వైట్ హౌస్‌కి వెళ్ళి, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీతో రెండుగంటలసేపు సంభాషణలు జరిపారు.

బెర్లిన్, జర్మనీ సమస్యల విషయమై సోవియట్ ఒత్తిడి, చైనా, లావోస్ సమస్యలూ, ఆగ్నేయాసియా భద్రత తదితర అంతర్జాతీయ సమస్యలను గురించి వారిద్దరూ చర్చించారు.

చర్చల అనంతరం, పత్రికా విశేషులనోట్లో కెన్నెడీస్వయంగామాట్లాడుతూ, "చర్చలు చాలా చక్కగానూ, ఫలప్రదంగానూ" సాగాయన్నారు.

సంభాషణలు రేపుకూడా కొనసాగుతాయనీ, పాకిస్తాన్ ఆర్థిక అభివృద్ధిని గురించీ, కాశ్మీర్ తగాదాను గురించీ, రేపు చర్చ జరుగుతుందనీ అమెరికా అధ్యక్ష కార్యాలయోద్యోగి తరువాత విలేకరులతో అన్నారు.

హైదరాబాద్ విలీనం మార్పుపై ఉపముఖ్యమంత్రి విమర్శ:

పెద్దమనిషి ఒప్పందానికి విరుద్ధమని ప్రకటన

హైదరాబాద్, జూలై 12

ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం తెలంగాణా - ఆంధ్ర ప్రాంతాల కాంగ్రెస్ నాయకులమధ్య జరిగిన 'పెద్దమనిషి ఒప్పందం' ప్రకారం అయిదు ప్రధాన శాఖల్లో రెండు తెలంగాణా ప్రాంతీయులకుఇవ్వవలసి యుండగా నేడు వారి చేతుల్లో ఒక ప్రధానశాఖ మిగిలివున్నదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. విజయరంగారెడ్డి నేడు విమర్శించారు.

పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ రంగారెడ్డి ఇలా అన్నారు.

"తెలంగాణాకు చెందిన మంత్రి చేతినుండి హోంశాఖను తప్పించిన తరువాత నేడు తెలంగాణా మంత్రుల చేతిలో మిగిలివున్న ప్రధాన శాఖ రెవెన్యూశాఖ ఒకటే. మిగతా ప్రధాన శాఖలైన ఆర్థిక, హోం వ్యాపార పరిశ్రమ, ప్రణాళిక శాఖలు ఆంధ్ర ప్రాంతంవారి చేతుల్లో వున్నవి.

లోగడ జరిగిన 'పెద్దమనిషి ఒప్పందం' ప్రకారం అయిదు ప్రధాన శాఖల్లో రెండు తెలంగాణా ప్రాంతీయులకుఇవ్వవలసి తెలంగాణా ప్రజలు, ప్రాంతీయులమిటే కోరినప్పుడల్లా ఇనితెలంగాణాప్రాంతీయులచేతుల్లోనే వుండాలి కనుక సంవత్సరాల పరిమితి ప్రభుత్వోద్యోగాలకు, రెండు ప్రాంతాలకూ చేసు చేసు ఐడెట్లుండాలనే విషయానికి సంబంధించినది ఈ ఒడంబడిక ఇంకా కొన్నార్థ్ అమలు జరగాలనే వాంఛిత అభిప్రాయం."

వీరంగా పేరుపడ్డ సచివాలయం నిర్మించే విషయమై తనఅభిప్రాయం వెలువెడుపుటానికి శ్రీ రంగారెడ్డి నిరాకరించారు. ఈ ప్రతిపాదనపై రాష్ట్ర రాజధానిలో ఈ వున్న వ్యతిరేకతను గురించి శ్రీ రాజేంద్రప్రసాద్‌కు తెలియజేసి సహకరించగా తనకు కొంతమంది సూచించారనీ, అయితే మంత్రివర్గ నిర్ణయానికి తాను కట్టుబడివున్నందువల్ల అలా చేయలేదనీ అన్నారు.

తెలంగాణాకు చెందనివారు తెలంగాణాలో భూములు కొనకుండా నిషేధించాలని మంత్రివర్గం కొన్నార్థ్ క్రితం నిర్ణయించినదనీ, అయితే శాసనసభలో ఆంధ్ర ప్రాంతానికి చెందినవారే ఎక్కువమంది వున్నందువల్ల ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదం పొందడం సాధ్యంకాదనీ శ్రీ రంగారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో శ్రీ సంజీవరెడ్డి పర్యటనవల్ల కాంగ్రెసులో ఐక్యత వచ్చిందాఅని విలేకరులు ప్రశ్నించగా ఆ శంకనే నివృత్తిన్నా ఐక్యత వచ్చినట్లు చెప్పలేమని అన్నారు. (వి వి)

పూరీ, కటక్ డెల్టా జిల్లాలకు ప్రమాదం

ఇంకా తగ్గలేదని వార్త; ప్రజలకు విమానం నుండి ఆహారం చేరవేత

కటక్, జూలై 11

కటక్ పట్టణానికి, హీరాకుడ్ ఆనకట్టకు ప్రమాదం తప్పినప్పటికీ, మహానందినదిలోనికి వచ్చి పడుతున్న నీటి ప్రవాహంమూలంగా కటక్, పూరీ జిల్లాలకు ప్రమాదమింకా తప్పలేదు.

హీరాకుడ్ రిజర్వాయరులో నీటి మట్టం నేటి సాయంత్రానికి కొద్దిగా తగ్గింది. గంటకు అంగుళంలోదశాంశం ప్రకారం తగ్గుతున్నది.

హీరాకుడ్ రిజర్వాయరును రక్షించేందుకుగా రిజర్వాయర్ నుండి వదలిన నీటి మూలంగా కటక్, పూరీ జిల్లాలలోని డెల్టా ప్రాంతాలను ముంచివేస్తున్నవి. పూరీ జిల్లాలో అనేక గ్రామాలు నీటమునిగి వున్నాయి. ఈ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

వరద బాధితుల రక్షణకై ఆగ్రా నుంటి భువనేశ్వరానికి 12 పడవలను విమానాలలో తీసుకొని వచ్చారు.

వరద ప్రాంతాలలో చిక్కుకొని పోయిన ప్రజలకై రాష్ట్ర ప్రభుత్వం 15 టన్నుల ఆహారపదార్థాలు విమానాల నుండి క్రిందికి పడవేసింది. వైద్య సహాయంకోసం వైద్యానికి చెందిన డాక్టర్లను పిలిపించారు.

కటక్ పట్టణంలోని పల్లపుప్రాంతాల నుండి వెళ్ళిపోయిన వారు క్రమక్రమంగా తిరిగి వస్తున్నారు.

ఎన్నికల నిధిని వరద నివారణ నిధికి జమ చేయండి

ప్రధాని నెహ్రూకు రాజాజీ విజ్ఞప్తి

మద్రాసు, జూలై 11

అసహ్యకరమైన ఎన్నికల నిధి కనుగొన్నను గట్టిగా అరికట్టి, ఆ డబ్బును స్వాధీనం చేసుకొని ప్రధాని జాతీయ సహాయ నిధిలో జమకట్టాలని ప్రధాని నెహ్రూకు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజాగోపాలాచారి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై శ్రీ రాజాగోపాలాచారి "స్వరాజ్య" వారపత్రికలో ఇంకా ఇలా వ్రాశారు.

"ఎన్నికల ఖర్చుపై పరిమితి విధించే చట్టాన్ని భగ్నంచేసే పథకాలను ప్రధాన మంత్రి బలపరచకూడదు. వరదలవలన కలిగిన అపార నష్టాన్ని ఈ ఎన్నికలనిధులతో పూడ్చవచ్చును. ఎన్నికల నిధులను పోగుచేయడంలో ప్రభుత్వాధికారులే సాధనంగా ఉన్నారు. అందువేత ప్రభుత్వం సులభంగా ఆ డబ్బును తీసుకొనవచ్చును. తనపార్టీకి మద్దతుంటేని మహారాజుగా ఉన్న ప్రధానమంత్రి తన అధికారాన్ని ఉపయోగించి ఎన్నికల నిధిని వరద నివారణ సహాయ కార్యక్రమాలకు వెంటనే మళ్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో రంగారెడ్డి చర్చలు

హైదరాబాద్, జూలై 12

ఢిల్లీకి వెళ్ళి నేడు తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి కాంగ్రెసుకు ఢిల్లీ వెళ్ళి తీసుకున్న నిర్ణయాలు ప్రజాక్షేమానికనుగుణమైనవి అని తాను ఏమీ చెప్పదలచుకోలేదని విలేకరులతో అన్నారు.

తను రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, కేంద్ర హోంమంత్రిని, శ్రీ జగజీవన్ రామ్ మొదలగువారిని కలుసుకొని "అంతరంగిక విషయా"లను గురించి సంభాషించానని మంత్రి అన్నారు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారి కోర్కెపైనే శ్రీ రంగారెడ్డి ఢిల్లీకి వెళ్ళినట్లు తెలుస్తున్నది. ఆంధ్రలో తెలంగాణా మంత్రి నిర్వహిస్తున్న హోంశాఖను ముఖ్యమంత్రి తీసుకొన్న విషయమై శ్రీ కె. విజయరంగారెడ్డి లోగడ అధిష్ఠాన వర్గానికి నివేదించారంట. ఆ విషయం మాట్లాడడానికే వారు ఈసారి పిలిపించినట్లు తెలుస్తున్నది. (వి వి)

ఉస్మానియా యూనివర్సిటీలో 10,000 మంది విద్యార్థులసమ్మె

జీతాలు హెచ్చించినందుకు అసమ్మతి

హైదరాబాద్, జూలై 11

జీతాలు హెచ్చించినందుకు నిరసనగా ఉస్మానియా యూనివర్సిటీలోను, అనుబంధ కళాశాలలలోనుఉన్న విద్యార్థులు నేడు చేసినసమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా జరిగింది. దాదాపు 10,000 మంది విద్యార్థులు నేడు క్లాసులకు హాజరు కాలేదు.

యూనివర్సిటీ ఆవరణపద్ద, నగరంలోని వివిధ కాలేజీలపద్ద పెద్ద యెత్తున పోలీసుబందోబస్తు జేశారు.

విద్యార్థి నాయకులు ఎక్కువ ప్రదేశాలలో సమ్మెలో పాల్గొన్నారు. విద్యార్థులు ముందుగా విశేషభద్రతనీ కాలేజీపద్ద జేరారు. నగర ప్రధాన వీధులనుండా పూర్వేగింపు జరుపుతూ నిజాం కాలేజికి వెళ్ళారు. జీతాలు హెచ్చింపును ఉపసంహరించాలనీ, ఉచితంగా విద్యనందించాలనీ, యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌ను నిలదీసి అడుగుతూ నినాదాలు ఇచ్చారు.

సమ్మెకు విలువయిచ్చిన విద్యార్థుల ఉన్నతాధికార కమిటీఅధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి విద్యార్థులసభలో ప్రసంగిస్తూ, జీతాలు హెచ్చిస్తూ చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వంమార్చాలనీఅవిధంగా పేద, మధ్యతరగతివిద్యార్థులకు సహాయపడాలనీ కోరారు.

హైదరాబాద్ విద్యార్థి సంఘకార్యదర్శి శ్రీ ఎన్ వి శ్రీహరి మాట్లాడుతూ, విద్యార్థులను విభజించగానూ, శాంతియుతంగానూ తమ ఆందోళన సాగించాలని కోరారు. ప్రజలు, తల్లిదండ్రులు, పత్రికలు యూనివర్సిటీ అధికారులపై పత్రికి తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేశారు. జీతాలను హెచ్చిస్తూ చేసిన అనుచిత నిర్ణయాన్ని మార్చుకోవలసిందిగా శ్రీ శ్రీహరి అధికారులను కోరారు.

యూనివర్సిటీ అధికారులు నిర్మాణాత్మకమైన, ప్రయోజనకరమైన సమాధానాన్ని 48 గంటలలోగా యివ్వనిపక్షంలో, విద్యార్థి నాయకులతో ఈ సమస్యపై సంభాషణలకు అవకాశం యివ్వనిపక్షంలో తుదిమార్గంగా విద్యార్థులు ఎటువంటి తీవ్రచర్యలైనా దిగవలసి వస్తుందని హెచ్చరించుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

అధికారుల నిర్లక్ష్య వైఖరి

సమ్మె పరిస్థితి గురించి యూనివర్సిటీ అధికారులను అడుగగా యీ సమ్మె యావత్తును కించపరుస్తూ మాట్లాడారు. కాలేజీప్రారంభించి కొద్దిదినాలవడం వలన తరగతులకు ఎక్కువమంది హాజరు కారని" అసలు సమ్మె జరగనే లేదని లేకగా తోసి పారవేశారు.

రెండో రోజుకూడా సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, జూలై 12

ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థుల సమ్మె నేడు రెండవ రోజుకూడా కొనసాగుతోంది. సమ్మె నిన్న ప్రారంభమయింది.

నిజామ్ కాలేజీ, లా కాలేజీ, వికర్ధని కాలేజ్, సైఫాబాద్ కాలేజీల్లో ఒక్కవిద్యార్థికూడా కనిపించడంలేదు.

అన్ని కళాశాలల్లో పోలీసు బందోబస్తు వుంది.

విద్యార్థులు చిరకాలంగా పోరాడాలనే దృఢనిశ్చయంతో వున్నారు. విద్యార్థుల కోర్కెలను ఏ మాత్రం మన్నించరాదనే వెంకటరంగంలో విశ్వవిద్యాలయ అధికారులు వున్నట్లు తెలుస్తోంది.

అన్ని కాలేజీల్లో సమ్మెకొనసాగుతున్నప్పుడు కళాశాలలో మాత్రం సమ్మె జరగడంలేదు. ఇది ప్రతిపాదిత జరిగే మార్పులకు విషయమే.

గతరాత్రి జరిగిన లా కాలేజీ విద్యార్థుల జనరల్ బాడీ సమావేశంలో ఫీజులు పెంచినందుకు నిరసించుతూ ఒక తీర్మానం చేశారు. ఈ పెంపువల్ల పేద విద్యార్థులను బాగా దెబ్బతీస్తున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

విద్యార్థులు ఈ వేళకూడా తమ వార్షిక సమావేశం నిన్న ముగిసింది.

ప్రభుత్వం స్థాపించబోయే ప్రధాన పరిశ్రమలకనుగుణమైన భవన నిర్మాణం మొదలను కట్టడపు పనులన్నీ పబ్లిక్ వర్క్స్ శాఖే అప్పజెప్పాలని సమావేశం మరొక తీర్మానం చేసింది.

వచ్చే సంవత్సరానికి శ్రీ కాసిరెడ్డి సత్యనారాయణను అధ్యక్షుడుగానూ, శ్రీ డి వి యస్ రాజు, యం వి సూర్య ప్రకాశం ఉపాధ్యక్షులుగానూ ఎన్నికయ్యారు. శ్రీ డి యస్ రామూర్తి ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ జి వెంకట్రాయుడు, శ్రీ వి వి సుబ్రహ్మణ్యం కార్యదర్శులుగానూ ఎన్నికయ్యారు.

ఇంజనీర్ల ఇబ్బందులు

పరిశీలనకు కమిటీని నియమించాలని తీర్మానం

హైదరాబాద్, జూలై 11

ఇంజనీర్ల ఇబ్బందులను గూర్చి విచారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల సంఘం తీర్మానించింది.

రెండురోజులుగా జరుగుతున్న సంఘ కార్యదర్శుల సమావేశం నిన్న ముగిసింది.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, జూలై 12

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు గారు ఇలా ప్రకటిస్తున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యీ మధ్యకాలంలో పెంచిన ఫీజులను తగ్గించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు గత కొలదిరోజులుగా కోరుతున్నారు. విశ్వవిద్యాలయ అధికారులుమాత్రం యీ విషయం ఖాతరు చేసినట్లులేదు. ఇట్టి అధికారుల వైఖరికి నిరసనగానూ, వెంటనే ఫీజులను

(మిగతా 6 వ పేజీలో)

భాక్రావిద్యుత్ కేంద్రానికి సోవియట్ సహాయం

శ్రీ నగర్, జూలై 11

సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మితమవుతున్న భాక్రా నంగల్ తట్టు విద్యుత్కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని కేంద్రహోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఉత్తర మండలం సమితిలో తెలియజేశారు.

ఈ విద్యుత్కేంద్రంలో 8 లక్షల

ప్లవనామ సంవత్సర
అషాఢ శు॥ పాడ్యమి రా 2 56
పునర్వసు పగలు 1 44

విశాలాంధ్ర

గురువారం 13-7-61

ప్రభుత్వయంత్రం

"ప్రభుత్వోద్యోగులు నియమబద్ధంగా వ్యవహరించాలి ఇది ఆశయంగా వుంటేనే చాలదు ఆచరణలోకి రావాలి మనందరి వ్యక్తిగత శ్రేయస్సుకుకూడా అది అపసరం నియమబద్ధ నడవడికకీ, సామర్థ్యానికీ, సహకారానికీ, మర్యాద మన్ననలకూ మన ప్రభుత్వయంత్రం ఆదర్శప్రాయంగా వుండాలి" అని ప్రధాన మంత్రి నెహ్రూ ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి చేశారు

మంత్రులెవరైనా కావచ్చు ప్రభుత్వం ఏ పార్టీదైనాకావచ్చు కాని పరిపాలనస్థాయికి సామర్థ్యానికి సక్రమంగా అనుకున్న పనులు వెరవెరడానికి ప్రభుత్వయంత్రాంగం అందులో పని చేస్తున్న ఉద్యోగులు కీలకపాత్ర నిర్వహించవలసివుంది కనుక ఆ యంత్రం బాగా నడవాలని అందులో ప్రతి వ్యక్తీ నియమబద్ధంగావుండాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి చేయడం సముచితంగా వుంది జాతియ పునర్నిర్మాణ కృషి జయప్రదంగా సాగాలంటే ప్రభుత్వోద్యోగులు ఆదర్శప్రాయంగా నడుచుకోవడం అత్యంతవసరం అనడంలో నూ సందేహంలేదు

కాని ఇప్పుడున్న మొత్తం పరిస్థితులను, పరిపాలిస్తున్న పార్టీని, ఆ పార్టీ తరపునవున్న మంత్రులనూ వారు ప్రదర్శిస్తున్న నడవడికనూ గమనంలోకి తీసుకోకుండా కేవలం ఉద్యోగయంత్రం ఆదర్శంగా వుండాలని చెప్పినంత మాత్రాన అది అమల్లోకి వస్తుందని ఆశించలేము; ఆ సమస్యను సమగ్రంగా ఆలోచించి పరిష్కరించనూ లేము

బ్రిటిషు ప్రభుత్వం పోయి జాతియ ప్రభుత్వం వచ్చిందికాని ప్రభుత్వ యంత్రాంగం మాత్రం మారలేదు నూతనోత్సాహాన్ని ఆశయాలనూ, ఆదర్శాలనూ అమలు జరపగలవిధంగా ఆ యంత్రం సంస్కరించబడనే లేదు సంస్కరించబడకపోగా అనేక అంశాలలో ఆనాటికంటే అధ్వాన్నమైన పరిస్థితిలో ప్రభుత్వ యంత్రాంగం నడుస్తున్నదన్నా అతిశయోక్తి కానేరదు

అవినీతి, లంచగొండితనం ఆనాటికంటే యీనాడు తక్కువగా వున్నాయని చెప్పలేము పైగా ఎక్కువైనాయి నియమాలకూ, నిబంధనలకూ నిమిత్తం లేకుండా పైనుండి జోక్యం కలిగించుకోవడం అప్పటికంటే ఇప్పుడు తక్కువనలేము పైగా విచ్చలవిడిగానే సాగుతోంది ఆనాడు తమ పరిపాలనను కాపాడుకోవడానికి ఎన్ని అడ్డమైన పనులుచేసినా, బ్రిటిషు సామ్రాజ్యవాదులు వాళ్లు నిర్ణయించిన నిబంధనలనైనా నిరంకుశోద్యోగులు పాటించేటట్లు చూసేవారు ఇప్పుడది జరగడంలేదు

నియమబద్ధంగా వుందామన్న ఆకాంక్ష, ఆదర్శప్రాయంగా వుండాలన్న ఆవేదన మన ప్రభుత్వ యంత్రంలో ప్రవేశిస్తున్న యువజనులలో చచ్చిపోలేదు చాలామంది ఉద్యోగారంభంలో నీతినియమాలకు కట్టుబడి వుందామనే ప్రవేశిస్తున్నారు కాని ఆ యంత్రంలోపడిన కొద్దిమాసాల్లోనే,కాకుంటే ఒకటిరెండు సంవత్సరాల్లోనే అనుకున్నది సాగక నిరుత్సాహపడి అన్నిటికీ తిలోదకాలు వదులుతున్నారు అనుకూలమైన ఆర్డరు వేయకపోతే పాలకవర్గపార్టీగాని అందుకు సంబంధించిన మంత్రిగాని కన్నెర్ర చేస్తారు ఉద్యోగాన్నే బాధికూడా చేయవచ్చు ఏ ఉద్యోగిఅయినా సూత్రాలకు కట్టుబడి వుందామని ప్రయత్నించినా స్వార్థపరులైన ధనవంతులు, భూస్వాములు సాగనివ్వరు లంచం వుచ్చుకొనైనా తమ పని చేసిపెట్టాలి అదీ జరక్కపోతే తమ పలుకుబడిని మంత్రులవద్దే ప్రయోగించి ఆ ఉద్యోగి పని పట్టిస్తారు ఇదే నేడు పెద్ద ప్రమాదంగా వుంది

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ యీమధ్య ఒక సందర్భంలో అన్నట్లు "ఒక పార్టీ చేతుల్లోనే గుత్తాధికారం కొద్దిమంది చేతుల్లోనే సంపద గుట్టుపడటం మన జాతీయ జీవనంలో అన్ని స్థాయిల్లోనూ అవినీతి ప్రబలడానికి" కారణమవుతోంది

"తంచెయే చేను మేసి"నట్లు అభివృద్ధి కవసరమైన శాసనాలు చేసి వాటిని చిత్తశుద్ధితో అమలు జరిపించడానికి ఉద్దేశించబడిన మంత్రులే అన్ని నియమాలనూ ఉల్లంఘిస్తున్నారు పార్టీ స్వార్థంకోసం, వ్యక్తి స్వార్థంకోసం, మురాస్వార్థంకోసం, బంధుప్రీతినీ, ఆశ్రితపక్షపాతాన్ని ప్రదర్శించి ఉద్యోగులు నియమబద్ధంగా పని చేయకుండా మంత్రులే అడ్డుపడుతున్నారు వారూ, వీరూ అందరూ కలిసి న్యాయానృతిక్రమించడం సర్వసాధారణమైపోయింది

ఈ పరిస్థితులకు పాలకవర్గ పార్టీ తన బాధ్యతను తప్పించుకోజాలదు కాంగ్రెసు మంత్రులపై వచ్చినతీవ్రారోపణలను పరిశీలించదానికంటూ ఒకకమిటీని పార్టీయే నియమించింది దానికి న్యాయాధికారం ఏమీ లేనందున దాన్ని గుర్తించినవారులేరు అసభ్యులకే విసుగెత్తగా ఆ కమిటి అదృశ్యమైంది కాంగ్రెసు మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ ఆస్తిపాస్తులను గురించిలెక్కలివ్వాలని కాంగ్రెసు నాయకులు ఆదేశించారు ఇచ్చినవారు ఇచ్చారు; లేనివారులేదు ఆ వచ్చిన లెక్కలనైనా పరిశీలించిన వారులేరు

ఈ పరిస్థితులన్నీ మారాలి అందుకు ప్రజాస్వామికవాదులంతా ప్రయత్నించాలి అయితే దాని అర్థం ప్రభుత్వోద్యోగులు పరిస్థితులను అడ్డంపెట్టుకొనలంచగొండితనాన్ని కొనసాగించవచ్చునిగాదు ఏ మంత్రి కాకితో ఏ కబురుచేసినా దాన్ని పాటించి ప్రజలకు అన్యాయం చేయవచ్చునిగాదు ప్రజల్లో వారూ భాగమే సంస్కరణలకోసం, అభివృద్ధికోసం, జాతియ పునర్నిర్మాణంకోసం పోరాడవలసిన బాధ్యత వారిపైనా వుంది లంచగొండితనాన్ని విసర్జించడం, నియమాల నుల్లంఘించమని ఉన్నతాధికారిగాని, మంత్రిగాని కబురుచేసినా ఖాతరు చేయకుండా విద్యుక్తధర్మాన్ని పాటించడం అవసరం కాని అది త్యాగంతోనూ, సాహసంతోనూ కూడుకున్న పని అయినా ఉజ్వల భవిష్యత్తుకోసం ఆచరించవలసిన విధి అది

సంస్కృతి లేని అమెరికా కుబేరులు

చికాగో, జూలై 9

సంస్కృతిని గురించి చెప్పవలసివస్తే అమెరికాలోని అనేకమంది పారిశ్రామికవేత్తలు "చదువుకొన్న బర్బరులు" అని ప్రపంచంలో అందరికన్నా ధనాఢ్యుడుగా పేరుమోసిన జె పాల్ గెట్టి నేడిక్కడ 'ప్లేబాయ్' అనే పత్రికలో ఒకవ్యాసంప్రాస్తూవిమర్శించాడు 700 కోట్ల డాలర్ల ఆస్తి వున్న ఈ అమెరికా పరిశ్రమాధిపతి తోటి పరిశ్రమాధిపతులను తీవ్రంగా విమర్శిస్తూ వ్రాసిన ఈ వ్యాసంలో ఇంకా ఇలా అన్నాడు

"వ్యాపారమూ, సంస్కృతీ ఒకచోట వుండవని మన పారిశ్రామిక నిర్వాహకుల విశ్వాసం వీరూ, ప్రాచీన రోం పారిశ్రామికులూ చదువుకొన్న బర్బరులు ఒకటే రోంలోని ఆనాటి బర్బరులలాగానే వీరూ వ్యాపార, సైనిక, ఇంజనీరింగు రంగాలలో నైపుణ్యం సంపాదించారు అయితే తమచుట్టూవున్న గొప్ప నాగరికతలోని సంస్కృతిని, కళలను అవగాహన చేసుకొని ఆనందించగల చిత్తసంస్కారాన్ని పెంపొందించుకోలేకపోయారు"

భారత శిక్షాస్మృతి పునఃపరిశీలన

ఈ నాటి పరిస్థితుల దృష్ట్యా అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రధానన్యాయమూర్తి ఉద్ఘాటన

హైద్రాబాద్, జూలై 11

ఈనాటి పరిస్థితుల కనుగుణంగా భారత శిక్షాస్మృతిని సవరించవలసిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

గత శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయవిచారణకు సంబంధించిన న్యాయనిర్వహణ శాఖపై జరిగిన గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ చంద్రారెడ్డి ఇలా అన్నారు

"భారత శిక్షాస్మృతి రచన సుమారు ఒక శతాబ్దం క్రింటట జరిగింది ఆ తరువాత ప్రజల దృక్పథంలోను, సాంఘిక ఆర్థిక పరిస్థితుల్లోను, నేరానికి సంబంధించిన అభిప్రాయాలలోను చాలా మార్పు వచ్చింది

ఉదాహరణకు జాతీయంతటికి చెందిన ఆస్తిని నిర్లక్ష్యంగా దుర్వ్యయం చేసే పోకడలను అరికట్టడంకూడా శిక్షాస్మృతి ఒక లక్ష్యంగా వుంచుకోవాలి జాతీయ ఆర్థికవ్యవస్థఅభివృద్ధిచెందుటకు ప్రస్తుత దశలో ప్రజల ధనాన్ని కాపాడుతుంది వ్యక్తులు దుర్వ్యయం చేయకుండా జాగ్రత్త వహించవలసివుంది

ఇదే విధంగా వ్యాపార, పరిశ్రమ రంగాల్లో అధిక లాభాపేక్షను అణచివేసేందుకు, సంఘానికి చెందిన ఆస్తిని రక్షించేందుకు కొనుగోలు చేయడం అత్యవసరం

జీవితానికి సంబంధించిన అనేక అంశాలపై నేడు కొనసాగుతున్న మార్పులు పాత్యేగా పరిగణించాలా చేస్తున్నారు కొత్తనేరాలను సృష్టించే శాసనాలు కూడ అనేకం వస్తున్నాయి వ్యక్తిస్వాతంత్ర్యాలను రక్షించే బాధ్యత సమాజంపై ఉన్నమాట నిజమే అయితే అదే సమయంలో సమాజంపట్ల వ్యక్తికికూడ కొన్ని బాధ్యత లున్నాయి వాటిని ఉల్లంఘించడానికి వీలులేదు"

ఈ సందర్భంలో శ్రీ చంద్రారెడ్డి భారత శిక్షాస్మృతిలో పునరాలోచించవలసిన కొన్ని సెక్షన్లనుగురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు

"శాంతిభద్రతలను భంగంచేసే చర్యలను అరికట్టేందుకు చట్టంలో అవకాశముండకలంటే అయితే దీన్ని భారత శిక్షాస్మృతిలో ఇప్పుడున్న విధంగానే వుంచాలా లేక ఈ నేరానికి పునర్నిర్వచనం ఇవ్వవలసి వున్నదా అనేదే ప్రశ్న"

భారత శిక్షాస్మృతిలో అన్నిటికన్న హత్యా నేరానికి సంబంధించిన సెక్షన్లు (299, 300) చాలాలో ప్రభావయిత్వంగా వున్నవనీ, శిక్షాస్మృతిలో వున్న ప్రధానమైన బలహీనతల్లో ఇదొకటనీ శ్రీ చంద్రారెడ్డి అన్నారు నేడు సాంఘిక, ఆర్థిక కారణాలవల్ల జరుగుతున్న శిశుహత్యలకు ఇప్పటికన్న తక్కువశిక్ష విధించవలసిన అవసరముందేమో విజ్ఞులు పరిశీలించాలన్నారు ఇది

ఎంత జీతాలైనా చెల్లించగల కలవారి బిడ్డలు మాత్రమే గాక పేదకుటుంబాలనుండి కూడా నేడు విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశిస్తున్నారు తాము చెల్లించవలసిన జీతాలను తామే ఇతరత్రా సంపాదించుకుంటూ చదువు పొగిస్తున్న విద్యార్థులు ఉన్నారు

ఉద్యోగాన్వేషణ ఎంత కష్టంగా ఉన్నదో, కళాశాలల్లో సీట్లు సంపాదించటం అంతే కష్టంగా ఉన్నది పెట్టబడిదారీ విధాన మూలమాత్రమైన, పోటీ - నిర్దాక్షిణ్యమైన పోటీ, ఇతర అన్ని రంగాలలోవలెనే విద్యారంగంలోనూ ప్రవేశిస్తున్నది ఒక దశాబ్దం క్రితం ఈ స్థితి లేనేలేదు

ఈ పరిస్థితులవలననే విద్యార్థి లాభంలో కొత్త కదలిక ఏర్పడుతుంది అడిగినేనేగాని అమ్మైనా పెట్టదన్నట్లు తమ ఇబ్బందులను, గొంతెత్తి వినిపిస్తేగాని అధికారవర్గాలకది వినబడదని వారు గుర్తిస్తున్నారు జీతాలపెంచిందుకు నిరసనగా ఉస్మానియాలో సమ్మెచేసినా, కళాశాల కార్యదర్శి పైఖరికి నిరసనగా సర్వాపురం విద్యార్థులు ఉద్యోగంపు చేసినా- ఇవన్నీ వారిభవిష్యత్తుకీరణకు పనికొచ్చేవి మాత్రమే

కళాశాలనిర్వహణ, జీతాలు, ఉపాధ్యాయులనియామకం మొదలైన విషయాలలో పాలకవర్గానికొంతకద్దుపుండో విద్యార్థులకూ అంతేఅనకీవుంది నిజానికింకా ఎక్కువ శ్రద్ధ ఉంచి సరియైన ఉపాధ్యాయులు లేక, పాఠాలు జరగకపోతే నష్టపడేది విద్యార్థులేకదా?

పాలకవర్గాలిదిగమనించవలసి తాము చెప్పవలసినవారు, విద్యార్థులు వినవలసినవారు మాత్రమే వారే పాఠశాలపు ధోరణి విడనాడాలి

తయారైచిన కుమారుని తండ్రి తనతో సమానంగా పరిగణించి వ్యవహరించాలేగాని పెద్దరికం ప్రదర్శించరాదని ఆధునిక భావాలు గలవారు అంగీకరిస్తున్నారు పాఠశాలల్లోకూడా అదే వాతావరణం ఉండాలి

అసలు పాఠ్యాంశాల బోధనలో సైతం సవిపబద్ధతు అవసరమనేగుర్తింపు నేడు కలుగుతున్నది గంటసేపు ఉపాధ్యాయుడు ఒకధాటిలో ఉపన్యసించటం, విద్యార్థులు అదేపనిగా వింటూ కూచోటం- అనే నేటి పద్ధతి కంటే కొంత బోధన, కొంత చర్చ అవసరమని విద్యావేత్తలు భావిస్తున్నారు

విద్యాబోధనలోనే సవిన పద్ధతు అవసరమని ఎంచుతూన్న ఈనాడు విద్యాలయాలనిర్వహణలో ప్రజాతంత్రధోరణు లెంతగా అవసరమో వేరే చెప్పక్కరలేదు కాని ఆ ధోరణే నేడు లోపిస్తున్నది విద్యార్థుల ఆందోళనకంతా అదే కారణం

* * *

కొన్ని అంశాలు బద్దలై బజారున పడితేగాని ప్రజలదృష్టి అటువైపు మళ్ళదు, ఈ పుడుగాని సమస్య ప్రాధాన్యం ప్రజలకు గుర్తించదు

పోలీసు జులుంకు వ్యతిరేకంగా హైద్రాబాద్‌కు చెందిన 20 వేలమంది రిక్షాకార్మికులుచేసిన సమ్మె అగంటదే లైసెన్సులేదనో, లైటు లేదనో, ట్రాఫిక్ నిబంధన జల్లలపించారనో, ఏదో సాకుతో ప్రయాణీకులతో వెళ్ళుకొన్న రిక్షాలను పోలీసులు అటుకాయించి, స్టేషన్‌కు తీసుకుపోవటం ఇతరనగరాలలోవలెనే హైద్రాబాద్‌లోనూ మామూలయింది ఈ పోలీసుల దురుసుతనంవలన అటు ప్రయాణీకులకు, ఇటురిక్షా కార్మికులకు ఉభయులకూ నష్టం కలుగుతున్నది దేనికి దానికిగా ఇది చాలా స్వల్ప సమస్యగా తోచవచ్చు పోలీసులు తమ విధులను నిర్వర్తించటంలో కొంచెం కరుకుగా వుంటే తప్పేమిటనికూడా కొందరనుకోవచ్చు కాని రిక్షావాలివద్ద మామూళ్ళు పుచ్చుకుని వదలివేయటమే ఈ చర్యల అంతరార్థమని గుర్తించినపుడు మాత్రమే ఈ జులుం తీవ్రత బోధపడగలదు

జంటనగరాల్లో 20 వేల రిక్షాలుంటే పదివేలు మాత్రమే లైసెన్సులున్నాయి మిగతా పదివేల రిక్షాలు పోలీసులకు దయాదాక్షిణ్యాలపై ఆధారపడి తిరగవలసిన దుస్థితిలోఉంది ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని పోలీసుల జులుం హెచ్చుతోంది

జంటనగరాల అధికారులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించటం అవసరం రిక్షాల కన్నింటికీ వెంటనే లైసెన్సు లివ్వటం ఒక్కటే ఇందుకు పరిష్కారమార్గం.

ఒక్కొక్కప్పుడు చాలా చిన్న విషయాలు సైతం ఎంతో బాధ, ఇబ్బంది కలిగిస్తాయి స్వాతంత్ర్యం వచ్చిం, పోలీసింకా నిర్మిస్తున్నాం, ప్రణాళికలు వేస్తున్నాము అని మంత్రులు, అధికారులు ఎన్ని చెప్పినా - సామాన్యునికి కాలుసీండి ఆ మాటలుకాదు తాను నిత్యజీవితంలో రోజూ అనుభవించే యబ్బంది కొంతైనా తొలగిందా, లేదా అనేదే అతని కొలబద్ద అదే నిజమైన గీటురాయి పోలీసు జులుం రిక్షా కార్మికులకు అడుగడుగునా బేధించే సమస్యకనుక దానిపై వారింత ఆందోళన చెందుతున్నారు

స్వరాజ్యంవస్తే కలిగే లాభాలను గురించి గిరీశం జట్కాబండివానికి ఒక గంట ఉపన్యాసంఇచ్చిన తర్వాత, 'మా దీటుపోలీసును స్వరాజ్యంరాగానే తొలిగిసారా బాబూ' అని జట్కా డ్రైవరు అడిగినట్లు, అప్పారావుగారు కన్యాశుల్కంలో ఒకసన్నివేశంచిత్రించారు

జట్కా వాళ్ళను, రిక్షా వాళ్ళను పోలీసులు పెట్టే బేదద ఎంతో గ్రంహించేందుకు ఇంతకంటె నిశితమైన వ్యాఖ్య అవసరం.

మైసూరులో సీట్లు కేటాయింపు

బెంగుళూరు, జూలై 11

మైసూరు రాష్ట్రంలో ఇటీవలి సాంకేతిక, వృత్తి, కళాశాలలలో 48 శాతం సీట్లను వెలుగబడిన జాతులకు షెడ్యూల్డు కులాలు, తెగలకు కేటాయిస్తారు

రాష్ట్ర వెనుకబడినతరగతులసంఘం సిఫారసులను ఆధారంగా ప్రభుత్వం సీట్లు కేటాయింపుపై నేడొక ఉత్తర్వు జారీచేసింది దానిప్రకారం వెనుకబడిన తరగతులకు 16 శాతం, బాగా వెనుకబడిన తరగతులకు 14 శాతం షెడ్యూల్డు కులాలు, తెగలకు 18 శాతం సీట్లను కేటాయిస్తారు

అసోదీ చర్చనీయాంశమన్నారు

మోటారు ప్రమాదాలు

304-ఎ సెక్షన్‌ను గురించి ప్రస్తావిస్తూ, నేడు మోటారుబళ్ళను నిర్లక్ష్యంగా నడపడంవల్ల అనేకులు ప్రమాదాలకు గురియై చనిపోతున్నారనీ, ఈ విషయమై శిక్షాస్మృతి భాగాలను పునఃపరిశీలించ వలసిన అవసరం ముందనీ అన్నారు

ఫలితం దక్కని కోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 11

శ్రీ రాజేంద్రప్రసాద్ శ్రీ వాత్సవ అనే కాన్పుజ్జుడు తన కాలుగోడ్డు కుమారుడు స్వీడన్ దేశీయురాలైన తల్లితో కలిసి భారతదేశం విడచిపోకుండా నిరోధించే కార్యాలయ ఇంజంక్షను ఉత్తర్వును సుప్రీం కోర్టు నుంచి తొలగించు కొని ఈ ఉత్తర్వు జారీఅయ్యే లోపుగానే ఆ కుర్రవాడు భారతదేశమునుంచి విదేశానికి బయటకు జేరుకున్నాడు

ఈ పరిస్థితిలో కుర్రవాడిని తనకు అప్పగించాలని పెట్టుకొన్న హేబియస్ కార్పస్ దరఖాస్తు నిష్ప్రయోజనమని, దానిని తాను ఉపసంహరించుకొంటున్నట్లు శ్రీ శ్రీ వాత్సవ కేసు సుప్రీం కోర్టుకు తెలియజేశారు

వ్యవసాయ పట్టభద్రుల బాధ్యతలు

ప్రధాని నెహ్రూ వివరణ

జబల్పూర్, జూలై 12

భారత దేశంలోని ప్రతిఒక్క వ్యవసాయ కళాశాల గ్రామాల్లోని రైతులతో నిత్య సంబంధాలను పెట్టుకోవాలనీ, ఆ విధంగా రైతులకు అధునిక వ్యవసాయ పద్ధతులను అలవాటు చేయాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు

జబల్పూర్‌లో వ్యవసాయ కళాశాలకు శ్రీ నెహ్రూ నేడు ప్రారంభోత్సవం జరుపుతూ పెద్ద పెద్ద భవనాలతోనూ, ఇతర పరికరాలతోనూ ఈ కాలేజీలు వుండి,ఏ రెండువందలమంది విద్యార్థులో చదివి డిగ్రీలను సంపాదించుకొన్నంతమాత్రాన ఆట్టే ప్రయోజనం లేదన్నారు ఇక్కడ విద్యనేర్చిన విద్యార్థులు చుట్టుప్రక్కల గ్రామాల్లోని రైతులతో సంబంధాలను పెట్టుకొని, ఇక్కడ జరిగే వ్యవసాయ పరిశోధనలలో వారికి కూడా ఆసక్తి కలిగేటట్లు చూడటం అవసరమన్నారు

నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణా తరగతులను పెట్టాలని ఆయన సూచించారు

భారతదేశంలోని విద్యార్థులకు, చివరికి వ్యవసాయ కళాశాలల్లోని వారికి కూడా పట్టభద్రులుగానే ఆఫీసుల్లో కూర్చొని "బాబు"లవలె వ్యవహరించాలనే ధోరణిపుంది ఆ ధోరణిని తుడముట్టి చాలి 'బాబు'లం కావాలనే ఈ పిచ్చి ఫ్యూడల్ కాలంనాటి అవశేషం అప్పుడు వారు చేతులకు పట్టి అంటుకుందనే వెరపుతో కాయకష్టంచేసేవారు కాలు మన వ్యవసాయ పట్టభద్రులు, ఇంజనీర్లు స్వయంగా పొలాల్లోనూ, ఫ్యాక్టరీలలోనూ పని చేసినప్పుడే మనదేశానికి భవిష్యత్తు వుంటుంది వ్యవసాయ పట్టభద్రులు దున్నడం, నాటు వేయడం, నూర్చడం మొదలుగాగల పనులన్నింటినీ నేర్చుకోవాలి చివరికి ఆవునుండి పాలు తీయడంకూడా నేర్చుకోవాలి అని అన్నారు

యు. పి. బీహార్ సరిహద్దు తగాదా

ముఖ్యమంత్రుల సంభాషణల వైఫల్యం

లక్నో, జూలై 10

ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల మధ్య గల సరిహద్దు తగాదాను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనేందుకు ఇక్కడ యు పి ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్త, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝాలు జరిపిన సంభాషణలు విఫలమైనట్లుని సమాచారం తెలుస్తోంది

సంభాషణలకోసం నిన్న యిక్కడికి వచ్చిన బీహార్ ముఖ్యమంత్రి ఈ రోజ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

గంగానది ప్రవాహం మాటిమాటికి మారిపోవడం వలన ఉభయరాష్ట్రాల మధ్య చాల కాలంగా సరిహద్దు వివాదం వుంది ప్రతి సంవత్సరమూ వర్షాకాలం కాగానే నదీప్రవాహం మారడం తత్ఫలితంగా కొన్ని, గ్రామాలు ఇటూ కొన్ని గ్రామాలు అటూ మారిపోతూ వుండడం, రైతాంగ పరిస్థితులు క్లిష్టం కావడం సంభవిస్తున్నది

ఇప్పటికి ఉత్తర ప్రదేశ్ 193 గ్రామాలను బీహార్‌కు పోగొట్టుకున్నది

మైసూరుతో మహారాష్ట్ర సరిహద్దు

పెజెంట్సువర్కర్స్పార్టి తీర్మానం

పూనా, జూలై 10

మైసూర్ ప్రభుత్వంతో కలసి సరిహద్దు సమస్యను పరిష్కరించడంలో మహారాష్ట్రప్రభుత్వం ఘోర విఫలం పొందిందని పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ కేంద్ర కమిటీ నేడిక్కడొక తీర్మానంలో విమర్శించింది

ఈ సంవత్సరం అక్టోబర్ 1 వ తేదీ నాటికి ఈ సమస్య పరిష్కారం కాకపోతే, మొత్తం మహారాష్ట్ర అంతటా పెద్దఎత్తున సత్యాగ్రహం దుపవలసిందిగా సంయుక్త మహారాష్ట్ర సమితికి విజ్ఞప్తి చేసింది

పెజెంట్సు పార్టీ, మరో తీర్మానాన్ని ఆమోదిస్తూ, కొంకణ రైల్వేకు, కొంకణ ప్రాంతంలోని రేవుల అభివృద్ధికై తృతీయ ప్రణాళికలో నిధులు కేటాయించాలేదని విమర్శించింది

బీహార్‌లో కాగితం వర్తకుల సమ్మె

పాట్నా, జూలై 1

కాగితంపైనా, అట్టలపైనా విధించే అమ్మకం పన్నును ఎత్తివేయాలంటూ బీహార్‌లో చిన్న,పెద్ద వర్తకులు మొత్తం 500 మంది తమ పాఠశాలను మూసివేశారు

బీహార్ కాగితం వర్తకుల సంఘం ఒక రోజు లాంఛన సమ్మె జరపాలని ఇచ్చిన పిలుపునందుకొని వర్తకులు పై విధంగా సమ్మెచేశారు.

భారతదేశం పొందుతున్న ఆర్థిక సహాయానికి పాకిస్తాన్ కడుపుమంట

జబల్‌పూర్ సభలో శ్రీ నెహ్రూ విమర్శ

జబల్‌పూర్, జూలై 11

అమెరికాతోసహా విదేశాలనుండి ఆర్థిక సహాయం తెచ్చుకుంటున్నందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు భారతదేశంపై దుమ్మెత్తిపొయ్యడం ఆశ్చర్యకరంగా ఉందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విమర్శించారు

నుమారు రెండు లక్షలమంది హాజరైన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ, "అమెరికావంటిదేశాలు భారతదేశానికి ఆర్థిక సహాయం యిస్తున్నందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు బాధపడడం చాలా అనుచితం, తప్పు" అని అన్నారు తాము ఎవరినీ సైనిక సహాయం అడగనూ లేదు, ఎవరూ యివ్వనూలేదనీ, ఆర్థిక సహాయాన్ని, అందులోనూ, అప్పుల రూపంలో మాత్రమే అడిగామనీ అన్నారు ఇందులోనం అమెరికావంటి దేశాలు అప్పుయిస్తే పాక్ అధ్యక్షుడు ఉలికి పడుతున్నారనీ, ఇటువంటి వైఖరి చాలా అనుచితమనీ అన్నారు

ఇంకా ఇలా అన్నారు

"కొంతకాలంనుండి కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ కాయకులు భారతదేశంపై వాగ్యుద్ధం ప్రారంభించారు దీనికితోడు భారతదేశానికి లభించుకున్న ఆర్థిక సహాయాన్నికూడా విమర్శించుకున్నారు తన పరిస్థితులలోని వారండతో భారతదేశం పేదలు పడుతోందని కూడా పాక్ అధ్యక్షులు ఆరోపణ చేస్తున్నారు

"ఇంగుపొరుగు వారితో భారతదేశం పోరాడుతుండడం పూర్తిగా పొరపాటు బర్మా, సింహళదేశాలతో భారతదేశ సంబంధాలు చాల బాగున్నాయి నేపాల్‌లో జరిగిన సంఘటనలు భారతదేశానికి నచ్చకపోయినప్పటికీ ఆ దేశంతో భారత సంబంధాలు కూడా బాగానే ఉన్నాయి పోతే ఇక చైనాతో సంబంధాల గురించి- ఇది చాలా పెద్ద కథ పర్వత ప్రాంతాలలో చైనా భారత భూభాగాన్ని ఆక్రమించుకోవడం కలన ఆ దేశంతో భారతదేశ సంబంధాలు చెడిపోయి

భారతదేశం తన యిరుగు పొరుగు దేశాలవారితో పోరాడుతూందనిపాక్ అధ్యక్షుడు విదేశాలలో రేడియోల తప్పుడు ప్రచారం చేస్తున్నారు

ఇతర ప్రసంగాల ద్వారా పెద్దయెత్తున ప్రచారం చేయడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది

పాకిస్తాన్‌కు సైనిక సహాయం

అమెరికానుంచి పాకిస్తాన్ తెచ్చుకుంటున్న సైనిక సహాయం గురించి భారతదేశం నెమ్మదిగానే విమర్శించుకూ వచ్చింది ఎందుకంటే, విమానాలతో సహా పొందుతున్న ఈ సైనిక సహాయంవలన భారత దేశానికి ప్రమాదం ఎక్కువైంది అయినప్పటికీ పాకిస్తాన్‌పై విదేశాలలో భారతదేశం ప్రచారం పెద్దగా సాగించలేదు

ఇటీవల కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ భారతదేశంపై "వాగ్యుద్ధం" ప్రారంభించింది పాక్ కాయకులు ఈ విషయంలో ఏది చెప్పదలచుకున్నా చెప్పగలిగేటట్లు, పాకిస్తాన్‌లో ఇప్పుడు జరుగుతున్న ప్రచారం కృతిమించి రాగాన పడింది

చైనప్పుడు అంతర్జాతీయ వ్యవహారాలను గురించి మాట్లాడ వలసలేదు కాని పాకిస్తాన్ ప్రచారంగుండిమాత్రం మనం దృష్టిలో ఉంచుకోవాలి ఒక దేశ పరిస్థితులు విసుమించితే అటువంటి దానికి సన్నద్ధంగా ఉండాలి ఇతర దేశాలు పాకిస్తాన్‌కు ఆర్థికంగా సహాయంచేస్తే భారతదేశానికి ఎటువంటి బాధాలేదు పాకిస్తాన్ ఆర్థికాభివృద్ధికి అదెమంచిదే కాని పాకిస్తాన్ సైనిక శక్తిని పెచ్చుకోవడం మాత్రం యిష్టం లేదు ఈ సైనిక సహాయంతో భారతదేశానికి వ్యతిరేకంగా తాము సన్నద్ధపడుతూనే పాక్ నాయకులు బాహాటంగానే చెబుతున్నారు దీనికి ఎవరైనా ఒప్పుకుంటారా? కాని పాకిస్తాన్ ఆర్థికాభివృద్ధిపొందితే భారతదేశం అందుకు తప్పక హర్షిస్తుంది"

వచ్చే అయిదేళ్లలో 40 మార్కెటింగ్ సొసైటీలు

స్థాపించనున్నామని రాష్ట్ర ప్రణాళిక మంత్రి ప్రకటన

హైదరాబాదు, జూలై 11

తృతీయ ప్రణాళికాకాలంలోఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సలభైప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాలను స్థాపించనున్నామని రాష్ట్రప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు పత్రికాగోష్ఠిలో తెల్లడించారు

శ్రీ రంగారెడ్డి యింకా యిలా అన్నారు

"సహకార మార్కెటింగ్ సంఘాల బాటాధనంకై తృతీయ ప్రణాళికలో 19½ లక్షలు కేటాయించారు ప్రస్తుతం రాష్ట్రంలో 195 ప్రాథమిక మార్కెటింగ్ సొసైటీలున్నాయి

వీటిపై ఒక మార్కెటింగ్ ఫెడరేషన్ వున్నది వీటిపాటా దబ్బుపై రాష్ట్ర ప్రభుత్వం 46 లక్షలు పెట్టుబడి పెట్టింది

వ్యవసాయ ముడిసరుకుల ప్రాసెసింగ్ కోసం (పత్తిగుండి దూదితయారుచేయటం, పేరుసనగళాయల నుండి నూనె తయారుచేయటంవంటి పనులు) ప్రతి ప్రధాన వ్యాపారకేంద్రంలోనూ కనీసం ఒక ఫ్యాక్టరీఅయినా నెలకొల్పాలని ప్రభుత్వ సంకల్పం ఇది లేనందువల్లనే సహకార మార్కెటింగ్ సొసైటీలం వ్యాపారస్తులతో పోటీచేయలేకపోతున్నవి

కాబట్టి బియ్యం మిల్లులు,నూనె ఎక్స్పెల్లర్లు, దూదిమిల్లులు, పసుపుఫ్యాక్టరీలలాంటి 50 ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలను నెలకొల్పాలని అనుకుంటున్నాము

ఈ సంవత్సరంలో 5 ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలను స్థాపించాలని మా ఉద్దేశం ఇవి తూర్పుగోదావరి, కృష్ణా, కర్నూలు, ఆదిలాబాద్, నిజామాబాదు జిల్లాలలో స్థాపిస్తాము ఇందుకు నాల్గులక్షల రూపాయలు ఖర్చు కాగలదు

ప్రణ

కుల, మతతత్వాల 'పంజరం' నుండి బయటపడండి

జబల్పూర్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

జబల్పూర్, జూలై 11

కుల, మత తత్వాల మానసిక పంజరంనుండి ప్రజలు బైటపడి అధునాతనయుగంలో అడుగు పెట్టాలనీ, జాతీయత, ఐక్యతల ప్రాతిపదికపై తమ ప్రస్తుత కర్తవ్యాల నిర్వహణకు ముందుకు సాగిరావాలనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్బోధించారు

మతకొట్లాటలు జరిగిన ఈ పట్టణానికి బస్సీ రాబడంతోనే ప్రధాని నెహ్రూ జబల్పూర్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు ఇంకా ఇలా అన్నారు

"కుల, మత తత్వాలను, ఛాందస భావాలను వదలిపెట్టని పక్షంలో భారత దేశం ప్రజాస్వామిక వ్యవస్థనుగాని, జాతీయతనుగాని, సోషలిజాన్నిగాని నిర్మించజాలదు

జబల్పూర్‌లో జరిగిన మతకలహాలు సాంఘికంగా మన ప్రజలు వెనుకబడి ఉండటాన్ని సూచిస్తుంది జాతీయ భావం, పౌరచైతన్యం లోపించాయనిఇది తెలియజేస్తున్నాయి సంప్రదాయాలకు కట్టుబడి పోయిన సమాజం భావాలు అనే పంజరంలో ప్రజలు ఏవిధంగా బైటికిలాగా చిక్కుకొని పోయారో జబల్పూర్ ఘటనలు నిరూపిస్తున్నాయి సంప్రదాయకమైన ఈ సమాజం నుండి మనం బైటపడి అధునాతనయుగంలో అడుగుపెట్టాలి మన జాతీయ భావానికి కుల, మత తత్వాలు వెన్నుపోటు పొడవకుండా చూడాలి

ఫిబ్రవరిలో ఇక్కడ జరిగిన కొట్లాటల్లో అనేకమంది మరణించారు అనేక ఇళ్ళు తగులబెట్టబడినాయి ఇది చాలా చెడ్డవిషయం దీనికంటే చాలా ఉపద్రవకరమైన విషయ మేమంటే, ప్రజలు పూర్తిగా నిష్పాక్షికంగా లోపోయారు ప్రజల మనస్సులు కుల, మత తత్వాల పంజరంలో చిక్కుకొని పోయాయి

అనలు వ్యాధి

మనలను పీడిస్తున్న అసలువ్యాధి సాంఘికంగా వెనుకబడినతనం సాంఘికంగా వెనుకబడినతనం, పౌరచైతన్యం లోపించడం మొదలైనవన్నీ ఒకదాని కొకటి ముడిపడి ఉన్నాయి

జబల్పూర్‌లో ప్రజలు, దేశంలోని యితరప్రాంతాల ప్రజలు సాంఘికంగా వెనుకబడిఉన్నారని నా అభిప్రాయం వారు శాస్త్ర విజ్ఞానం లో, తత్వశాస్త్రం లో, కళలలో పండితులు కావచ్చు కనీసపక్షానికీ వారు సాంఘికంగా వెనుకబడినవారేనని చెప్పవలసివుంది ఈ సాంఘిక వెనుకబడిన తనం ఒక్క భారత దేశంలోనేకాదు ఆసియాలో కూడా వుంది

ఈ విషయాన్ని ఇంకా ఎక్కువ బాహాటంగా నేను చెప్పదలచుకోలేదు కాని మనకంటే సాంఘికంగా వెనుకబడిన ఏదేశమైనా ఉన్నదంటే అది పాకిస్తాన్ అని చెప్పాలి"

శ్రీ నెహ్రూ ఈమాట అన్నప్పుడు కొందరు విద్యార్థులు హర్షధ్వానాలు చేశారు శ్రీ నెహ్రూ మాట్లాడుతూ, "ఇది హర్షధ్వానాలుచేయదగ్గ విషయం కాదనీ, ఉన్నతమైనవారితో పోల్చుకోవడం మంచిదనీ" అన్నారు

మతకల్లోల ప్రాంతాల సందర్శన

జబల్పూర్, జూలై 11

నేడిక్కడకువచ్చిన ప్రధానినెహ్రూ గత ఫిబ్రవరిలో మతకల్లోలాలు జరిగిన ప్రదేశాలను చూడడానికి వెళ్లారు

వీధుల కిరువైపుగా నేలాది ప్రజలు శ్రీ నెహ్రూకు స్వాగత మిచ్చారు గతంలో శ్రీ నెహ్రూ పర్యటించిన వలనే ఈసారి కూడ ప్రజలెక్కువగా వీధుల్లో వున్నారు. కాని వారు హర్షధ్వానాలు శ్రీ నెహ్రూపట్ల ప్రకటించలేదు మౌనంగా మాత్రమే వున్నారు స్వాగతమిచ్చే అర్చీలులేవు

రక్తపాతం జరిగిన వీధులగుండా శ్రీ నెహ్రూ కారులో పయనించారు

కారులో శ్రీ నెహ్రూ ప్రక్కన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస నాథ్‌కట్జూ వున్నారు కల్లోలప్రాంతాలనుగురించి శ్రీ నెహ్రూకు శ్రీకట్జూ వివరించారు

తగులబెట్టిన ఇళ్లను ప్రభుత్వం తిరిగి కట్టించిందని కట్జూ ఒకచోటచెప్పారు అప్పుడు ఇళ్లను పూర్తిగా పడగొట్టి తిరిగి కట్టించ వలసిందని శ్రీ నెహ్రూ వారు శాస్త్ర విజ్ఞానం లో, అన్నారు

అల్పసంఖ్యాక మతస్థులకు రక్షణకల్పించాలని విజ్ఞప్తి

జబల్పూర్, జూలై 11

"భారతదేశంలో అత్యధిక సంఖ్యాక ప్రజలు హిందువులు ముస్లిములు, క్రైస్తవులు, యితర మతాలవారు హిందువుల సంఖ్యతో పోల్చిచూస్తే చాలా అల్పసంఖ్యాకులు అందుచేత అల్పసంఖ్యాక మతస్థులను రక్షించవలసిన బాధ్యత హిందువుల మీద ఉంది" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ రెండులక్షల మంది హాజరైన సభలో మాట్లాడుతూ అన్నారు

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు

"జబల్పూర్‌లోహిందువులు లోగడ క్రైస్తవులపై దాడిచేశారు అప్పుడుకూడా ఇటువంటి కలహాలే వచ్చాయి కాని యీ విధంగా దాడిచేయడం బర్బరత్వంతప్ప వేరుకాదు ప్రజలు తలచుకున్నట్లయితే ఇటువంటి చర్యలు జరగకుండా చేయవచ్చు

భారతదేశంలో హిందువులు, ముస్లిములుకూడా సాంఘికంగా వెనుకబడి వున్నవారే కాలేజీ డిగ్రీలుపొంది పెద్ద పెద్దచదువులు చదువుకొన్నవారుకూడా సాంఘికంగా వెనుకబడిన స్థితిలో ఉన్నారు జాతీయభావాలను పెంపొందించడం ద్వారా ప్రజలలో సన్నిహితం పెంపొందించగలం ఎవరు ఏ మతానికి చెందినవారైనా వారు భారతదేశ పౌరులనీ,అందరికీ సమానహక్కు లున్నాయనీ గుర్తించాలి

ఎవరైనా సరే వేదల ఇళ్ళు తగలబెట్టడం బర్బరత్వమే అందులో మైనారిటీ జాతుల వారియిళ్ళు తగలబెట్టడం పెద్ద పరాక్రమం ఏమీకాదు

దేశ పునర్నిర్మాణ కర్తవ్యాన్ని నిర్వహించడంలో లక్షలకొలదీ మరణించినా నేను బాధపడను ఎందుకంటే మనిషి అన్నతరువాత మరణం ఎప్పుడో ఒకప్పుడు తప్పదు కాని ఈ వేదల యిళ్ళు తగలబెట్టే దురంతం ఏమిటి? ఇది నిజంగా అటువికతత్వంతప్ప వేరు కాదు

అల్పసంఖ్యాక వర్గంవారు ఒకవేళ ఏదైనా తప్పుచేస్తే దానిని అదుపుచేయవలసిందే అదుపుచేయవలసిందే కాని అధికసంఖ్యాక వర్గం అల్పసంఖ్యాక వర్గాన్ని న్యాయంగా చూడాలి అల్పసంఖ్యాకవర్గాన్ని, అధిక సంఖ్యాకవర్గం రక్షించడమేగాక, దానికి సేవ చేయాలికూడా

జబల్పూర్‌లో జరిగినదానికి తప్పు ఎవరిదో విచారించడానికి నేనురాలేదు ఆ పనిని విచారణ కమిషన్ నిర్వహిస్తుంది జబల్పూర్‌లో ప్రజలు ఏమనుకుంటున్నారో స్వయంగా పరిశీలించుదామనివచ్చాను

నేను ఒక ప్రశ్న అడుగుతాను మీరు జబల్పూర్ పౌరులా లేక మీరు మరెక్కడైనా నివసించుతున్నారా? ఈ రెంటికి మధ్య భేదం ఉంది

జబల్పూర్ నివాసస్థులైతే ఆ పట్టణ అభివృద్ధికి పాటుపడతారు ఇరుగు పొరుగువారికి సహాయపడతారు పట్టణంలో మంచి వాతావరణం నెలకొల్పుతారు ఇదే విధంగా అన్ని ప్రాంతాల పౌరులుకూడా చేయవలసి ఉంది హక్కులతోబాటు పౌరులుగా ప్రతి వారూ కొన్ని బాధ్యతలను కూడా నెరవేర్చాలి"

కాంట్రాక్టర్లకు స్వస్తి చెప్పాలి
—శ్రీ నెహ్రూ సూచన

జబల్పూర్, జూలై 11

నిర్మాణ కార్యక్రమాలపెట్టుబడులు రూపాయలను ప్రస్తుతం ఖర్చు పెడుతున్నాం గనుక, ఇందులో ప్రజలు పాల్గొన వలసి ఉంది గనుక, ఈ పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతికి స్వస్తిచెప్పాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూఅన్నారు

వాషింగ్టన్‌కు పాక్ అధ్యక్షుని రాక

వాషింగ్టన్, జూలై 11

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడకువచ్చారు అయూబ్ ఖాన్‌కు అమెరికాఅధ్యక్షుడు కెన్నెడీ, ఆయన సతీమణి స్వాగతమిచ్చారు

అమెరికాలో అయూబ్ ఖాన్ మూడు రోజులపాటు పర్యటించుతారు

అమెరికాకు పాకిస్తాన్ సైనికంగా మిత్రదేశమైనప్పటికీ తటస్థ రాజ్యాలకు, ముఖ్యంగా భారత దేశానికి అమెరికా ఎక్కువ సహాయం చేస్తున్నదని పాకిస్తాన్ అభిప్రాయపడుతున్నది ఈ అంశంపైన కెన్నెడీతో అయూబ్ చర్చించుతారు

కాశ్మీర్‌పై తనకు కలతగాదా విషయంలో భారతప్రధాని శ్రీ నెహ్రూ వైఖరిని తన సహాయంద్వారా అమెరికా మార్చివేయాలని అయూబ్ కోరతాడని తెలుస్తున్నది

అంతర్జాతీయ పరిస్థితిని ఇద్దరు నాయకులు తమ చర్చల్లో సమీక్షించుకొంటారని తెలుస్తున్నది

అమెరికా ఉపగ్రహ నౌకను గాలిలోనే పట్టుకున్న వైనం

వాండెన్‌బర్గ్, జూలై 10

శుక్రవారంనాడు అమెరికావారు ప్రయోగించిన 'డిస్కవరర్-26' రాకెట్ నుండి విడిచిన 800 పౌనులు బరువుగల ఒక నౌకను, అమెరికా విమానం ఒకటి గాలిలోనే వలనేసి పట్టిందని, అమెరికా అధికారులు ప్రకటించారు హవాయి సమీపంలో ఇది జరిగిందన్నారు ఆ నౌక ఇప్పటికి 32 సార్లు భూ ప్రదక్షిణం చేసింది రసాయనిక పదార్థాలపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని కనిపెట్టగల యంత్రాలను ఈ నౌకలో అమర్చారు

భారత రాయబారితో క్రుశ్చేవ్ చర్చలు

మాస్కో, జూలై 11

చర్చలు సాగించేందుకై సోవియట్ యూనియన్‌లో భారత రాయబారి శ్రీ యస్ దత్‌ను సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ కలుసుకొన్నారని 'టాస్' ప్రకటించింది

సంభాషణల సమయంలో సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి వాసిలిఫెడ్యెట్సేవ్ కూడావున్నారు

జూలై 17 న కాంగ్రెస్ పార్లమెంటు సమావేశం

దిగువసభ అధ్యక్షుని నిర్ణయం

లియోపాల్డ్‌విల్లి, జూలై 11

జూలై 17వ తేదీన కాంగో పార్లమెంటు సమావేశం కావాలని పార్లమెంటు అధ్యక్షుడు జోసఫ్ కాసాంగో నేడు ప్రకటించారు

సెనేటు సమావేశానికి తేదీని సెనేటు మాజీ అధ్యక్షుడు జోసఫ్ ఇలియో ఇంతవరకూ నిర్ణయించలేదు

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి పార్లమెంటుసభ్యులు లియోపాల్డ్‌విల్లికి రావడానికి ఖచ్చితమైన నిబంధనలు ఏరాపు ఏర్పాటు చేస్తున్నది

ఎలిజబెత్‌విల్లి, బస్వాంగాలనుండి పార్లమెంటు సభ్యులు, సెనేటు సభ్యులు రావన్నారో లేదో వివరాన ప్రతినిధి ఖచ్చితంగా తెలియజేయలేక పోయారు.

గత కొద్దిరోజుల క్రిందనే ఇక్కడికి వచ్చిన సభ్యులను త్వరలో సమావేశం జరిగే లోజానియమ్ (విశ్వవిద్యాలయ ప్రాంగణం)కు వెరాపు చేరవేస్తుంది

ఎగువసభ అధ్యక్షుడు అంగీకరించకపోయినప్పటికీ పార్లమెంటునుసమావేశపరచేహక్కు దిగువసభ అధ్యక్షుడికి కాంగో చట్ట ప్రకారం వున్నది అయితే ఈ చట్టానికి ప్రత్యేకమైన హేతులేదు ఈ చట్టం చిలుకలదో లేదో న్యాయశాస్త్రనిపుణులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు

చట్టం చిలుకలదేనని నిపుణులు నిర్ణయిస్తే జూలై 17 వ తేదీన పార్లమెంటు సమావేశం జరుగుతుంది అలా కాకపోతే సెనేటు అధ్యక్షుడు అంగీకరించేంత వరకూ సమావేశం జరగదానికి వీలుండదు.

వివిధ రాజకీయ సమూహాల మధ్య రాజీని ఏర్పరచేందుకుపార్లమెంటు సమావేశానికి ముందే జరిగిన చర్చలు విఫలమయ్యాయని, కాంగో సంక్షోభాన్ని ఇకమీదట పరిష్కరించకలిగింది పార్లమెంటు మాత్రమేనని ఇక్కడి అభిజ్ఞ వర్గాలు అంటున్నాయి

లావోస్ యుద్ధ విరమణపై సావన్నా ఫామా పథకం

వాషింగ్టన్, జూలై 10

లావోస్‌లోని వాషింగ్టన్ మౌనగ్రామంలో యుద్ధవిరమణ విషయమై జరుగుతున్న సంప్రతింపులలో సావన్నా ఫామా పక్షం, యుద్ధవిరమణ విషయమై ఒక పథకాన్ని ప్రతిపాదించింది

దీని ప్రకారం మే మూడవ తేదీనాటికి ఏయే ప్రాంతాలు ఏ పక్షపు సేనల ఆధీనంలో ఉన్నాయో, ఇక ముందుకూడా వాటి ఆధీనంలోనే ఉంటాయి

కొత్తగా సేనల్ని ముందుకుతరలపడం పూర్తిగా నిషిద్ధం ఉభయపక్షాల సేనలు ముఖాముఖిగా ఉన్నచోట్ల రెండు సేనలు, తమ మధ్య మూడు కిలోమీటర్లని సైనిక ప్రాంతం ఏర్పడేలాగ వెనక్కు పోవాలి

నేటి సమావేశంలో ఆ యా సమస్యలపై అంగీకారం ఏదీ కుదరకపోయినా, ప్రతినిధి వర్గాల మధ్య స్నేహపూర్వక సహృద్భావ వాతావరణం నెలకొన్నది

ఇరాక్, కువైత్‌ల తగాదాపై ట్యునీషియా రాజీ

ట్యూనిస్, జూలై 11

కువైత్, ఇరాక్‌లమధ్య ఏర్పడ్డ తగాదాను పరిష్కరించేందుకు రాజీ పంథాన్ని పంపాలని ట్యునీషియా ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు విశ్వసనీయ వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి

ట్యునీషియా ప్రతినిధి వర్గానికి ట్యునీషియా విదేశాంగ మంత్రి సాదత్ మొక్కాడెమ్ నాయకత్వం వహించుతున్నారు కొద్దిరోజుల్లోనే ప్రతినిధి వర్గం కువైత్, ఇరాక్‌లకు బయలుదేరుతుందనికూడ ఈ వర్గాలుచెప్పాయి

సినిమా పరిశ్రమ సంక్షోభ కారణాలను ప్రభుత్వం పరిశీలించగలదని కేంద్ర మంత్రి కేస్కర్ సూచించారు

మత కల్లోలాల్లో కాంగ్రెసు ఉదాసీనత

జబల్‌పూర్ కాంగ్రెసుకార్యకర్తల సభలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ విమర్శ

జబల్‌పూర్, జూలై 11

గత ఫిబ్రవరిలో జరిగిన జబల్‌పూర్ మతకల్లోలాల సమయంలో కాంగ్రెసు వాదులు తగిన విధంగా కృషి చేయలేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పునరుద్ఘాటించారు

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు

"కల్లోలాల సమయంలో కాంగ్రెసు వాదులజాడ కనుపించలేదని పత్రికలు రాశారని నేను గతంలో భోపాల్ పర్యటించినప్పుడు అన్నాను ఇది కొంత అతిశయోక్తి అయివుండవచ్చు

"జబల్‌పూర్‌లో కాంగ్రెసువాదులు పెద్ద కృషి చేశారని మధ్య ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తర్వాత ఒకతీర్మానం చేసింది అదే నిజమైతే సంతోషమే

అయితే వారు కల్లోలాలు జరిగిపోయినతర్వాత పనిచేసి వుండవచ్చు దీన్ని బట్టి కల్లోలాలు జరిగేటప్పుడు కాంగ్రెసువాదులు రంగమీదలేరనేది స్పష్టమేకదా?"

వెట్టిచాకిరిని రద్దుచేస్తూ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి

నాయీబ్రాహ్మణ మహాసభల సందర్భంలో జరిగిన బహిరంగసభ తీర్మానం

విజయవాడ, జూలై 11

"స్వతంత్ర భారతదేశంలో వెట్టిచాకిరీ విధానాన్ని రూపుమాపినట్లుగా విస్పష్టమైన ప్రకటనజేస్తూ, వెట్టిచాకిరీని అంతమొందించ వలసందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము" అని శాసన సభ్యులు శ్రీ గొతు లచ్చన్నగారి అధ్యక్షతను నేటి సాయంత్రం ఇచ్చట ఆంధ్రప్రదేశ్ తృతీయ నాయీబ్రాహ్మణ మహాసభల సందర్భంలో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు

సభకుముందు బ్యాండు బాయిబ్యాలతో పట్టణంలోని ముఖ్యవీధులలో ఊరేగింపు జరిగింది

సంఘపు పాథ్యక్షులు శ్రీ తాడికూరి అప్పారావుగారు సభికులకు,అతిథులకు స్వాగతం చెప్పారు

శ్రీ కె వేణుగోపాల్‌గారు సభను ప్రారంభిస్తూ, ఈనాము భూములు విషయంలోజరుగుతున్న అన్యాయాన్ని తొలగించు కోటానికి కృషిచేయాలని కోరారు. దేవాలయ కమిటీలలో సభ్యత్వం ఇవ్వాలనీ, వృత్తికి కావల్సిన పనిముట్లను సహకార సంఘాలద్వారా సరఫరా చేయాలనీ కోరారు వంశపారంపర్యంగా వస్తున్న వైద్యం, సంగీతం విషయాలలో ప్రోత్సాహమివ్వాలని చెప్పారు

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జాలిపర్తి వేంకయ్య ప్రసంగిస్తూ,కమ్యూనల్ జీవో నుఅమలులోకి పెట్టుటచూడాలనీ, ఈ మహాసభలు కులతత్వంతోఏర్పాటు చేసినవి కావనీ, తమ సమస్యలను తీర్చుకొనుటకు, సాంఘికంగా న్యాయం చేకూర్చాలని కోరుటకు ఏర్పాటుయ్యాయనీ చెప్పారు కుల సంఘాలు అని ప్రచారం చేస్తున్నవారిని విమర్శించారు

వెనుకబడిన వారంతా కలవాలి

తర్వాత పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామంగారు ప్రసంగిస్తూ, సాంఘికంగా తమకు న్యాయం కలగాలనికోరుటకు ఈసభలు ఏర్పాటు చేస్తున్నారని కాబట్టి అభిప్రాయ పడుతున్నానని చెప్పారు నాయీబ్రాహ్మణ సంఘీయులకు ఉన్న సమస్యలు ఇతర పేద ప్రజలందరిలో కలిసి పనిచేసినప్పుడే పరిష్కార మవుతాయనీ, అందువలన వెనుకబడిన వారంతా కలిసి కృషి చేయాలనీ కోరారు బహుజనులైన పేద ప్రజలు విడివిడిగా ఉంటే బలహీనపడి పోతారనీ, ఒకరికొకరు అండగా నిలవాలనీ ఉద్బోధించారు

సాంఘికంగా తమకు జరుగుతున్న అన్యాయాల్ని గురించి, సంఘ బలాన్ని పెంచుకోవలసిన అవసరాన్ని గురించి, పన్నుల భారాన్ని గురించి శ్రీయుతులు లంకపల్లి గోపాలరావు, పొన్నాడ వెంకటాద్రి, రంభా వెంకటప్పయ్య, కొనగళ్ళ గణపతిరావుగార్లు ప్రసంగించారు

తర్వాత అధ్యక్షులు శ్రీ లచ్చన్నగారు ప్రసంగిస్తూ, వెనుకబడినవారు తమ సమస్యలను పరిష్కరించుకోటానికి మహాసభలుజరుపుకుంటే ఇది కుల సంఘాలని శ్రీ సుంకిరెడ్డిలాంటి నాయకులు అనటం దుర్మార్గ మన్నారు

వెనుకబడినజాతులవారు ఒకరికొకరు అండగానిలబడాలని కోరారు వెనుకబడిన జాతులలో ఉన్న అసమానతలను తొలగించుకోవాలనీ, సంఘాన్ని బలపర్చుకుంటేనే అంతరానితనం పోగొట్టుకోగల్గుతామనీ చెప్పారు

రాజ్యాంగంలో వున్న విషయాలను గురించి నిరాకరించటం జరిగిందోషమని చెప్పారు

కమ్యూనల్ జీవో రద్దుచేయటానికి ప్రయత్నం చేస్తున్నారనీ, అది రద్దుచేస్తే చాలా అన్యాయం జరుగుతుందనీ, వెనుకబడిన జాతులవారు సహించరనీ హెచ్చరించారు

ఈ సంఘాలను కులసంఘాలని ప్రచారం చేసేవారే కులతత్వాన్ని రెచ్చగొట్టుతున్నారనీ, వారి ఈ సంఘాలు కులతత్వాలను రెచ్చగొట్టటానికి గాక, తమ సమస్యలను చెప్పుకోటానికి, తీర్చుకోటానికి మాత్రమే ఏర్పడ్డాయనీ వివరించారు

అన్నివిధాల, అన్నిరంగాలలోనూ, అణగద్రొక్కబడినవారు అభివృద్ధిచెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనీ, ఆత్మవిశ్వాసంతో అంతా కలిసి పనిచేయాటానికి పూనుకోవాలనీ కోరుతూ శ్రీ గొతు లచ్చన్నగారు తమ ప్రసంగం ముగించారు

శ్రీ పసుమర్తి రామారావుగారు మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ వచ్చిన సందేశాలను చదివారు

ప్రతినిధుల సభలో అంగీకరించిన తీర్మానాలను శ్రీ గొలజాత్ర వెంకటేశ్వరరావుగారు ప్రవేశపెట్టారు

వృత్తి ఈనాములకు పట్టాలివ్వాలి

కులవృత్తులవల్ల జీవించుతున్న యీ జాతివారికిఉన్న ఆర్టిజాన్ ఈనాములు, దేవాదాయ ఈనాముల వంశపారంపర్యంగా అనుభవించుతున్నవారికి పట్టాలివ్వాలని కోరుతూ తీర్మానించారు

దేవాలయ కమిటీలలో సభ్యత్వం యివ్వాలనీ, ఆయుర్వేద వైద్యానికి ప్రోత్సాహం యివ్వాలనీ, మేళాలపై విధించిన లైసెన్సు పద్ధతిని రద్దుచేయాలనీ, మరికొన్ని ఇతర సమస్యలపైన తీర్మానాలను ఆమోదించారు

స్వతంత్ర భారతదేశంలో వెట్టిచాకిరిని రద్దుచేసినట్లు విస్పష్టమైన ప్రకటనజేస్తూ, వెట్టిచాకిరిని అంతమొందించవలసిందిగా ప్రభుత్వానికి మరో తీర్మానంలో సభ విజ్ఞప్తి చేసింది

నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె వేణుగోపాల్, కె ఎం మునిరామయ్య, ఎస్ మల్లేశం, తాడికూరి అప్పారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ దాలిపర్తి వేంకయ్య సహాయ కార్యదర్శులు శ్రీయుతులు తాడి వెంకటరమణి, టి కృష్ణయ్య రాపర్తి యాదగిరి, ధర్మప్రచార, కోశాధికారి శ్రీ గుండిమడ రామకృష్ణారావు, ఇంకా పదమూడుమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

గత మూడు రోజులనుండి జరుగుతున్న తృతీయ నాయీబ్రాహ్మణ మహాసభలు నేటితో ముగిశాయి

(వి వి)

కాంగోలో జాతీయ ప్రభుత్వ స్థాపన?

లియోపాల్డ్‌విల్లి, స్టాన్లీవిల్లి ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరినట్లు వదంతులు

బ్రస్సెల్స్, జూలై 11

కాంగోలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి లియోపాల్డ్‌విల్లిలోని కసవుబూ ప్రభుత్వం, స్టాన్లీవిల్లిలోని గిజెంగా ప్రభుత్వాలు అంగీకరించాయని బెల్జియం రేడియోకు చెందిన లియోపాల్డ్‌విల్లి విలేకరి నేడు తెలియజేశారు

కొత్త కేంద్ర జాతీయ ప్రభుత్వంలో 23 నుండి 25 మంది వరకు మంత్రులుంటారనీ, వారిపేర్లు రేపు ప్రకటిస్తామనీ కూడ విలేకరి తెలియజేశాడు జాతీయ ప్రభుత్వంలో కాటంగా రాష్ట్రానికి కొన్ని మంత్రిత్వ శాఖల కేటాయింపు జరుగుతుందని రేడియో ప్రసారం తెలియజేసింది

బహుశా నిరిల్లీఅడీలా జాతీయ ప్రభుత్వ ప్రధాన మంత్రి కావచ్చునని రేడియో తెలియజేసింది.

కాంగో స్వాతంత్ర్యం పొందకపూర్వం నిరిల్లీఅడీలా ప్రోడ్ యూనియన్ నాయకుడు జాతీయ ఉద్యమ పార్టీ సభ్యుడు ఈ పార్టీకే అమర వీరుడు లుమంబా నాయకుడు ప్రస్తుతం కాటాంగా రాష్ట్ర అధికార కాలంలోకి మిత్రుడుగా నిరిల్లీఅడీలా వున్నాడు

జాతీయప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి లియోపాల్డ్‌విల్లి, స్టాన్లీవిల్లి అధికారులు అంగీకరించారన్న వార్త లియోపాల్డ్‌విల్లిలో నేటి రాత్రి భృశ పడలేదని అక్కడనుండి వచ్చినవార్తలు తెలియజేస్తున్నాయి

పార్లమెంటును సమావేశపరచే అంశంపై వివిధ పక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయనీ, అప్పుడే జాతీయ ప్రభుత్వ స్థాపనకు అంగీకారం కుదరడం అంత సులభమైందికాదనీ లియోపాల్డ్‌విల్లిలోని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి

లియోపాల్డ్‌విల్లి ప్రభుత్వంతో కాము నేడు సంభాషణలు జరిపినప్పుడు అలాంటిదేమీ జరగకుండ పడలేదని ఈదౌత్యవర్గాలు అంటున్నాయి

అయితే లియోపాల్డ్‌విల్లిలోని ఒక వార్తాపత్రిక ప్రభుత్వం దాదాపు ఏర్పాటు అయినట్లేనని, నాలుగు రోజుల్లో అమల్లోకి వస్తుందని ప్రచురించింది

మహానది వరద ప్రమాదసూచి మించి ప్రవాహం

కటక్, జూలై 11

కటక్ నగరానికి, హీరాకుడ్ డామ్‌కూ ప్రమాదం తప్పినప్పటికీ మహానదిలోకి నీరు చాలా ఎక్కువగా వస్తున్నందువల్ల కటక్, పూరీజిల్లాల్లో కొత్త ప్రదేశాలకు వరద కాటికి తగిలే ప్రమాదం నేడేర్పడింది

మహానది కిష్టూరివద్దుల్లో కటక్ వద్ద నీటిమట్టం ప్రమాద సూచీనిమించి వున్నది నీటిమట్టం కొద్దిసేపటంతో సైతం పెరుగుతూనే వున్నది

ఇల్లు జాకిలి వదలి తంజావూరులో కలదాచుకొంటున్న వరదబాధితులు డబ్బులేక తమవెంట తెచ్చుకొన్న కొద్దిపెట్టెలను ఒకొక్కటి రికి సైతం అమ్ముకుంటున్నారు

సవరణ

విశాలాంధ్ర జూలై 12 వ తేదీ సంచిక ఆరోపేజీ మూడో కాలంలో ప్రకాశ్ నాయీబ్రాహ్మణ మహాసభలో శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారి సాగస్వర కచేరీ జరిగినట్లు ప్రకటించబడింది

కచేరీజరిపినవారు గుంటుపల్లి విఠల్ దాసుగారు అని చదువుకోవాలి

అదే పత్రిక 8 వ పేజీ అయిదో కాలంలో, నాయీబ్రాహ్మణ సభ కార్యవర్గ సభ్యుల జాబితాలో, సంయుక్త కార్యదర్శిగా శ్రీ పసుమర్తి రామారావుగారు ఎన్నుకోబడ్డట్లు చదువుకోవాలి (వి సం)

వివేకానంద శత జయంత్యుత్సవం

కలకత్తా, జూలై 10

స్వామి వివేకానంద శత జయంతి ఉత్సవం 1968 లో శేష వ్యాపితంగా జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి

నిన్న రామకృష్ణ మిషన్‌కేంద్ర జరిగిన కలకత్తా పౌరుల సభలో ఈ నిర్ణయం తీసుకున్నారు

పశ్చిమ బెంగాల్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సునీతకుమార్ ఛటర్జీ అధ్యక్షత వహించారు "వివేకానంద యూనివర్సిటీ" ఒకటి స్థాపించాలని కూడా సమావేశం నిర్ణయించింది వివేకానంద శత జయంతి ఉత్సవాన్ని విశ్వరూపంగా జరపడానికి ఒక కమిటీ కూడా ఏర్పడింది

ఆంధ్రలో పంచాయతీ సమితి అధ్యక్షులు మహారాష్ట్రి పర్యటన ఏర్పాటుకు ఆలోచన

హైద్రాబాద్, జూలై 11

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి అధ్యక్షులు మహారాష్ట్రలో పర్యటించడానికి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది

పోలూపూర్ మొదలగు ప్రాంతాలలో భూసారరక్షణ పని ఎలా జరుగుతున్నదో తెలుసుకొనడానికి వీరికి అవకాశమిస్తుంది ఈ పర్యటన ఉద్దేశమని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

భూసార రక్షణను గురించిన విషయాలు వ్యవసాయ దారులకు వివరించేందుకై రాష్ట్రప్రభుత్వం ఒక చలనచిత్రాన్ని తయారు చేయిస్తున్నది.

శ్రీ జయప్రకాశ్ నేపాల్ పయనం

పాట్నా, జూలై 10

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ జూలై 18 వ తారీఖుండు వెళ్తున్నారు నేపాల్ విదేశాంగమంత్రి తులసీగిరిమండి వచ్చిన లేఖకు శ్రీ నారాయణ తంతి ద్వారా జవాబు పంపారు రాజు మహేంద్రను, కొయిరాలను, తులసీగిరిని తాను కలుసుకుంటానని కూడా శ్రీ జయప్రకాశ్ అన్నారు

కృష్ణకు వరద

విజయవాడ, జూలై 12

కృష్ణ నీటిమట్టం	15 1'
పశ్చిమడెల్టా మెయిన్‌కాల్వ	14 8'
తూర్పుడెల్టా మెయిన్‌కాల్వ	14 8'
బందరుకాల్వ	18 4'
ఏలూరుకాల్వ	12 5'
కైవన్‌కాల్వ	12 5'
కృష్ణకాల్వ	7 4'

మేజర్ గగారిన్ లండన్ రాక

ప్రథమ రోదసీ యాత్రికునికి బ్రిటిష్ ప్రజల ఘనస్వాగతం

లండన్, జూలై 11

మానవ చరిత్రలో తొలిసారిగా రోదసీ యాత్ర విజయవంతంగా చేసిన సోవియట్ వీరుడు మేజర్ యూరీ గగారిన్ నేడు మాస్కోనుండి బయలుదేరి లండన్ చేరుకొన్నారు

విమానాశ్రయంలో గగారిన్‌కు అనేకమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు విమానాశ్రయంనుండి సోవియట్ రాయబార కార్యాలయానికి గగారిన్ టాపులేని కారులో ప్రయాణం చేశారు ఆ పన్నెండు మైళ్ళ పొడవునా ప్రజలు గగారిన్‌పట్ల జయజయధ్వానాలు చేశారు.

తాను గత ఏప్రిల్ నెలలో ప్రపంచాన్ని అంతరిక్షంలో చుట్టివచ్చిన విజయం ప్రపంచశాంతికి దోహదం అవుతుందని విమానాశ్రయంలో చేసిన ప్రకటనలో గగారిన్ తెలియజేశారు

బ్రిటన్‌కు తన పర్యటన సోవియట్ బ్రిటిష్ ప్రజల మధ్యవున్న స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేస్తుందని గగారిన్ వ్యక్తపరచారు

ఎలిజబెత్ రాణి, బ్రిటిష్ ప్రభుత్

పార్వతీపురంలో ఆరోగ్యస్థితి

పార్వతీపురం, జూలై 8

పార్వతీపురం ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా వున్నందున వెంటనే దర్యాప్తు జరిపించి ఆరోగ్య చర్యలు తీసుకోవాలని పార్వతీపురం తాలూకా యువజన సంఘం, పైఅధికారులకు స్థానిక అధికారులకు ఫోటోలతో సహా మహజర్లు పంపారు టెలిగ్రాములకూడా యిచ్చారు పార్వతీపురం జనాభా సుమారు 30 వేలు

రేడియో

శుక్రవారం, జూలై 14

శక 1883 ఆషాఢ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని (హైదరాబాద్), 6-55 ప్రసారవిశేషాలు, 7-0 తెలుగు వార్తలు, 7-15 హైదరాబాద్ బస్తీ, 7-40 గాంధీకథ గాంధీజీ జీవితగాథలు భజన్ (హైదరాబాద్), 8-0 ఆం వార్తలు, 8-15 హిం వార్తలు, 8-30 ప్రసార సమాప్తి

11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు

మధ్యాహ్నం 12-10 గోటు వాద్యం నిలయవిద్వాంసుడు, 12-30 కార్మికులకు, 1-0 టి ఆర్ సుబ్రహ్మణ్యం, 1-30 బృందగానం, 1-50 తెలుగు వార్తలు, 2-0 ప్రసార సమాప్తి

సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వార్తలు, 6-15 గ్రామస్థులకు; 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు; 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు), 9-0 ఆం. వార్తలు, 9-15 త్యాగరాజకృతి సమాన్నాయం, 9-30 నాటిక (హైదరాబాద్), 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని శ్రీకృష్ణ కంఠార్థ దనువులు, 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తెలుగు వార్తలు, 7-40 గాంధీకథ, 8-0 ఆం వార్తలు, 8-15 హిం వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ; 8-45 ప్రసార సమాప్తి

11-40 మాధ్యమిక పాఠశాలలకు (ఎ బి)

మధ్యాహ్నం 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికులకు, 1-0 శ్రీసంసార్ [హిందీ] 1-50 తెలుగు వార్తలు; 2-0 వాద్య సంగీతం, 2-10 ఉర్దూ వార్తలు, 2-20 హైదరాబాద్ కథలు, 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వార్తలు, 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7-0 తెలుగు వార్తలు, 7-15 గాంధీ కథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు), 9-0 ఆం వార్తలు, 9-15 ఉర్దూ వార్తలు; 9-30 హైదరాబాద్ నాటిక, 9-45 సంగీతం, 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

49.03 మీ (6120 కిలోహెర్జ్)

ఉదయం 6-30 హైదరాబాద్ ఎ కథలు, 8-45 ప్రసారసమాప్తి

40.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 11-40 హైదరాబాద్ ఎ కథలు, 12-10 వేణువు నిలయ విద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ కథలు, 1-0 టి ఆర్ గోపాలుడు, 1-30 హైదరాబాద్ ఎ కథలు, 2-10 ఎస్ ఎస్ రాజు; 2-30 ప్రసార సమాప్తి

— 60.12మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం : 6-0 హైదరాబాద్ ఎ కథలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 హైదరాబాద్ ఎ కథలు, 9-15 లలిత సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ కథలు, 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉదయం 6-55 మద్రాస్ ఎ కథలు, 7-0 తెలుగు వార్తలు, 7-15 సంగీత సుందరి 7-30 గణేశ స్తోత్రం, 8-0 ఆం వార్తలు, 8-15 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 12-0 కార్మికులకు [తమిళం], 12-30 మద్రాస్ ఎ. కథలు, 1-30 ఆం.వార్తలు, 1-40 గాన సుందరి, 1-50 తెలుగు వార్తలు, 2-0 మధుర గీతం; 2-10 మద్రాస్ ఎ కథలు, 2-40 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 ఆం వార్తలు, 6-5 మద్రాస్ ఎ కథలు, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 తెలుగు వార్తలు, 6-30 కృష్ణన్, 7-0 తెలుగు వార్తలు, 7-15 సంగీతమాల, 7-30 మద్రాస్ ఎ.కథలు, 9-0 ఆం వార్తలు, 9-30 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

"అనంతరామకృష్ణన్ సంఘ సిఫారసులు సహాయకరం కావు"

ఆర్.టి.సి. యూనియన్ కార్యదర్శి నివేదిక

హైదరాబాద్, జూలై 9

అనంతరామకృష్ణన్ సంఘం చేసిన సిఫారసులు ప్రధానంగా చూస్తే కార్మిక ప్రయోజనాలకు సంబంధించిన నంతవరకు ఏమీ సహాయకరం గాలేవనీ, అసలు యీ పరిశ్రమకు సంబంధించి చూస్తే అస్తవ్యస్తంగా వున్నాయనీ ప్రభుత్వ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం ఎల్ అంజయ్య యూనియన్ 12 వ వార్షిక సమావేశంలో నివేదిక సమర్పిస్తూ వ్యాఖ్యానించారు.

ఏడేండ్లకాలం పనిచేసిన బస్సులను రద్దుచేయాలని యీ సంఘం చేసిన సూచనను కార్పొరేషన్ నిరాకరించడం సబబేనని, అయితే పనికిరాని వాటిని ఇంకా వడపనియకుండా కార్మికులు జాగ్రత్త వహించాలని కోరారు

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు బాడీలను నిర్మించే ఫాక్టరీనును, సైకిల్ రీ ట్రేడింగ్ ఫాక్టరీనును ఏర్పాటు చేయాలని ఆ సంఘం చేసిన సూచన సక్రమమైనదేనని, దానిని అమలుపరపించేందుకు కార్మికులు తోడ్పడగలరని చెప్పారు

పెండింగ్ వగైరా నిర్మాణం పూర్తి అయినతర్వాతనే బస్ జాతీయకరణను విస్తరింపజేయాలని ఆ సంఘం చేసిన సిఫారసు పొగుస్తున్నదన్నారు బస్ రవాణాలో ప్రస్తుతం సామర్థ్యం లోపించడానికి బస్‌లను సరైనస్థితిలో వుంచే ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడం సీబ్బంది స్థితిగతులు సక్రమంగా లేకపోవడం, తిరిగిన్ని బస్‌లు లేకపోవడం, కావలసిన పరికరాలు, విభాగాలు లేకపోవడం కారణాలన్నారు

అనంతరామకృష్ణన్ సంఘం యీ పరిశ్రమలో ప్రస్తుతం లభిస్తున్న అతి తక్కువ వేతనాలను గురించే పట్టించుకోనకపోవడమే దాని పెద్దలోపమని అన్నారు

1959 లో మేనేజ్‌మెంటుతో కుదుర్చుకున్న ఒడంబడికలోని అంశాలలో అనేకం ఇంకా అమలులోకి రాకుండానే వున్నాయని తెలిపారు.

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్మికులకు ఇంకా కనీస వేతనాలను ప్రకటించనందుకు విచారం వెల్లడించారు

కండక్టర్ల స్థాయిలో బస్ ఫారాన్లీలవలనూ 80 శాతం లాభం ఏర్పడుతున్నదని అనంతరామకృష్ణన్ సంఘం తెలిపిన విషయంపై వ్యాఖ్యానిస్తూ, అలాఅయితే ఒక్కొక్క కండక్టరు నెలకు రూ 180/- సంపాదించగలగాలనీ, ఇదంతా అద్భుతతుల్యమనీ అన్నారు

అయినప్పటికీ ఆ క్రమ చర్యలను నిరోధించడం కోసం యూనియన్ తగు చర్యలు తీసుకోవాలన్నారు

ప్రయాణీకులపట్ల సీబ్బంది అమర్యాదగా వ్యవహరించిన సందర్భాలు అక్కడక్కడ వున్నా మని అంగీకరించి, అయితే యీ సీబ్బంది ఎలాంటి పరిస్థితులలో పనిచేయవలసి వస్తున్నదో ప్రయాణీకులు అర్థం చేసుకోవాలన్నారు ఏమయినప్పటికీ యీ క్రమశిక్షణ పరిశీలించగా తగు చర్యలు యాజమానులు గనుక వారిపట్ల మరింత సహనం ప్రదర్శించాలని కోరారు

కలరావల్ల 181 మంది మరణం

పాట్నా జిల్లాలో

పాట్నా, జూలై 10

కలరా, అతిసార వికేదనాలవల్ల ఈ సంవత్సరం జనవరి- జూన్ నెలలవధ్య పాట్నా జిల్లాలో 181 మంది మరణించారని నేడిక్కడికి అధికారయుతంగా వార్తలు అందాయి ఈ జబ్బులవల్ల బాధ పడుతున్న వారు 575 మంది వున్నారు

బ్రిటిషు గయానా వదలి వెళ్ళాలని షెనాయ్‌కి సలహా

జార్జిటౌన్, జూలై 10

బ్రిటిషు గయానా ప్రశాంత దృష్ట్యా అక్కడనుండి భారత ఆర్థిక శాఖ డాక్టరు బి ఆర్ షెనాయ్ వెళ్ళిపోవలసిందిగా బ్రిటిషు గయానా కార్మికమంత్రిణి శ్రీమతి జానెట్ జగన్ నేడోక ప్రకటనలో కోరారు

స్థానిక రాజకీయాల్లో షెనాయ్ జోక్యం కల్పించుకొని తగుచిచ్చిన అతి ధ్యాన్ని దుర్వినియోగం చేశారని శ్రీమతి జగన్ విమర్శించారు

ఢిల్లీ శ్రీవేంకటేశ్వర కళాశాల

సలహా సంఘ నియామకం

తిరుపతి, జూలై 11

న్యూఢిల్లీలో తిరుపతి దేవస్థానం వారు స్థాపించిన శ్రీ వేంకటేశ్వర కళాశాలకు ఈ క్రిందివారితో ఏడు సభ్యులతో సంఘాన్ని నియమించారు

తిరుపతి దేవస్థానంబోర్డు అధ్యక్షుడు శ్రీ పి ఎస్ అప్పారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె అన్నారావు, న్యాయ మంత్రి శ్రీ సుబ్బారావు, వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ యస్ గోవిందరాజులు నాయుడు, శ్రీ పి వి రాఘవరాజ్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, శ్రీమతి కె రఘురామయ్య, శ్రీ ఆర్ యల్ యస్ రెడ్డి (యం పి), శ్రీ కె సూర్యనారాయణ, ఢిల్లీ యూనివర్సిటీ ప్రతినిధులు యిద్దరు, ఉపాధ్యాయుల ప్రతినిధులు యిద్దరు, కాలేజి ప్రిన్సిపాల్

ఢిల్లీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా ప్రస్తుతం తిరుపతి వేంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్‌గా వుంటున్న శ్రీ యండమూరి వెంకట రమణగారిని నియమించారు

హిందీ బోధనా భాషగల కాలేజీ

హైదరాబాద్‌లో స్థాపన

హైదరాబాద్, జూలై 11

హిందీబోధనా భాషగా దక్షిణ భారతంలో మొట్టమొదట కాలేజి జూలై 14 నుండి హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతున్నది ఈ కాలేజీలో పియుసి లో అన్ని సబ్జెక్టులూ హిందీలోనే బోధించుతారు

హిందీ మహావిద్యాలయం యూనివర్సిటీ స్థాపించబడిన ఈ కాలేజికి 14 వ తేదీన కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీ మౌలీ ప్రారంభోత్సవం జరుపబోతున్నారు

ఈ కాలేజీ స్థాపనకోసం యిప్పటికే 50 వేల రూపాయలను తమకూలచేశారు ప్రస్తుతానికి కాలేజీ అద్దెకు తీసుకొన్న యింటిలో వుంచుతారు మొదటి సంవత్సరానికి 60 వేల రూపాయల ఖర్చు కాగలదని అంచనా వేశారు పియుసి లో ఈమేడాది 80 మంది విద్యార్థులను చేర్చుకోవాలన్నారు.

ఏడాదు శ్రీ గురజాడ ఆదర్శ కళా సమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ జంపన మృతికి విచారం తెలుపుతూ జూలై 6 న తీర్మానించారు

వరద బాధితులకు సైనికుల సాయం

మద్రాసు, కేరళ, మైసూరు ప్రభుత్వాల అభ్యర్థనపై

న్యూఢిల్లీ, జూలై 10

మద్రాసు, కేరళ, మైసూరు, ప్రభుత్వాల అభ్యర్థనపై వరదలకు గురైన ప్రాంతాల్లో అన్నివిధాలా సహాయ పడేందుకు రక్షణ శాఖవారు సంసిద్ధతను వెల్లడించారు

జూలై 8 వ తేదీన తంజావూరు, తిరుచునాపల్లి, చిదంబరంలకు సైనికులు తగు సామాగ్రితో వెళ్లారు

ఒరిస్సాలో ఆహారం, మందులు, కిరోసిన్ ఆయిల్ సరఫరాకి సైన్యం నుండి సహాయాన్ని తీసుకొంటున్నారు

అరటిపండ్ల ఎగుమతులు ఉత్పత్తిదార్లకు స్వేచ్ఛగా లైసెన్సులు

బొంబాయి, జూలై, 10

అరటిపండ్లను ఎగుమతి చేసేందుకు ఉత్పత్తిదార్లు సహకార సంఘాలకు లైసెన్సుల స్వేచ్ఛగా యివ్వనున్నారని - యితరులకు కోటాపద్ధతిపై లైసెన్సులివ్వనున్నారని నిర్ణయమైనట్లు ఎగుమతుల జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఒక ప్రకటన చేశారు

పెద ఆవుటుపల్లి ఆరోగ్య కేంద్రం

హైదరాబాద్, జూలై 7

కృష్ణాజిల్లా పెద ఆవుటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు, ఇంకా పశ్చిమలకు నిమిత్తము కాంక్షిత్ చేసుకున్నవారు 18000 లను తీసుకోలేక కాంక్షనుచేసి ఆర్డర్లు పంపించుచున్నట్లు రాష్ట్ర ప్రణాళికాశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎస్ ఏ అబ్బాస్ పెదఆవుటుపల్లి రైతుల్ప్రయాణీకుల సంఘం అధ్యక్షులైన శ్రీ బోయపాటి పాపారావుకు తెల్పారు మరియు శ్యాట్ట్ క్లబ్ కు మంజూరు చేయవలసిన మొత్తము సొమ్మును కూడా తీసుకోలేక పోవచ్చునని కూడా తెల్పారు

కొత్తూరు హరిజన హాస్టల్ ప్రారంభం

బ్లాక్ యువజన మహాసభ అభ్యర్థన

కొత్తూరు, జూలై 7

శ్రీకాకుళంజిల్లా కొత్తూరు హరిజన హాస్టలును పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గురండీ గ్రామంలో జరిగిన కొత్తూరుబ్లాకు యువజన మహాసభలో తీర్మానించారు

కొత్తూరు బ్లాకు యువజన మహాసభ యీ నెల రెండవ తేదీన జరిగింది ఈ సభకు వివిధగ్రామాలనుండి సుమారు 60 మంది ప్రతినిధులు వచ్చారు సమావేశానికి శ్రీ టి ధర్మారావుగారు అధ్యక్షత వహించారు

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ పంచాది కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ చౌదరి తేజేశ్వరరావుగార్లు సభలో పాల్గొన్నారు

ఈ క్రిందివారితో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ గొర్లె అప్పారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎ ఆదినారాయణ, శ్రీ జి లక్ష్మణరావు, కార్యదర్శి శ్రీ మజ్జి విశ్వనాథం, సహాయ కార్యదర్శి శ్రీ బి కృష్ణమూర్తిగార్లు

శ్రీయుతులు జి రామారావు, పోర కృష్ణమూర్తి, వీ తైరాగిశాస్త్రి, జి శుభపతిరావు, ఆర్ రామారావు, జి సుందరనారాయణగార్లు సభ్యులు

కలిగాం - కుంకధార రోడ్డును పునర్నిర్మించాలనీ, కొత్తూరులో ఒక ప్రసూతి ఆసుపత్రిని స్థాపించాలనీ, యిరపారు ప్రాంతంలోనున్న వరికి ఆనకట్ట నిర్మించాలని తీర్మానాలు చేశారు

కరువాక నిరాశ్రయులకు విజ్ఞప్తి చేయగా అక్కడికక్కడే రూ 50 లు వచ్చాయి

పెండ్లికానుక

కాకినాడ, జూలై 9

కాకినాడ పల్లిగూడెం, తాలూకా అనగానగరం పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ పుద్దే వేమయ్యగారు తమ కుమార్తె వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి రూ 6-00 లు కానుకనిచ్చారు

సెక్రటేరియట్ నిర్మాణం

శ్రీ లక్ష్మీదాస్ సూచన

హైదరాబాద్, జూలై 9

ప్రజలకు అందుబాటులో ఉండవలసిన ప్రభుత్వ సెక్రటేరియట్ భవనాలను వీలయినంతటలో నిర్మించవలసి వుండడం తొందరపాటు చర్య కాగలదనీ, కొద్ది మంది మంత్రుల ఇష్టానిష్టాలను కాక ప్రజలక్షేమాన్ను దృష్టిలో ఉంచుకొని స్థల నిర్ణయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ వి లక్ష్మీదాస్ కోరారు

ప్రస్తుత సెక్రటేరియట్ భవనానికి తూర్పువైపున బోలెడు ఖాళీ స్థలమున్నదనీ ఒకటికంటే ఎక్కువ అంతస్థులుగల భవనాన్ని అక్కడ నిర్మిస్తే ప్రయోజనం కలుగుతుందనీ, నిర్వహణ ఖర్చులు కూడా చాలవరకు తగ్గుతాయనీ అయన సూచించారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కట్టాలనే ప్రతిపాదన కూడా పరిశీలించవలసినదని శ్రీ లక్ష్మీదాస్ తెలియ చేశారు

శ్రీకాకుళం జిల్లాలో అన్ని స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

శ్రీకాకుళం, జూలై 8

ఈనెల 8వ తేదీన ఇక్కడ సమావేశమయిన శ్రీకాకుళంజిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గం జిల్లా లో వున్న మొత్తం 20 శాసనసభ స్థానాలకు, 8 పార్లమెంటరీ స్థానాలకు పోటీ చేయాలని నిశ్చయించింది

అధ్యక్షుల నిర్ణయానికి శ్రీ గొంతు లచ్చన్న అధ్యక్షుడుగా, శ్రీయుతులు హరికృష్ణచౌదరి, అయ్యగారి కామారావు, చీకటి పరశురాంనాయుడు, పి పుండరీకాక్షాచారి సిమ్మి జగన్నాథం పైపు రాజ రాఘవదాసు సభ్యులుగా ఒక సంఘం ఏర్పడింది

తేనెలు

తూ. గో జిల్లాలో పెరుగుతున్న బస్సుట్రిప్పులు, కార్మికులకుజరుగుతున్న అన్యాయాలు

ఆర్యా,

తూర్పుగోదావరిజిల్లాలో కాకినాడ బస్సురూట్లలో ట్రిప్పులు అధికంగా పెరిగిపోతున్నవి

రూట్లలో ట్రిప్పులు పెరుగుచున్నవీ అంటే ప్రత్యేకముగా క్రొత్తరూట్లు బహుకొద్ది మాత్రమే పాతరూట్లలో బస్సుల ట్రిప్పులు యెక్కువ చేయడమో అనే బస్సులు రూటు పొడిగించడమో, జరుగుతున్నదన్న మాట

ఉదాహరణలు - కాకినాడ - యానాం ఇందులో రెండు బస్సులను తోలంకవరకు పొడిగించారు కాకినాడ - సుందరపేట స్టేండు బస్సును దుళ్ళిమీదుగా కడియం కాకినాడ - పెద్దాపురం స్టేండు బస్సులను కాట్రావులపల్లి వరకు పొడిగించారు

ట్రిప్పులు ఎక్కువ చేసిన రూట్లు పైన ఉదహరించిన కాకినాడ, పెద్దాపురం బస్సులకు రోజు ఒక్కంటికి తొమ్మిది సింగిల్సు (అనగా ఒకసారి ప్రయాణం) తిరిగేది జర్నీ 1 గంటకు నిమిషాలకు అదే తొమ్మిది సింగిల్సు అదే జర్నీలో (అనగా 12 మైళ్ళు కాకినాడ - పెద్దాపురం) 17 మైళ్ళు తిరగవలసి వస్తుంది

ఎక్కువ చేసిన ట్రిప్పులు కాకినాడ రాజమండ్రి (88 మైళ్ళు, మార్గం పెద్దాపురం) రోజు ఒక్క ట్రిప్పు ఉండేది అటువంటిది 1½ ట్రిప్పు మొదటచేసి తిరిగి 2 ట్రిప్పులు చేశారు

కాకినాడ-అద్దతీగల ఒక ట్రిప్పును ట్రిప్పున్నర చేశారు (50 మైళ్ళు) కాకినాడ-ఏలేశ్వరం రెండు ట్రిప్పులను రెండున్నర చేశారు (మైళ్ళు 82), కాకినాడ - పత్తిపాడు 2 లేక 2½ ట్రిప్పులు ఉండేవి 2½ లేక 3 చేశారు (మైళ్ళు 28)

కాకినాడ - పుష్పాడ రెండు ట్రిప్పులను మూడు ట్రిప్పులు చేశారు (మైళ్ళు 18)

ఇలా అనేకమైనవి యజమానులు కోరడం, ప్రభుత్వం యివ్వడం జరుగుచున్నది ఈ బస్సుల ట్రిప్పులను పెంచడంలో కూడా కొంత అన్యాయం జరుగుతున్నది

కాని యజమాని కార్మికులకు (డ్రైవర్, కండక్టర్లకు) ఆ పాత 4 సింగిల్సుకు ఏ జీతమిస్తున్నారో యీ కొత్తగా చేసిన 5 సింగిల్సుకు కూడా అదే జీతమిస్తున్నారు లేక 4 సింగిల్సుకు ఏ కార్మికుడు తిరుగుతున్నాడో యీ 5 సింగిల్సుకు ఆ కార్మికుడే తిరుగుతున్నాడు ఈ సింగిల్సును ఎక్కువ చేసేటప్పుడు కార్మికులకు అన్యాయం జరుగుతుందేమోనని అటు ప్రభుత్వంగాని, యాజమాన్యమాని కాని గుర్తించుటలేదు

కొత్త రూటు బస్సుల వారు పాతరూట్లకు వస్తే గొడవలు వస్తాయని సాక్షి చెప్పున్నారు పైమాటలు నిర్ణయించి నప్పుడు గొడవలు ఎప్పుడూరాలు అలా వస్తే దీనికి పోలీసు శాఖ, కోర్టు, ముఖ్యంగా ఆర్ టి సి లు ఇంతి మంది ఉండగా గొడవలు ఎందుకు వస్తాయో చెప్పలేము

చేటా ఎక్కువ యిస్తున్నామనుకదా అని చెబుతారు చేటా హెచ్చించిన సింగిల్సుకు యిస్తున్నారు అంతేకాని అదనం జీతం యివ్వడంలేదు పోనీ అదనంసాయం యిస్తున్నారా అంటే, తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నంతవేతనాలలో 2% మాత్రమే యిస్తున్నారు

అందుచే క్రొత్త బస్సులు యిచ్చి ప్రభుత్వం లాభంపొంది క్రొత్త యజమానికి లాభం చూపి, మరికొందరు కార్మికులకు జీవనోపాధి కల్పించి, పని చేస్తున్న కార్మికులపై మోపబడిన పని భారం తగ్గించి మానవులుగా బ్రతికే అవకాశం కల్పించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఇందువల్ల ప్రభుత్వానాయమూ పెరుగుతుంది. ప్రస్తుత పద్ధతివల్ల సర్‌ఛార్జీ మాత్రమేగదా పెరుగుతున్నది?

ఇట్లు,

ఒక "మోటార్ కార్మికుడు"

భద్రాచలం ద్విసభ్య నియోజక వర్గం

ఆర్యా,

భద్రాచలం శాసనసభ ద్విసభ్య నియోజకవర్గాన్ని ఎన్నికల కమిషన్ వారు భద్రాచలం (జనరల్) యెల్లందరం, (గిరిజన విజ్ఞప్తి) నియోజకవర్గాలుగా విభజించింది

భౌగోళికంగా కేమి, జనాభా నిష్పత్తినిబట్టి యేమి ఈ విభజన సక్రమంగానే జరిగింది కాని కొందరు స్వార్థదృష్టితో భద్రాచలం నియోజకవర్గాన్ని రిజర్వు నియోజకవర్గంగా మార్చాలని కోరుతున్నారు ఉదా॥ శ్రీ యెల్లేపెద్ది వెంకటకృష్ణారావుగారు (మాజీ ప్రజాపార్టీ ఎం ఎల్ ఏ,) భద్రాచలం, సూర్యాపేట తాలూకాల్లో గిరిజనులు అధికంగా యున్నారని వారికి ప్రాతినిధ్యం కల్పించుటకు భద్రాచలం రిజర్వు స్థానంగా మార్చాలని కోరుతున్నారు

కాని ప్రస్తుతం ద్విసభ్య నియోజకవర్గాలను మాత్రమే విభజించి 1951 జనాభా ప్రకారం ఎక్కువ నిష్పత్తిలో గిరిజనులున్న యెల్లందరం, చోడవరం తాలూకాలను రిజర్వు నియోజకవర్గంగా నిర్ణయించి ఎన్నికల కమిషన్ సముచితమైన నిర్ణయమే చేసింది

అయితే కృష్ణారావుగారికి యెల్లందరం రిజర్వు స్థానమైనందున పోటీచేయుటకు అవకాశం లేకుండా పోతున్నది అలాగే భద్రాచలం జనరల్ స్థానమైనందున రిజర్వు అభ్యర్థిగా టికెట్టు పొందాలనుకు సేవారు కొందరుకూడా భద్రాచలం రిజర్వుగా చేయాలని ఆందోళన చేస్తున్నారు

కావున ఎన్నికల కమిషన్ కేవలం స్వార్థంతో చేసుకుదుకున్న ఈ వాదనలకు తావివ్వక, తాము నిర్ణయాలను మార్చవాదని కోరుతున్నాను ఇట్లు,

టి వి ఆర్ చంద్రం,
కార్యదర్శి, భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు సమితి

మెడికల్ కాలేజీ సీట్ల దరఖాస్తుల గడువు

ఆర్యా,

ఆంధ్ర మెడికల్ కాలేజీలలో దరఖాస్తులు వారా ఉత్తీర్ణులైనవారికి సూచనప్రకటనకు అనుమతిస్తూ గవర్నమెంటువారు ఉత్తర్వులు యివ్వడం ముదావహము కాని యిదివరలో ఇట్టి అవకాశములేదని నిరాశచెందియున్న విద్యార్థులకు దరఖాస్తులు సూచనలు తెప్పించుకొనలేదు 14-7-61 వరకు యిచ్చియున్నగడువు పొడిగించలేదు

ఆ గడువులోపల దరఖాస్తులు తెప్పించుకొని, లెక్కలేనన్ని సర్టిఫికెట్లు తెప్పించుకొని, సకాలములో దరఖాస్తులుపంపుకొందుమని అట్టిపాటి నిరాశ చెంది భయపడుచున్నారు కావున ఈ అవకాశమును అందరు వినియోగించుకొనుటకుగాను ప్రభుత్వము వారు దరఖాస్తుల గడువు జూలై నెలాఖరు వరకైనా పొడిగించవలసిందని ఆశించుచున్నాను ఇట్లు

ఘంటా సీతారామయ్య, గుంటూరు

లేఖాంశాలు

1962 స్కూలు ఫైనల్ ఇంగ్లీషు పాఠ్యగ్రంథము వెల రెండురూపాయలు ఈ వెలకంటె ఎక్కువ చెల్లింపవద్దు అని ఆ పుస్తకం ముఖపత్రంమీద ముద్రింపబడి యున్నది కాని పుస్తక విక్రేతలు రు 2-50 లకు అమ్ముచున్నారు ఈ విషయాన్ని ప్రభుత్వం వారు గమనించి సరైన వెలకు విక్రయించు ఏర్పాటు చేయాలని కోరుతూ పామర్రునుండి శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావుగారు వ్రాస్తున్నారు

కడపజిల్లా పోరుమామిళ్ళ చుట్టూరల రోడ్లు గుంటలుపడి మిక్కిలి అధ్వాన్నంగా వున్నవనీ, కాటి ప్రయాణానుకూలంగా మరమ్మతు చేయించాలని కోరుతూ పోరుమామిళ్ళ బ్లాకు కమ్యూనిస్టుసమితి కార్యదర్శి సభ్యుడు శ్రీ కట్టమూరి కృష్ణమూర్తిగారు వ్రాస్తున్నారు ఇదివరకు నిద్దలూరులో ఉదయం, సాయంత్రం రైళ్ళుఅందించుచున్న బస్సురూటును తిరిగి పునరుద్ధరించాలని కూడా జిల్లా అధికారులను కోరారు

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, జూలై 9

తాడేపల్లిగూడెం పాలు, మెరుగు వర్తకుల సంఘకార్యకర్త మెన్న శ్రీ వున్నట్లు అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది శ్రీ పైబోయిన కూనురంతరావుగారు సభను ప్రారంభించారు

సభలు - సమావేశాలు

రేపల్లె టౌను బ్లాకు కమ్యూనిస్టు సమితి సమావేశం జూలై 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రేపల్లెలో జరుగుతుంది

* * *

నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం సమావేశం జూలై 15 వ తేదీ ఉదయం 9 గంటలకు నూజివీడులో జరుగుతుంది

* * *

శ్రీకాకుళంజిల్లా యువజన సంఘం కార్యవర్గ విస్తృత సమావేశం జూలై 16 వ తేదీన ఉదయం 10 గంటలకు ఆమదాలవలసలో జరుగుతుంది.

* * *

కాకినాడ బ్లాకు కమ్యూనిస్టు సమితి పార్టీ రాజకీయ పాఠశాల జూలై 15, 16, 17 తేదీలలో తుళ్ళూరులో జరుగుతుంది 15 వ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది

"అనంతరామకృష్ణన్ సంఘ సిఫారసులు సహాయకరం కావు"

ఆర్.టి.సి. యూనియన్ కార్యదర్శి నివేదిక

(పై వార్త తరువాయి)

బజారు ధరలు

విజయవాడ, జూలై 12

(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం		
మేలిమి పాట్లా	141	8 0
తూక	148	0 0
నగరము	96	4 0
కంటి: 100 తులములు	282	8 0
1 తులము	2	6 0
ధాన్యం (కొత్తవి)		
24 కెంపిరు	88	0 0
కంకసన్నాలు	81	0 0
అమ్మకాలు	28	4 0
తుమ్మలు	,,	
బియ్యం (కొత్తవి)		
24 కెంపిరు	78/- 79	0 0
కంకసన్నాలు	70	0 0
అమ్మకాలు	64 0 0	66 0 0
తుమ్మలు	,,	
అపరాలు		
మినుములు (100 కే)	51	0 0
కందులు (100 కే)	84/- 85	0 0
పల్లి పెసలు [తూగాలి]	46	0 0
పచ్చి పెసలు 250	48	0 0
పెసరపప్పు (బంగాళీ)	93	40/8 41/4
మినపగుళ్ళు (401)	84/-	85/-
ఉలవలు (100 కే)	57/-	40 0 0
ఆముదాలు (75 కే)	54	0 0
సంకనార (ఉయ్యూరు)	115	0 0
కొబ్బరికాయలు 1½ కు	42	0 0
వెల్లుల్లి 10 కే	6-4-0	6 12 0
చెల్లం 11 20 కే	6 8 0	5 12 0
మిర్చి 10 కే (కొత్త)	16/-	20 0 0
నీరుల్లి ,,	2 4 0	2 6 0
చింతపండు (108)	6 12 0	19 8 0
నువ్వులగింజ ,, మ	80	0 0
వేరుశనగపప్పు, జగ్గయ్యపేట	91	0 0
,, కోడాడ	81	0 0
వేరుశనగపప్పు తూమునందు	26 12 0	
నేతి 160 తూములు	26 14 0	
కొబ్బరినూనెలు 1000	210/-	220/-
నంచలు 100	151	0 0
మిరా పొగాకు (జూలై)	140	0 0
తవుడు 2 వ పట్టు	14	0 0
తవుడు 3 పట్టు	16	0 0

కొత్తపల్లి గూడూరు బ్లాకులో బంజరు రక్షణ కమిటీలు

నెల్లూరు, జూలై 10

నెల్లూరు తాలూకా తోటపల్లి గూడూరు బ్లాకులోని గ్రామాలలో బంజరుసాగుదార్ల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి ఏ పద్మనాభయ్య, ఇతర కార్

పనులు జరగకుండా సమావేశాలవాయిదా

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్షం అనుసరిస్తున్న విపరీత ధోరణి

రాజమండ్రి, జూలై 11

సమావేశాలలో ఆయా పనులు జరిపించడానికి కృషి చేయుటం పోయి, నిష్కారణంగా సమావేశాలను వాయిదా వేయిస్తున్న విపరీతధోరణిని రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్‌లోని ప్రతిపక్షం అనుసరిస్తున్నది ఎజండా తీర్మానంగా వున్నా కూడా అల్పమైన సాకులను చూపెట్టి ఈ విధంగా వారు ప్రవర్తించటంతో పనులు వాయిదా పడుతున్నాయి

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలు సమావేశం ఏప్రిల్ తేదీన వైస్ చైర్మన్ శ్రీ నిడదవోలు నరసింహంగారి అధ్యక్షతను జరిగింది ఈ సమావేశానికి 31 కౌంసిలుగల ఎజెండాపుంది ఉన్నత పాఠశాలల పిల్లలకు వైద్యపరీక్ష, పబ్లిక్ హెల్త్‌కు సంబంధించిన 1961-62, కు కొన్నపలసిన పాదుత్రి, గత బాల్బుమూసాలుగా వాయిదాపేస్తున్న వివిధ వార్డులకు చెందిన విద్యుద్దీపాలు, గోదావరి స్టీమర్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణము, వర్షాశాలంలో వివిధ వార్డులలో చేయవలసిన పనులు మొదలైన ఎజండా ముఖ్యాంశాలు

ఎజెండాలోకి కొన్ని కౌంసిలు తేబడలేనని, కాబట్టి ఇర్చించకుండా మీటింగును వాయిదా వేయాలని ప్రతిపక్షం కోరింది దానిపై శ్రీ బాలాజీదాసు, శ్రీ ఏభూరు సూర్యారావు గార్లు ప్రధానమైన సమస్యలు చర్చించదలచి యుండగా, సమావేశం వాయిదాను కోరరాదన్నారు ఈ వాగ్వివాదాల మధ్య వాయిదా వేయాలనే తీర్మానం 14-9 ఓట్లలో నెగ్గింది మీటింగు వాయిదా వేయబడింది

పౌరసమితి కార్యదర్శి ప్రకటన

ఈ అసంబద్ధధోరణిని విమర్శిస్తూ అధికారంలోవున్న పౌరసమితి కార్యదర్శి, ఉపాధ్యక్షులూ అయిన శ్రీ జి ఎస్ బాలాజీదాసుగారు క్రింది ప్రకటన చేశారు

"వాయిదా తీర్మానం కేవలం దురుద్దేశంతో పెట్టబడింది ఎజండాలోకి కొన్ని అంశాలు తేబడలేదనే సాకు మాత్రమే తీర్మానం ప్రవేశపెట్టిన సభ్యులు ఏ అంశములు తేబడలేదో వివరించలేకపోయారు కందాపాటిన అంశాలు ఎజండాలో పెట్టుకోవడం జరగం పూర్తి అయ్యేటప్పటికి, ఓటికి తేకపోవడం మామూలుగా జరుగుతూవున్నది

తతిమ్మా అంశాలకు వారంరోజులలో మీటింగ్ పేస్తామని, వైస్ చైర్మన్, కమిషనర్‌లు అంటున్నా ముందిగా తమప్రతిపాదనకు పట్టుబట్టటం హాస్యాస్పదం

కౌన్సిలు, ఆఫీసు కలసి ప్రజాసరా అను దృష్టిలో పెట్టుకొని పనిచేస్తేనే పరిపాలన సక్రమంగా సాగుతుంది

గత నాల్గు మాసాలుగా ప్రతిపక్షం తనకు మధ్యంతరంగా వచ్చిన కలసూరగంప మెజారిటీని ఆధారం చేసికొని, పొక్కిళ్లనిర్ణయాలు చేయడం, అత్యవసర పనులకు ఆటంకాలు కల్పిస్తున్నది తన పొక్కిళ్లకై ఖరిని బలపరచలేదని ఆఫీసర్లపై మంత్రులకు రిపోర్టుచేయడం, చీటికీ మాటికీ పౌరసమితిపై రిపోర్టు లివ్వడం, విచారణ తతంగం నడపడం, బుద్ధిపూర్వకంగా ప్రతిబంధకాలు కల్పించి, పౌరసమితి పరిపాలలో ప్రజలకు ఏమీ మేలు జరగకేదని అసంతృప్తి కల్గించటం మొదలైనవన్నీ ప్లానుప్రకారం చేస్తున్నది

స్వార్థ ప్రయోజనాలకు పాగే యీ ప్రయత్నాలకు ప్రభుత్వం దోహదమివ్వకూడదు విరసలంచించే ప్రజా వ్యతిరేక చర్యలను పట్టణ ప్రజలు ఖండిస్తారని ఆశిస్తున్నాను (వి వి)

ఏలూరులో మొదటి ఫారంసీట్లు మున్సిపల్ అధికారుల ఏర్పాట్లు

ఏలూరు, జూలై 10

ఏలూరులోవున్న 67 ప్రాథమిక పాఠశాలల్లో అయిదవతరగతి ప్యాసైన విద్యార్థులకు సెకండరీ స్కూళ్ళలో ఫస్టు ఫారం సీట్లు లభించక చాలమంది యిబ్బంది పడుచున్నారు

ఈ యిబ్బందిని తీర్చటానికై గాంధీనగరు, పడమరవీధి, లక్ష్మీవారపేటలలోవున్న మునిసిపల్ హైస్కూలు ఎలిమెంటరీ సూళ్ళను మాధ్యమిక పాఠశాలలుగా మార్చుటకు తీర్మానించి వాటిని ఏర్పాటుచేయుటకు మునిసిపల్ కౌన్సిలు చర్యలు తీసుకుంటూంది (వి వి)

నూరత్‌లో గాలివానవల్ల మూడు ఇండ్లు కూలిపోయాయి

* * *

బీహార్‌లో మాంఘీర్ జిల్లాలో కలవాల్లు 87 మంది చనిపోయారు

హోటల్ కార్మిక వివాదాలపై రాజీ సంఘం ఏర్పాటు

డా॥ రాజబహదూర్‌గౌడ్ సూచన

హైద్రాబాద్, జూలై 10

హోటల్ యజమానులకు కార్మికులకు మధ్య ఉత్పన్నమయ్యే వివాదాల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక కేంద్ర రాజీ సంఘాన్ని నియమించాలని హైద్రాబాద్ హోటల్ కాంగార్ యూనియన్ అధ్యక్షుడు డా॥ రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడనూచించారు

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాల హోటల్ కార్మికుల సంఘాల విలీకరణ నిన్న హైద్రాబాద్‌లో జరిగింది ఆ మహాసభలో డా॥ గౌడ్ అధ్యక్షోపన్యాసమిస్తూ యీ రెండు సంఘాలను కలిపినందుకు కార్మికులను అభినందించి, యీ చర్య వారి సంఘటిత శక్తిని పెంపొందించడంలో చాలా తోడ్పడగలదని చెప్పారు

హోటళ్ళవిషయంలో జరుగుతున్న అక్రమాస్తాల పట్టాన్ని పరిగా అరికట్టడానికి ప్రభుత్వాన్ని శ్రీ గౌడ్ విమర్శించారు దానిని ఇప్పటికైనా సక్రమంగా అమలు జరిపేందుకు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలన్నారు

కనీసవేతనాల చట్టాన్ని హోటల్ కార్మికులకు వర్తింపజేస్తూ పనిప్రభుత్వం నిర్వహించినందున హోటల్ యజమానులు కొందరు పనివారిని తొలగించే ప్రమాదమున్నదని, అందువేత కార్మికశాఖ జరింత అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు

ఒక వేతనసంఘాన్ని నియమించి, హోటల్ కార్మికుల వేతనాలు, పని పరిస్థితులకు సంబంధించిన ఒక ప్రత్యేక చట్టాన్ని చేయాలన్నారు

హోటల్ పరిస్థితులను మెరుగుపరచడానికి ఒక స్థాయీసంఘాన్ని నియమించాలని సూచించారు

అంతకుపూర్వం యీ మహాసభలో కార్మికమంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి ప్రారంభోపన్యాసమిస్తూ, కనీస వేతన చట్టమే కనుకలో గనివారిలో గా కార్మికులు భావించరాదనీ, హోటళ్లలో పని పరిస్థితులను కార్మికులు కూడా అధ్యయనంచేసి ప్రభుత్వానికి తమ నిజాయితీక సమర్పించాలనీ కోరారు

యూనియన్ కార్యదర్శి శ్రీ సలాం సమాహితీ యీ క్రింది కోర్కెలను వెల్లడించారు (1) కొత్త దుకాణాల చట్టం తయారుచేయడం, (2) దుకాణాలచట్టాన్ని అందరికీ వర్తింపజేయడం, (3) వివిధ తరగతులవారికి కనీస వేతనాల నిర్ణయం, (4) ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని అమలు పరచడం, (5) ఎంప్లాయీస్ స్టేటు ఇన్‌స్యూరెన్స్‌స్కీము విస్తరింపజేయడం, (6) హోటల్ కార్మికులకు కర్చీఫు ఇవ్వడంతో సం ఒక బోధనాలయాన్ని స్థాపించడం, (7) సహకార ప్రాతిపదికపై హోటళ్లు, రెస్టారెంట్‌లు, కాఫేలు మున్నగు వాటిని ప్రోత్సహించడం

శ్రీయుతులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, కె ఎల్ మహేంద్ర, జి రామచందర్, ఎస్ సాంబమూర్తి, మున్నగు వారు ప్రసంగించారు శ్రీ టి పి ఆర్ కృష్ణస్ కాయర్ అభికందనాలతో సభ ముగిసింది

ప్రింటోగ్రామ్ సర్వీసు

మద్రాసులోడి సెంబరునుండి ప్రారంభం

మద్రాసు, జూలై 10

ఈ నెలాఖరు డిసెంబరునుండి మద్రాసు నగరంలో ప్రింటోగ్రామ్ సర్వీసును ప్రవేశపెడతారు

మొదట్లో ఇరవై, పాతికమంది చందాదార్లతో ఈ సర్వీసు ప్రారంభమవుతుంది

ఈ విషయాన్ని మద్రాసు పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎల్ కె నారాయణస్వామి పత్రికలవారితో మాట్లాడుతూ, యిందుకోసం తంతి తపాలా శాఖవారు 20, 25 టెలిప్రింటర్లను సరఫరా చేయగలరన్నారు మద్రాసులోని హిందూస్తాన్ టెలిప్రింటర్ ఫ్యాక్టరీ యింకా ఎక్కువ టెలిప్రింటర్లను సరఫరా చేయడంతో సర్వీసు విస్తృతపరచబడుతూం దన్నారు

ఈ ప్రింటోగ్రామ్ సర్వీసు వలన చందాదార్లకు తమకు వచ్చే టెలిగ్రాములను సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకుండే నేరుగా తమ టెలిప్రింటర్ల ద్వారా తెప్పించుకోడానికి వీలవుతుంది దీని వలన ఆలస్యం తగ్గుతుంది ఇతర ఆసౌకర్యాలు కూడా తగ్గుతాయి

విజయవాడ విశేషాలు

మునిసిపాలిటీ అప్పీలు త్రోసివేత

విజయవాడ, జూలై 12

విజయవాడ మునిసిపాలిటీ పెంచిన విధంగా పన్నులు వసూలు చేయరాదని నిలిపివేస్తూ క్రిందికోర్టు ఇచ్చిన తీర్పుపై మునిసిపాలిటీ చేసుకున్న అప్పీలు అడిషనల్ ఫస్టుక్లాసు సబార్డినేట్ జడ్జి శ్రీ యస్ సత్యనారాయణమూర్తిగారు నిన్న త్రోసివేశారు

ఇదివరలో మునిసిపల్ కౌన్సిల్ ఉండగా, ఇండ్లపన్నుల విషయంలో వచ్చిన అప్పీళ్ళను విచారించి కొన్నింటికి తగ్గించింది కౌన్సిల్‌ను రద్దుచేసి ప్రత్యేకాధికారిని నియమించిన తరువాత, లోగడ కౌన్సిల్ పెంచిన శాతం కంటె పన్నులు తగ్గించిన ఇండ్లపన్నులను తిరిగి పెంచుతూ ప్రత్యేకాధికారి నోటీసులు జారీచేశారు

దీనిపై కొత్త రూలు 4 వ షెడ్యూలు ప్రకారం మునిసిపాలిటీకి అధికారం లేదనీ, పన్నులను పెంచటం అన్యాయమనీ పన్ను చెల్లింపుదార్ల సంఘం తరపున 8 మంది వ్యక్తులు దావా వేశారు దీనిపై క్రిందికోర్టు విచారించి, పన్నులు పెంచే అధికారంలేదని తీర్పునిచ్చింది

దీనిపై మునిసిపాలిటీ అప్పీలుచేసింది విచారణానంతరం సబార్డినేట్ జడ్జి, అప్పీలును త్రోసివేశారు

స్వంత విద్యుత్‌స్తంభంనుండి ఇతరులకు విద్యుచ్ఛక్తినిస్తే మున్సిపాలిటీ పరిహారం

విజయవాడ, జూలై 12

స్వంత ఖర్చులతో వేయించుకొన్న విద్యుచ్ఛక్తి స్తంభాన్నుండి, మునిసిపాలిటీ మరొకరికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినట్లయితే, స్తంభం వేయించడానికి అయిన ఖర్చులలో రు 50 లు స్వంతదారుకు మునిసిపాలిటీ చెల్లించాలని ప్రిన్సిపల్ జిల్లాజడ్జి శ్రీ సుబహ్మణ్యం అయ్యంగార్లు నిర్ణయించారు

శ్రీ పానాకారాయణగారు, తన స్వంత ఖర్చులతో వేయించుకొన్న విద్యుచ్ఛక్తి స్తంభాన్నుండి, మునిసిపాలిటీవారు మరొకరికి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు కాబట్టి, ఖర్చులకింద రు 50 లు యిప్పించాలని దావా వేశారు

ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ తగు తీర్పు నిస్తూ ఈ రు 50 లకు బదులు కూడా చెల్లించాలన్నారు

పాలసరఫరా వర్తక సంఘ నూతనకార్యవర్గం

విజయవాడ, జూలై 11

శ్రీ ఉప్పలపాటి సూర్యనారాయణగారి అధ్యక్షతన యీ నెల అయిదవ తేదీన ఆంధ్రప్రదేశ్ పాలసరఫరా వర్తకసంఘ కౌన్సిల్ సమావేశమై ఈ క్రింది నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ అట్లూరి నాగయ్య, ఉపాధ్యక్షులు శ్రీ బయ్యా సత్యం, ప్రధానకార్యదర్శి శ్రీ వేతపూడి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ యం తులసి యస్ వెంకట్రావు, మూని వెంకటరామయ్య, కోశాధికారి శ్రీ చాబరాల పూర్ణచంద్రరావు

ప్రదేశ్ ఆదిశైవసంఘం

విజయవాడ, జూలై 11

"ఆదిశైవులు లోగడ సంఘటితమవుతున్న రాజీలు అంతరతరకు విరోధించక, విచారించనవి అమలుపర్చక, కట్టితరములు, జీతములు సంవత్సరములతరబడి ఇవ్వకపోవుటచే చాలా దుబ్బందులు పడవలసివస్తున్నది ప్రభుత్వవారు యీ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కోరుతూ శ్రీ ఎస్ వేరయ్యశాస్త్రిగారి అధ్యక్షతన మొన్న ఇచ్చట ఆంధ్రప్రదేశ్ ఆదిశైవ సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు

మూతపడగా జిల్లాలలో సరఫరాలను స్థాపించుటకు, సంఘములోని సభ్యులను పరిష్కరించుటకు శ్రీయుతులు నాకలింగం వెంకటేశ్వరశాస్త్రి, యస్ వేరయ్యశాస్త్రి, రుద్రపాక సుబ్బారావు, బాదంపూడి పురుషోత్తమరావు, పశుమర్తి సూర్యప్రకాశరావు గార్లతో ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ మరొక తీర్మానం చేశారు

కార్యదర్శి శ్రీ ఆర్ సుబ్బారావు గారు వందనసమర్పణ చేశారు

శ్రీ ఏదునర్సయ్య మృతి

జనగాము, జూలై 6

జనగాము జిల్లాకు చెందిన గ్రామ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు, గ్రామ పంచాయతీ బోర్డు సభ్యుడు శ్రీ ఏదునర్సయ్యగారు మొన్న కాలధర్మం చెందారు వీరు సైద్ధాంతికశక్తి పోరాట కాలమంచి ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు ముఖ్యంగా వ్యవసాయ కూలీ ఉద్యమములో ప్రముఖ పాత్ర నిర్వహించారు

1951 ఒప్పందాన్ని తిరగదోడరాదు

నంద్యాల సభ విజ్ఞప్తి

నంద్యాల, జూలై 10

కృష్ణా,గోదావరి నదీజలాల పంపిణీపై 1951 లో జరిగిన ఒప్పందాన్ని తిరగదోడడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఈనెల 8వ తేదీన ఇక్కడ జరిగిన బహిరంగసభ ఖండించింది సభకు జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీ ఎం వి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు

అఖిలపక్ష సభ్యులు శ్రీయుతులు తెన్నేటివిశ్వనాథం, బావిలాల గోపాలకృష్ణయ్య, పై వి కృష్ణారావు, మల్లెల శ్రీరామమూర్తి ప్రకాశచంద్రతపస్వి, భవానీ ప్రసాద్ సభలో మాట్లాడారు

గోదావరి, కృష్ణా నదుల నీటి పంపిణీపై 1951లో జరిగిన ఒప్పందాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ధృవీకరించాయనీ, ప్రణాళికా సంఘం కూడ ఆమోదించినదనీ, ఆంధ్ర ప్రభుత్వ నిరసనను లక్ష్యపెట్టకుండా ఒప్పందాన్ని తిరగతోడే ప్రయత్నాలు జరపడంఖండనార్హమనీ తీర్మానించారు

ఆంధ్ర ప్రభుత్వాన్ని సంప్రతించకుండా గుల్జారీలాల్ కమిషన్‌ను నియమించడాన్ని, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపివేయమని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడాన్ని సభవారు తీర్మానంలో కన్నెత్తించారు

శ్రీ శైలం, పోచంపాడు ప్రాజెక్టులకు రక్షణం సాంకేతిక ఆమోదాన్ని కేంద్రప్రభుత్వం తెలపాలనీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదంకోసం నిరీక్షించకుండా ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆంధ్రప్రభుత్వం తొలగించాలనీ విజ్ఞప్తి చేశారు

అంతకుముందు శ్రీ విశ్వనాథం ప్రభృతులకు అఖిలపక్ష స్వాగత సంఘం తరపున శ్రీయుతులు తుగదాల రామచంద్రరావు, కె పుల్లారెడ్డి, రాంగోపాలరెడ్డి, గడ్డం సుబ్రహ్మణ్యం తదితరులు స్వాగతం చెప్పారు

భాషాప్రవీణ, తెలుగు ఎం.ఏ.కు వ్యత్యాసం చూపరాదు

ఓరియంటల్ కాలేజీలో శ్రీ తెన్నేటి ప్రసంగం

విజయవాడ, జూలై 10

ఆంధ్రాభాషకు సంబంధించినంతవరకు "తెలుగు ఎం ఎ"కు "భాషాప్రవీణ" చదివిన చదువుకు వ్యత్యాసాలు లేనట్లుగా కళాశాలల్లో చెబుతూనే జీతంలో ఎందుకు వ్యత్యాసంపుంజాలలో బోధపడటం లేదు ఇలా వ్యత్యాసం చూపించటం మనకు ఇంకా ఆంగ్ల భావమీద వ్యామోహం పోలేదనడానికి నిదర్శనమే అని శ్రీ తెన్నేటి విశ్వనాథరావుగారు నేడు స్థానికమున్సిపల్ ఓరియంటల్ కళాశాలలో ఏర్పాటు కాబడిన సాహిత్య సభలో అన్నారు

సభకు శ్రీ చిరుపల్లు మార్కండేయశాస్త్రిగారు అధ్యక్షత వహించారు వారు తమ ప్రసంగంలో ప్రభుత్వం ఈ సంస్థలకు ఎలా సహకారం చేస్తోందో వివరించారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆర్ సోమయాజులుగారు విజయవాడ మునిసిపాలిటీవారు, ప్రభుత్వమువారు తమకు ఎట్టి ఆదరా ఇచ్చిందీ వివరించి, ఈ కళాశాల దినదిన ప్రవర్ధమానంగా నడుస్తున్నదని చెప్పారు

శ్రీ తెన్నేటి ఇంకా ఇల్లూరు అన్నారు కళాశాలలో చదివిన విద్యార్థులు హైస్కూళ్ళలో రిటైరైనవారు సేవలు ప్రారంభం 90 తో ప్రారంభిస్తారు ఆ గ్లకళాశాలలో ఏ నూరుతోనో ప్రారంభిస్తారు కళాశాలలో అధ్యాపకులు మాత్రం 75-/ తోనే ప్రారంభిస్తారు ఇది ప్రభుత్వం దృష్టికి వెళ్లలేదో, వెళ్లినా వారు కళాపోషణం చేస్తున్నారో తెలియదు కాని యీ వ్యత్యాసము చూపడం న్యాయంకాదు ఈ నాడు తెలుగు పండితులు భారత అమితంగా ఉంది ప్రాథమిక పాఠశాలల్లో కూడా తెలుగు పండితులే నియమించవలె నంటున్నారు అనగా ఇక్కడ తయారయినవారు ప్రాథమిక పాఠశాలలుండి ఏ క్లాసులకు పాఠంచెప్పే యోగ్యత గడించుకుంటూన్న ఇంత దీమాండు ఈ పండితులకుండి, ఎడ్మిషన్ పరీక్ష పాసయిన వాళ్ళనీ,బ్రిటిషు రీక్లిసవాళ్ళనీ,జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీ స్కూళ్ళలో ఆపద్ధర్మంక్రింద నియమాలాటూవుంటే, ఈ కళాశాలలో విద్యార్థులనెలా ఆకర్షించాలో ప్రభుత్వం ఆలోచించుకోవడం కోచనీయం ఇంగ్లీషులో సంస్కృతం ఎం ఎ చేసారు ప్రాసిన ఎం ఎ తోపాటు, సంస్కృతంలో "విద్యాప్రవీణ" ప్యాసయినవారికి సమానంగా ఎందుకు జీతం ఇవ్వకూడదు ?

కళాశాలలో పనిచేసేవారు పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారి అభివందనములతో సభముగిసింది

నాపడాలో వాషింగ్ సోడా ఫ్యాక్టరీ

సోంపేట, జూలై 10

నాపడా ఉప్పుకార్మికుల నిరుద్యోగ నివారణకు అక్కడ ఒక వాషింగ్ సోడా ఫ్యాక్టరీని స్థాపించాలని కోరుతూ శ్రీ గిరిశెట్టి జగన్నాథరావు గారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారికి ఒక మెమొరాండం సమర్పించారు

అనంతపురం పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కేసు

అనంతపురం, జూలై 10

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో స్పెషల్ ఓవర్‌సీర్‌గా పని చేస్తున్న బి నరసింహరెడ్డి అనేవారు,తనను అనంతపురం టౌన్ 2 టౌను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ రంగప్ప స్టేషన్‌కు పిలిపించి వలంటీర్ ఎజెంటు తిట్టి,అసభ్యంగా ప్రవర్తించి తనను అవమానం చేశారని అనంతపురం జుడీషియల్ మేజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు దాఖలు చేసుకొన్నారు

నాలుగు మాసాల జీతంరాని మత్స్యశాఖోద్యోగులు

నెల్లూరు, జూలై 10

నెల్లూరు జిలిజన్ మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు ఆఫీసు సిబ్బందికి ఏప్రిల్ నుంచి జీతాలు రావటంలేదు ఇంతవరకు జి వో లు రావందువలన స్టాఫ్ చాలా యిబ్బందులకు లోనవుతున్నది

ఈ విషయం గురించి వ్యవసాయశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ యింతవరకూ ఎలాంటి ఫలితం కన్పించలేదని తెలుస్తూంది ముఖ్యమంత్రి అయినా యీ విషయంలో జోక్యం కల్పించుకొని త్వరగా జి వో వచ్చేలాగా చూడాలని ఈ ఉద్యోగులు కోరుకున్నారు (వి వి)

కమ్యూనిస్టు పార్టీనుండి వనుం అప్పారావు తొలగింపు

రామచంద్రపురం, జూలై, 8

తూర్పుగోదావరిజిల్లా ద్రాక్షారామంలో శ్రీ వనుం అప్పారావుగారిని కమ్యూనిస్టు పార్టీనుండి తొలగిస్తూ ఇటీవల రామచంద్రపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ తీర్మానించిందని కార్యదర్శి శ్రీ యిళ్ళ చంద్రమ్నగారు తెలుపుతున్నారు

జూన్ 26 వ తేదీన జరిగిన ద్రాక్షారామం మున్సిపల్ ఎన్నికలలో 18 వ వార్డునుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా నిలబడిన శ్రీ వనుం అప్పారావు,చైర్మన్ ఎన్నిక గురించి స్వతంత్రుల గ్రూపు నాయకుడు డాక్టరు కె వి వెంకటసుబ్బారావుగారితో పార్టీ చేసుకున్న ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించారు పైగా, వ్యతిరేకుల అధీనంలో లొంగుబాటుదారుగా మారారు

పరుచూరు నాన్-బ్లాక్ కమ్యూనిస్టు సమావేశం

పరుచూరు, జూలై 10

గుంటూరు జిల్లా పరుచూరు నాన్-బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం శ్రీ ఉప్పుటూరి అంజనేయులుగారి అధ్యక్షతను జూలై 3 న పరుచూరులో జరిగింది సమావేశానికి 50 మంది హాజరయ్యారు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ లావుపాల గంగాధరరావుగారు ఇటీవల విజయవాడలో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టుపార్టీపై నివేదిక నిచ్చారు

బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం రామారావుగారు ఇటీవలి కాలంలో పార్టీ హరించిన ముఖ్యమైన పార్టీనిధి కార్యక్రమం, పార్టీల్ల జీతాల పెంపుదలపై వివిధ కేంద్రాలలో సాగిన కృషి వివరించారు

అదేరోజు సాయంత్రం బ్లాకు సమితి, గ్రామ కమిటీల విస్తృత సమావేశం జరిగింది సమావేశంలో వివిధ గ్రామాల కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఐక్యత విషయంలో, ఇండ్లస్థలాల విషయంలో పేదలు అనుభవించుతున్న కష్ట - నష్టములను వివరించారు

పేదలు సాగుచేసుకొంటున్న భూమిపట్టా - ఇండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం అనుసరించుతున్న విధానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం నడపాలనీ, అందుకు తమసంసిద్ధతను వెల్లడించుతూ ఆయా గ్రామాల ప్రతినిధులు - బాధ్యులు బాధ్యతలు స్వీకరించారు

ముష్టికొండలో వనమహోత్సవం

మచ్చిలీపట్నం, జూలై 8

కొత్తపూడెం కాలనీ మచ్చిలీపట్నంలో అశ్వారావుపేట బి డి ఓ శ్రీ జగన్నాథరావుగారు మొన్న వనమహోత్సవాన్ని ప్రారంభించారు ఇందులో ఎ యి ఓ శ్రీ మల్లికార్జునరావు, పంచాయతీ అధ్యక్షులు శ్రీ రావి వీరవెంకయ్యగార్లు,తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

రెండు రాష్ట్ర చేనేత సొసైటీల విలీనీకరణ

లోపాల విచారణ నెపంతో వాయిదా వేయరాదని ప్రదేశ్ చేనేత సంఘం డిమాండ్

ఏలూరు, జూలై 11

విజయవాడలోని ఆంధ్రదేశ్ చేనేత సహకార సంఘాన్ని, హైద్రాబాద్‌లోని హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాన్ని తక్షణమే విలీనం చేయాలనీ, ఈ సంఘాలలో జరిగిన లోపాల విచారణ విలీనీకరణకు అడ్డు రాకూడదనీ ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం నేడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

ప్రదేశ్ చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ మెట్ల వీరయ్య, కార్యదర్శి శ్రీ కిడుపు రామలింగారావు జారీ చేసిన ప్రకటనలో యిలావుంది

"ఆంధ్రప్రదేశ్‌లోని రెండు రాష్ట్ర చేనేత సహకార సంఘాల విలీనీకరణ విషయంలో గత రెండుమాసములనుండీ చర్చలు జరుగుతున్నాయి వాటి అధికారంలో వున్నవారు ఒకరిపై మరొకరు బహిరంగంగా దుమ్మెత్తి పోసుకొనే స్థాయికి చేరుకున్నారు

వాస్తవానికి రెండుసొసైటీలలోనూ లోపాలున్నాయనేది జగమెరిగిన సత్యం ఈ లోపాలనుమార్చి ఎత్తివేయాలంగానో రాష్ట్రంలో బాధ్యతగల ప్రాథమిక చేనేతసహకార సంఘాలూ, చేనేత సంఘాలూ ఆందోళన చేస్తూనే వున్నాయి ఈవాదు పోటీలో అసత్యత, అవినీతి, పాక్షికదృష్టి చురుకు స్థాయి సందుకొన్నారు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్నది ఎరిపాలవారితో రాష్ట్రమంతా ఒకటైపోయింది ఇట్టి సందర్భంలో ఎన్నడో జరిగిన కాబడలవలీయమన్న ఈ రెండు రాష్ట్ర సొసైటీలు ఇంకా వేర్వేరుగా వుండటం ప్రతివారికీ ఆశ్చర్యం కల్గిస్తుంది వీటి అధికారంలో వున్నవారు అందరూ ఒకే అధికార రాజకీయ పక్షానికి చెందివుండికూడా తటస్థమయం ఇంతకాలంగా ఎందుకు కానుకుండాలో తెలుపుడు కేవలం స్వార్థం, అధికార తృష్ణలు కాగా వీటికి మరొక్క సబబైన కారణమేదీ కనిపించదు

ఈ రోజున రెండు కేంద్ర సొసైటీలూ విలీనంకావడంపై ఒకరిపై ఒకరు ఆరోపణల రూపంలో బురదను పెడుతున్న లూపసులకు కేవలం కొద్ది మంది డైరెక్టర్లు మాత్రమే కారణమని అనకేయ ఇందుకు లోపభూయిష్టమైన సహకారసంఘాల చట్టమూ, సహకార సంఘాల రిజిస్ట్రారూ, ప్రతి సభ్యుడూ పార్టీ ప్రయోజనాల దృష్ట్యా, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ఆలోచించే ప్రభుత్వమూ సమష్టిగా బాధ్యత వహించాల్సి వుంటుంది

ఈ రెండు సొసైటీల విలీనీకరణ సూత్రాన్ని అంగీకరిస్తూనే ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు కప్పదాట్లు చేస్తున్నది విలీనీకరణ బిల్లును శాసనసభలో ఇంతవరకూ ప్రతిపాదించనేలేదు కాగ్రెసులోని అంతర్విరోధాలు ఈ విధంగా పక్షల ప్రజలకు చెందిన అంశాలను పదేపదేవాయిదాలేయించి కల్గుటం తప్పుతున్నట్లుకాదు

ఈ మధ్య తిరిగి విలీనీకరణవిషయం పైకి రాగానే ఈ రెండు సొసైటీల పాలక వర్గాలు "త్వదేకుంఠ" అంటే "త్వదేకుంఠ" అనేవరకూ వచ్చాయి ఈ విధంగా వారు చేసిన ఉద్యమాన్ని నలుగురిలో నవ్వులపాలు చేశారు

అందువల్ల లోపాల విచారణ అనే నెపంతో నేటి విలీనీకరణకు మరల వాయిదా పడేప్రమాదంవూరించింది

ఇప్పుడీ సొసైటీల లోపాలవిచారణ పాటుతో అటువంటి ప్రమాదము కన్పిస్తున్నది ఇది ఎంతమాత్రము సమర్థనీయము కాదు మొత్తం చేనేత పారిశ్రామికుల ప్రయోజనాలకాపాడబడడంకోసం, సహకారాధ్యమం ద్వారా చేనేతవారికి సాయపడడం నిమిత్తం, సోదరులైన ఆంధ్ర - తెలంగాణా చేనేత పారిశ్రామికులమధ్య సౌహార్దతను పెంపొందించడంకోసం, తక్షణం విలీనం జరగడం అవసరం కావున ఏ రాజకీయాభిప్రాయాలు కల్గినా,చేనేతవారంతా అనుకూల విషయం కాయిదా పడకుండా చూడాల్సివుంది.

విలీనీకరణ విచారణకుగానీ విచారణ విలీనీకరణకు గానీ అడ్డు, రాకూడదు విచారణకేవలం 88 వ సెక్షన్ ఎంక్వయిరీ లాంటి లాంఛనప్రాయమైన తతంగం కారాదు కొద్దిమంది వ్యక్తులపై పగసాధించాలనే స్వప్రయోజనాలు లోపాలను సరిచేసుకుంటూ, లోపభూయిష్టమైన వ్యక్తులనుండీ సొసైటీలనురక్షించేదిగానూ, భవిష్యత్తులో సహకారోద్యమానికీ, చేనేత సహకారోద్యమానికీ తోడ్పడే విధంగానూవిచారణాంశాలను నిర్ణయించాలి

ఆంధ్రదేశంలోని చేనేత పరిశ్రమ శ్రేయస్సుదృష్ట్యా అందరూ రాజకీయ విభేదాలను పాటించక ఈ రెండు కేంద్ర చేనేత సహకార సంఘాల విలీనంకొరకు వచ్చే శాసనసభ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విలీనీకరణ బిల్లు తేవాలని తమ ఆందోళన చేయవలసినదిగాకోరుచున్నాము"

రావుసాహెబ్ ఆదుర్తి రామారావు విద్యాధర్మ సంస్థ విద్యార్థి వేతనాలు

రాజమండ్రి, జూలై 10

రావుసాహెబ్ ఆదుర్తి రామారావు విద్యాధర్మసంస్థట్రస్టీలు నిన్నటిరోజున సమావేశమై 1961-62 వ సంవత్సరానికి విద్యార్థి వేతనాలకోసం రు 5,400 లు కేటాయించారు

26 మంది కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులకూ, 18 మంది ఉన్నత పాఠశ

మాస్కోలో ఫిలిం ఉత్సవాల ప్రారంభం

51 దేశాలనుండి ప్రతినిధులు హాజరు : సోవియట్ ప్రధాని కృశ్చేవ్ సందేశం

మాస్కో, జూలై 12

మాస్కో ద్వితీయ అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలు మొన్న ఆదివారం సాయంత్రం యిక్కడ అధికారరీత్యా ప్రారంభమైనాయి

మాస్కో నగరంలో కెల్లా పెద్దదైన లెనిన్ సెంట్రల్ స్టేడియంలోని క్రీడా భవనంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను ప్రఖ్యాత సోవియట్ ఫిలిం దర్శకుడు శ్రీ సెర్జియోవ్ యూత్కెవిచ్ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రారంభోత్సవానికి సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్, తదితర ప్రభుత్వ, పార్టీ నాయకులు హాజరయ్యారు.

ఈ ఉత్సవంలో 51 దేశాలూ, మూడు అంతర్జాతీయ సంస్థలూ పాల్గొన్నాయి.

సెర్జియోవ్ యూత్కెవిచ్ ఉత్సవాలను ప్రారంభించుతూ ప్రపంచ శాంతికోసం ఫిలిం రంగంలో పనిచేసే కాలు తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చవలసి వున్నదన్నారు అందువల్లనే ఈ ఫిలిం ఉత్సవాల లక్ష్యాన్ని "మానవత్వం, శాంతి, అంతర్జాతీయ భ్రాతృత్వంకోసం" అని ఉద్దేశపూర్వకంగానే నిర్ణయించామన్నారు.

సోవియట్ సాంస్కృతికవ్యవహారాల మంత్రి శ్రీమతి యెకతెరినా ఫర్త్సేవా ఈ ఉత్సవంలో పాల్గొంటున్న వివిధ దేశాల ప్రతినిధులకు సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ తరపున, సోవియట్ ఫిలిం కళాకారుల తరపున అభినందనలను తెలుపుతూ ప్రసంగించారు

అంతర్జాతీయఫిలిం ఉత్సవాలన్నింటికంటే చాల కొనుక మాస్కో ఉత్సవాలు ప్రారంభమైనప్పటికీ, కొద్ది కాలంలోనే అంతర్జాతీయ సినిమా ప్రపంచంలో అది ఒక స్థానాన్ని సంపాదించుకోగలిగిందని ఆమె పేర్కొన్నారు

రాజకీయాలకు, కళలకు సంబంధించిన వివిధరంగాలలోగల అభిప్రాయ భేదాలు శాంతిస్థాపనకోసం, ప్రపంచ ప్రజల పాల్గొనడం ఫిలిం పరిశ్రమను వినియోగించే సందర్భంలో ఆటంకపడకూడదని ఆమె స్పష్టపరిచారు

మాస్కో ఉత్సవాలలో వివిధ దేశాల నుండి వచ్చి పాల్గొంటున్న అతిథులందరికీ సోవియట్ ప్రభుత్వం తరపున అభినందనలు తెలుపుతూ ప్రధాని కృశ్చేవ్ ఒక సందేశమిచ్చారు

సినిమాకళ ప్రభావం మానవుల హృదయాలపైనా, మనస్సులపైనా నేడు చాల హెచ్చుగావున్నదనీ, ప్రతి ఉత్తమ చిత్రమూ ప్రేక్షకుల హృదయాలను సూటిగా తాకి ఎంతో ఆనందాన్ని, ఉత్తేజాన్ని కలుగజేస్తుందని కృశ్చేవ్ అన్నారు అందువలన మానవత్వ ఉత్తమ లక్ష్యాల సాధనకు సినిమా కళను ఉపయోగించడం అవసరమన్నారు

వివిధదేశాలమధ్య స్నేహ సంబంధాలను దృఢతరం చేసి, సుస్థిర శాంతికోసం అన్నిదేశాలవారు కృషి చేసేటట్లు సినిమారంగం తోడ్పడగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

ఒక దేశం కళా సంస్కృతులను మరొక దేశంవారు తెలుసుకొనడానికీ, అంతర్జాతీయంగా సాంస్కృతిక సంబంధాలను వృద్ధి చేసుకునేందుకూ శాంతి అభ్యుదయాలకే మహదావకాశం కోసం ఫిలింరంగంలో వున్న వారంతా ఐక్యమై కృషి చేసేందుకూ మాస్కో ఫిలిం ఉత్సవాలు సహాయపడగలవని తాను ఆశించుతున్నట్లు కృశ్చేవ్ తెలియజేశారు

గ్రోమికో, ఆర్. కె. నెహ్రూ సంభాషణలు

మాస్కో, జూలై 11

భారత విదేశాంగ కార్యదర్శి ఆర్ కె నెహ్రూ నిన్న మాస్కోలో సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోతో జరిపిన సంభాషణల్లో ప్రధానంగా లావోస్ సమస్య చర్చకు వచ్చిందని తెలుస్తోంది

మంగోలియా ప్రజారిపబ్లిక్ నలభైవ జాతీయ దినోత్సవాలలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొనేందుకు ఉలాన్ బటార్ వెళ్తూ ఆర్ కె నెహ్రూ దారిలో మాస్కోలో ఆగారు ఈ సందర్భంలోనే ఆయన గ్రోమికోను కలుసుకొని సంభాషణలు జరిపారు

మాస్కోలోని దౌత్యవర్గాలవారు ఈ సంభాషణలకు ప్రాధాన్యాన్నిస్తున్నారు ఆర్ కె నెహ్రూ పెకింగ్ కూడా వెళ్ళి, చైనా ప్రభుత్వ ముఖ్యులతో సంభాషణలు జరపవచ్చునని కూడా ఈ వర్గాలవారంటున్నారు

ఉలాన్ బటార్ నుండి ఆయన పెకింగ్ వెళ్ళడం పూర్తి అధికార హోదాలో కాకుండా శాంతవరకు వ్యక్తిగతంగా ఉంటుందని ఇక్కడ అనుకుంటున్నారు పెకింగ్ నుండి ఆయన ఢిల్లీ తిరిగి వెళ్తారు

పశ్చిమజర్మనీ ప్రధాని ఇండియా రాక

నవంబరు మధ్యలో

న్యూఢిల్లీ, జూలై 12

పశ్చిమ జర్మనీ ఛాన్సిలర్ డాక్టర్ అడినోవర్ నవంబరు మధ్యలో భారత దేశానికి వస్తారని తెలుస్తోంది

చాలకాలం క్రిందట ప్రధాని నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆయన వస్తున్నారు

బ్రిటన్ ప్రతిపాదనకు ఆస్ట్రేలియా విముఖత

యూరోపియన్ కామన్ మార్కెట్టులో చేరవలదని అభ్యర్థన

కాన్‌బెర్రా, జూలై 11

కామన్వెల్త్ రాజ్యాల విభజనతో యూరప్ ఐక్యతను సాధించేందుకై యూరోపియన్ కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరవద్దని బ్రిటిషు కామన్వెల్త్ సంబంధాల మంత్రి డంకన్‌శాండిస్‌కు ఆస్ట్రేలియా నేడు తెలియజేసింది.

యూరపు ఐక్యత కొరకంటూ "స్వేచ్ఛాప్రపంచం"లో విభజన తేవద్దని కూడా బ్రిటన్‌ను ఆస్ట్రేలియా కోరింది

డంకన్‌శాండిస్, ఆస్ట్రేలియా మంత్రులమధ్య విందుకూటములపాటు ఈ అంశంపైసంభాషణలుజరిగిన అనంతరం ఇక్కడ విందులు చేసిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని ఆస్ట్రేలియా కోరింది

రాజీ సూత్రాన్ని రూపొందించడంలో ప్రతిష్టంభనను తొలగించుకొనేందుకై నేడు జరిగిన సమావేశాల అనంతరం ప్రకటన వెలువడింది.

కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరిపోతే కామన్వెల్త్ రాజ్యాలపైన దాని రాజకీయ ప్రభావం పడుతుందని ఆస్ట్రేలియా భావించుతున్నది చేరకపోవటం ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ గట్టిగా పట్టుబడుతున్నారు

మెంజీస్ పట్టువలన్ల చర్చలకై వెళ్లిన బ్రిటిషు ప్రతినిధి బర్గం అయోమయంలో పడింది

కామన్ మార్కెట్టులో చేరడాన్ని అభ్యంతర పెట్టడానికి ఆస్ట్రేలియాకు హక్కు లేకపోయినప్పటికీ దాని అర్థం అంగీకరించడమే మెంతమాత్రం కాదని కూడా ఆస్ట్రేలియా ప్రకటన స్పష్టం చేసింది

బ్రిటన్ చేరిపోతే ఆస్ట్రేలియా పరిశ్రమలకు, విశేష ఎగుమతులకు పెద్ద నష్టం ఏర్పడుతుందని ఆస్ట్రేలియా నాయకులు ఖచ్చితంగా చెప్పారు అందువల్ల కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరడం ఆస్ట్రేలియా భవిష్యత్తు ప్రయోజనాలకెంతమాత్రం అనుకూలం కాదని ఆస్ట్రేలియా మంత్రులు తెలియజేశారు

కువైత్‌నుండి ఒక బ్రిటిష్ విమాన దళం తరలింపు

కువైత్, జూలై 10

రెండు జెట్ యుద్ధ విమాన దళాలను కువైత్‌నుండి ఫర్షియా సింధు శాఖలో మరొక బ్రిటిష్ సైనిక స్థావరానికి తరలించారు

"దురాక్రమణ జరగదనే హామీ లేనిదే బ్రిటిష్ సేనలను పూర్తిగా వైదొలగనని మేము కోరము" అని కువైత్ పత్రిక ఒకటి రాసింది.

దర్శి పంచాయతీ సమితి సభ్యుని హత్య

దర్శి, జూలై, 11

నెల్లూరుజిల్లా దర్శి పంచాయతీ సమితి సభ్యుడు శ్రీ కొలగండ్ల లక్ష్మీనారాయణను యీ నెల 9వ తేదీ రాత్రి తురిచేడులో తన యింటిముందు పంచలో పండుకొని నిద్రించుచుండగా ఎవరో హత్యచేశారు.

లక్ష్మీనారాయణగారిని గుంటూరు ప్రభుత్వఆస్పత్రికిపంపగా జూలై 10న సాయంత్రం మరణించారు.

ఈ సందర్భంలో మేరువ చినపాకి రెడ్డి, ఆవుల హనిమిరెడ్డి, పెనుగొండ పుల్లారెడ్డి, మంగినపూడి పెదభాస్కరం, అతని తమ్ముడు చినభాస్కరంగారలను పోలీసులు విచారణ చేయుచున్నారు ఇంతవరకెవ్వరిని అరెస్టు చేయలేదు మేరువ పెదపాకిరెడ్డిగారు గ్రామంలో లేకుండా పరారులో వున్నట్లు తెలియుచున్నది

పొదిలి సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ మాని రత్నంనాయుడుగారు విచారణ జరిపించుచున్నారు

దర్శి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు, పంచాయతీబోర్డు ప్రెసిడెంటు మేరువ పాకిరెడ్డిగారు తనకు సుమారు ఎనిమిదేలు పాకీవుండగా కాబలి కోర్టులో లక్ష్మీనారాయణ ఆస్తి రాబట్టుకునేందుకై దావా వేశారు తా నిదివరకే పాకీచెల్లించానని అందుకు లక్ష్మీనారాయణ రశీదుకూడా ఇచ్చారని శ్రీ పాకిరెడ్డి ఇచ్చినపత్రాన్ని కోర్టువారు, త్రోసివేశారు దావా వెంటనే కొట్టివేయాలని జూనియర్ 80 సబ్‌జడ్జి ఇచ్చినారు ఆ కారణంతో పాకిరెడ్డి ఆతని మనుష్యులు యీ పని చేశారని పోలీసులకు రిపోర్టు కాబడి విచారణ జరుగుతున్నది

గ్రామాలకు రవాణా సౌకర్యాలు

శ్రీనగర్, జూలై 10

ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తగినంత ఎక్కువ రవాణా ఏర్పాట్లు చేయడానికి కృషి చేయాలని భారత రవాణాశాఖ ఉపమంత్రి రాజబహదూర్ నేడిక్కడ చెప్పారు

ఉస్మానియా సమ్మె

[1 వ పేజీ తరువాయి]

తగ్గించవలసినదిగానూ కోరుతూ విద్యార్థులు సమ్మెను ప్రారంభించారు అయితే అధికారులు ఇంతవరకూ తమ డిమాండ్లపైఖరిని విడదీయటంలేదు

అధికారులు తమ పైఖరిని మార్చుకోకుంటే విద్యార్థులు తమ ఆందోళనా కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తామంటున్నారు

కాబట్టి పరిస్థితులు విషమించకపూర్వమే ప్రభుత్వం కలుగజేసుకొని యీ సమస్యను పరిష్కరించాలి ఇదే సందర్భంలో విశ్వవిద్యాలయ అధికార్ల నిర్లక్ష్యవైఖరికి నిరసన తెలియజేస్తూ, సమ్మెలో పాల్గొన్న విద్యార్థులకు మా సానుభూతి సహకారాలు తెలియజేస్తున్నాం

ఇట్టి విచారకర విధానాల నుండి విద్యాలయాలను కాపాడటం కోసం విద్యార్థులూ, విద్యాధికులూ, తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులూ పెద్దలూ వెంటనే సమస్యా పరిష్కారానికి పూనుకోవలసిందిగా కోరుచున్నాము

అధికారులకు టెలిగ్రాములు

వెంచిన ఫీజులను వెంటనే తగ్గించవలసిందిగా కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులకూ విద్యాశాఖామంత్రి గారికీ, విద్యార్థి ఉన్నత విద్యాధికార సంఘంవారికీ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ తరపున నేడు టెలిగ్రాములు కూడా పంపారు

మధ్యతరగతి విద్యార్థులకు పెద్దదెబ్బ

ఉస్మానియా విశ్వవిద్యాలయం నేడు కళాశాల విద్యార్థులకు ఫీజు పెంచటంవల్ల మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు చదువు మానుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యంగా తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాల విద్యార్థులకిది పెద్దదెబ్బ అని హైద్రాబాద్ నగర డెమొక్రిటిక్ యూత్ లీగ్ కార్యదర్శి శ్రీ టి సత్యనారాయణ హైద్రాబాద్‌నుండి నేడొక ప్రకటన చేశారు

ఆయన తమ ప్రకటనలో యిలా అన్నారు కళాశాలఫీజు హెచ్చింపుకు నిరసనగా ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు చేస్తున్న పోరాటం న్యాయమైనది ఈ ఫీజు హెచ్చింపువల్ల సెలకు రు 100-150 ఆదాయం వచ్చే మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువు మానుకోవలసిన పరిస్థితి ఏర్పడింది ఇక తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలనుండి వచ్చిన విద్యార్థుల పరిస్థితి చెప్పవలసిన పనిలేదు వీరు హాస్టళ్లలోనూ, హాస్టళ్లలోనూ వుండేకాబట్టి తింటంగా కండుకొని జీవనాధారానికి పూనుకోవలసిందిగా కోరుచున్నాము

తెలంగాణాకు అందిన అదనపు డబ్బు 21 కోట్లువుంది ఈ డబ్బు నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అవసరమయిన డబ్బు మంజూరు చేయవచ్చు అంతేగాని వ్యయభారం పేదవిద్యార్థులపై రుద్దకూడదు"

ప్రదేశ్ యువజనసమాఖ్య ప్రధాన కార్యదర్శి నిరసన

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వాకిరెడ్డి సత్యనారాయణగారు క్రిందిప్రకటన చేస్తున్నారు

"ఉస్మానియా విశ్వ విద్యాలయ కళాశాలలో ప్రతిసంవత్సరం ట్యూషన్ ఫీజు పెంచబడుతున్నది ఈ సంవత్సరం ప్రారంభంలోనే, విద్యార్థి సంఘాలు, ఇతర ప్రముఖులూ జీతాలు పెంచవద్దని విజ్ఞప్తులు చేసినా విశ్వవిద్యాలయాధికారులు పెడచెవిని పెట్టారు

గత్యంతరంలేని పరిస్థితుల్లో నిన్న హైద్రాబాద్, నికింద్రాబాద్ నగరాలలోని కళాశాల విద్యార్థులు నిరసన సమ్మె చేశారు

ఇప్పటికైనా పునరాలోచించుకొని ట్యూషన్ ఫీజు తగ్గించవలసిందిగా ఉస్మానియా విశ్వ విద్యాలయాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను తక్షణమే ఈ విషయంలో జోక్యం కల్పించుకొని విద్యార్థులకు న్యాయం చేకూర్చవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాను

తమ న్యాయమైన కోర్కెల సాధనకు కృషి సాగిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నాను

జీతాల హెచ్చింపు ప్రతిపాదనను వాయిదా వేయండి

విద్యాశాఖా మంత్రికి సెనేట్ సభ్యుడు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 12

విద్యార్థుల జీతాలహెచ్చింపు ప్రతిపాదనను ప్రస్తుతానికి వాయిదా పడేటట్లు చూడాలని, విశ్వవిద్యాలయ ఆర్థికసమస్యను ఇంకొక మార్గంలో పరిష్కరించాలని రాష్ట్ర విద్యా మంత్రికి విజ్ఞప్తిచేస్తూ, కాకతీయ సభ్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడు అయిన శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు నేడొక ప్రకటన చేశారు

తమ న్యాయమైన కోర్కెలకోసం దృఢంగా నిలబడాలని, విశ్వతమ పట్టిష్టం చేసుకోవాలని, విజయం సాధించేవరకు తమ ప్రజాస్వామ్య ఆందోళనను కొనసాగించాలని ఆయన విద్యార్థి సోదరులకు విజ్ఞప్తి చేశారు

ఆయన తనప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు "విద్యార్థుల జీతాలను అకస్మాత్తుగా హెచ్చించారు తెలంగాణా ప్రాంతపు పేద విద్యార్థులపై దీని ఫలితంగా మోయలేని భారం పడుతుంది జీతాల పెంపుదల ప్రతిపాదన అవసరమైనదేమీకాదు ఈ హెచ్చింపువలన వచ్చే రు 80 వేల రాబడి విశ్వవిద్యాలయం బడ్జెటులో అతి చిన్న మొత్తం మాత్రమే

ఈ ప్రాంతం ప్రజల విపరీతమైన బడలిక స్థితి వలన, ఇంకా అనేక కారణాల వలన ఉస్మానియా విశ్వవిద్యాలయం సామాన్యప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోలేదు ఇటీవల కాలంలోనే సామాన్య కుటుంబాలకు చెందిన యువకులకు ఈ విశ్వ విద్యాలయంలో చోటు దొరకకుండానే వాస్తవాన్ని విస్మరించారు ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొన్నపుడు జీతాల పెంపుదల ఈ పరిణామాన్ని ఆటంక పరుస్తుందని చెప్పక తప్పదు జీతాల హెచ్చింపు ప్రతిపాదనకు లోబడి సమయంకాదు దానివలన ప్రయోజనము లేదు

రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల జీతాల విషయంలో సమానత్వం ఉండాలనే ప్రభుత్వవాదన విచిత్రంగా ఉంది కాలేజీ విద్యార్థుల సంఖ్యలోను, సాంకేతికజ్ఞుల సంఖ్యలోను, తదితరవిషయాలలోను అధికారుల సమానత్వం సాధించడానికి పూనుకొంటే వంతోపించి ఉండేవాడిని అప్పుడే ప్రాంతీయ అసమానతలను తొలగించడం, సరిసమానమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది

ఈ పరిస్థితుల్లో జీతాల హెచ్చింపు అసాలోచితమైనది లక్షరూపాయలను సంపాదించడమే విశ్వవిద్యాలయానికి ప్రధానమైన సమస్యకాదు ఈ లక్ష రూపాయలను, ఇంకా అనేక లక్షలను తెలంగాణాజిల్లలనుంచి, ఇంకా అనేక వనరులనుంచి శాస్త్రీ ప్రభుత్వం సేకరించి విశ్వవిద్యాలయానికి ఇవ్వవలసి యున్నది" అని శ్రీ రాజేశ్వరరావు తన ప్రకటనలో పేర్కొన్నారు

(వి వి)

డాక్టరు భగవంతం రక్షణమంత్రి వైజ్ఞానికసలహాదారుడుగా నియామకం

న్యూఢిల్లీ, జూలై 12

యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను అధ్యక్షులుగా నియుక్తులైన డాక్టరు డి యస్ కొఠారి స్థానానికి బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానిక సంస్థ డైరెక్టరు డాక్టరు ఎస్ భగవంతం రక్షణ మంత్రికి గౌరవ శాస్త్రీయ సలహాదారుగా నియమితులైనారు

1957 మార్చినుంచి భారతీయవైజ్ఞానిక సంస్థ డైరెక్టరుగా పనిచేస్తున్న డాక్టరు భగవంతం హైద్రాబాద్ నిజాం కాలేజీలో విద్యాభ్యాసం చేశారు

1932 నుంచి 1948 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ ప్రొఫెసరుగాను, యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాలుగాను పనిచేశారు

ఆ తర్వాత లండన్‌లోని అప్పటి హైకమిషనరు శ్రీ వి కె కృష్ణ మీనన్‌కు శాస్త్రీయసలహాదారుగానూ, భారతీయవైజ్ఞానిక అనుసంధానోద్యోగిగాను పనిచేశారు అటుతర్వాత 1949 నుంచి 1952 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజికల్ లాబరేటరీలకు డైరెక్టరుగా పనిచేశారు 1952 నుంచి 1957 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సిలరుగా ఉన్నారు 1956 లో అమెరికా, బ్రిటన్‌లను సందర్శించిరావడానికి భారతప్రభుత్వం నియమించిన సాధారణ విద్యా పరిశీలక బృందం సమావేశకర్తగా వ్యవహరించారు డాక్టరు భగవంతం అనేక శాస్త్రీయ విషయాలపై పరిశోధనా పత్రాలను ప్రచురించారు "స్కాటరింగ్ ఆఫ్ లైట్ అండ్ రామన్ ఎఫెక్ట్", "థియరీ ఆఫ్ గ్రూప్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్ టు ఫిజికల్ ప్రాబ్లెమ్స్" అనే రెండు శాస్త్రీయగ్రంథాలనుకూడా వెలువడించారు

ప్రజల శారీరక సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఈ ఏడాది వేయి కేంద్రాలను స్థాపిస్తున్నట్లు భారత ప్రభుత్వ సంయుక్త విద్యల సలహాదారు ప్రకటించారు

నూతన సచివాలయంపై కార్పొరేషన్ చర్చ

హైద్రాబాద్, జూలై 12

రాష్ట్ర సచివాలయాన్ని బీగం పేటకు మార్చాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకించే తీర్మానంపై నేడు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ చర్చించింది

నికింద్రాబాదుకు చెందిన సభ్యులు, బీగంపేటకు దగ్గరగావున్న వార్డులకు చెందిన సభ్యులు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించగా, మిగతావారిలో అనేకులు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు

తుదిగా, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాజధానిలో ఆందోళన హెచ్చుతున్నది పౌరులనిరసన కమిటీ నిన్న ఛీఫ్ సెక్రటరీ శ్రీ యం ఎ పాయిని చూచి, ఈ విషయమై ప్రజాభిప్రాయాన్ని వివరించారు ఈ కమిటీలో శ్రీ మనోహరరాజ్ పాణ్డేజా, శ్రీ యస్ వెంకటస్వామి, శ్రీ యస్ నాయుడు వున్నారు

సమ్మె చేస్తున్న కార్మికుల బర్తరఫ్

వారణాసి కార్పొరేషన్ దుశ్చర్య

వారణాసి, జూలై 11

సమ్మెలో పాల్గొంటున్న కారణంగా 102 మంది పారిశుద్ధ్య కార్మికులను వారణాసి కార్పొరేషన్ అధికారులు నేడు బర్తరఫ్ చేశారు ఈ కార్మికులపై ఇదివరకే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు

మరొక వందమంది కార్మికులపై నేడు సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేశారు వారు వచ్చే 48 గంటలల్లో పనిలో చేరకపోతే బర్తరఫ్ అవుతారని అధికారులు హెచ్చరించారు

కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కోసం జూలై 2 నుంచి సమ్మె చేస్తున్నారు కిరాయి మనుషులు పని చేయడానికి ఆటంకం కలుగకేయ రాదంటూ నగర మాజిస్ట్రేటు నేడు 144 వ సెక్షన్‌ను జారీ చేశారు

ఢిల్లీలో జపాను శాస్త్ర విజ్ఞాన రచయితలు

న్యూఢిల్లీ, జూలై 11

జపాను పత్రికలలో శాస్త్ర విషయాలను గూర్చి వ్రాసే ఎనిమిదిమంది రచయితలు నేడు జాతీయ ధాతు పరిశోధనాలయాన్ని సందర్శించారు

జాతీయ శాస్త్రవిజ్ఞాన, పారిశ్రామిక పరిశోధన డైరెక్టరు ప్రొ॥ యం యస్ థేర్‌ను మరికొంతమంది ప్రముఖ భారత శాస్త్రజ్ఞులను వారు కలుసుకున్నారు ఈజపాను రచయితలు అనేక యూరోపియన్ దేశాలను సందర్శించిన అనంతరం భారత దేశానికి వచ్చారు టోక్యోకు వెళ్లేముందు వారు కలకత్తాలో మకాం చేశారు అగుతారు

భారత - పాకిస్తాను నీటి వనరులు

న్యూఢిల్లీ, జూలై 11

గంగా, తీయస్తానదుల విషయమై పరస్పరం సహకారాన్ని అందించుకోనడానికి భారత, పాకిస్తాన్ నీటివనరుల నిపుణులు ప్రస్తుతం ఢిల్లీలో సమావేశమవుతున్నారు

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ ఛీఫ్ ఇంజనీరు శ్రీ కె ఎల్ ఫ్రాంక్లిన్ జాయకత్వాన భారతనిపుణుల బృందం జూలై 7 న ఢిల్లీకు చేరుకొన్నది వారు తూర్పు పాకిస్తాన్‌లోని గంగా-కోబడాక్ ప్రాజెక్టును సందర్శించారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతికాంశాలను పాకిస్తాన్ బృందం నాయకుడు శ్రీ బి యం అబ్బాస్ వివరించారు తూర్పు పాకిస్తాన్ లో గంగానదిపై బ్యారేజీని కట్టవలసినట్లు ఆయన సూచించారు

వరదల వల్ల కేరళ రాష్ట్రంలో మూడు కోట్లు నష్టం

తిరువనంతపురం, జూలై 10

ఇటీవల కేరళలో సంభవించిన వరదలవల్ల మొత్తం నష్టం మూడు కోట్ల రూపాయలకు పైగా వుంటుందని కేరళముఖ్యమంత్రి పట్టంథానుపిళ్లై నేడు అంచనావేశారు

ఇప్పటి వరకూ వివిధ వరద బాధిత ప్రాంతాలనుండి అందిన వార్తలనుబట్టి వరదలవల్ల మొత్తం 85 మంది మరణించారనీ, లక్షాయాభై వేలమందినిర్వాసితులైనారనీ, వారందరికీ పునరావాసం కల్పించవలసిన అవసరమున్నదనీ శ్రీ థానుపిళ్ళై తెలియజేశారు

1966 నాటికి మరో 70 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

తృతీయ ప్రణాళికలో కొత్త పాత విద్యుత్పథకాలకు రూ 1064 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 12

1966 నాటికి దేశంలో మరో 70 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కలగలదని తాజా అంచనాలనుబట్టి తెలుస్తున్నది తృతీయ ప్రణాళికలో పాత, కొత్త విద్యుత్పథకాలకు మొత్తం రు 1064 కోట్లు కేటాయించబడినవి

ద్వితీయప్రణాళికాకాలంలో పూర్తయిన పథకాల ఫలితంగా తలసరి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మరో 2 88 కిలోవాట్లు పెరిగింది తొలి ప్రణాళిక ఆఖరుకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 84 లక్షల కిలోవాట్లు.

తొలి ప్రణాళిక కాలానికి 94, ద్వితీయ ప్రణాళిక కాలానికి 14 గాక తృతీయ ప్రణాళికలో 184 విద్యుచ్ఛక్తి పథకాలు చేర్చబడ్డాయి తొలి ప్రణాళిక కాలానికి పథకాలలో 57 ద్వితీయ ప్రణాళికాకాలంలో పూర్తయినాయి

తొలి ప్రణాళిక కాలంలో అమలు ప్రారంభించి తృతీయ ప్రణాళికాకాలంలోకూడా అమలు జరిగే 14 విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలోనూ తుంగభద్ర (కుడికాలువ) జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటిదశ, తుంగభద్ర (ఎడమకాలువ) జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మొదటి దశకూడా చేరివున్నాయి ద్వితీయ ప్రణాళికలో చేర్చిన 280 పథకాలలోను 14 అమలు జరపడానికిమిలేకపోయింది వాటిలో ఆంధ్రప్రదేశ్‌లోని దేవకూర్ జల విద్యుచ్ఛక్తి పథకం ఒకటి

తొలి ప్రణాళికాకాలం ఆఖరుకు 10,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించబడ్డాయి ద్వితీయ ప్రణాళికాకాలంలో 18,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించబడ్డాయి తృతీయ ప్రణాళికాకాలంలో మరో 20,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పిస్తారు

తృతీయ ప్రణాళికాకాలంలో కొత్త విద్యుచ్ఛక్తి పథకాలకు, పాత పథకాలకు 1064 కోట్ల రూపాయలు కేటాయించారు అందులో 1044 కోట్ల రూపాయలు పబ్లిక్ రంగానికి, 50 కోట్ల రూపాయలు ప్రయివేటు రంగానికి కేటాయించారు

పారిశ్రామిక శాఖవృద్ధి పెంపొందుతున్నకొలది విద్యుచ్ఛక్తికి గిరాకీ పెరిగింది తృతీయ ప్రణాళికా కాలంలో అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి కొరతను చాలవరకు తీర్చగలదు

అమెరికా రక్షణ పథకం పునఃపరిశీలన

మాక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, జూలై 10

సోవియట్ ప్రభుత్వం తన సైనిక ఖర్చును పెంచడానికి ఉద్దేశించిందికాబట్టి, అమెరికా ప్రభుత్వం తన రక్షణ పథకాన్ని పునఃపరిశీలిస్తున్నదనీ, అమెరికా రక్షణశాఖ మంత్రి రాబర్ట్ మాక్‌నమారా నేడు ప్రకటించారు

నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల, జర్మనీ సమస్యల పరిష్కారానికి సోవియట్ చేస్తూ వచ్చిన ప్రతిపాదనలన్నిటినీ పశ్చిమ రాజ్యాలు పనికట్టుకుని నిరాకరిస్తున్నాయి కాబట్టి, సోవియట్ ప్రభుత్వం ఈ సంవత్సరంలో తలపెట్టిన సాయుధబలాల తగ్గింపును నిలిపివేయడానికీ, సైనికపద్దు క్రింద ఖర్చును పెంచడానికీ, నిర్ణయించుకున్నదని ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రకటనపై మాక్‌నమారా వ్యాఖ్యానం ఇది

"కనీస జాగ్రత్త తీసుకోవాలన్నా మన రక్షణపథకం మరొకసారి పరిశీలించవలసి ఉంటుంది"న్నారు

"దురాక్రమణ తలపెట్టగలదా కాదా రీతిలో సైనికశక్తి సరిసమానమైన బలం, లేదా అంతకన్నా ఇంకాఎక్కువ బలం ప్రస్తుతం అమెరికాకు ఉన్నది" అని ఆయన అన్నారు.

"అయినప్పటికీ, బెర్లిన్‌లో మనకుగల న్యాయమైన స్థానం నుండి మనల్ని తొలగిస్తామనీ, ఇంకా తదితర బెదరింపులుసాగుతూన్న కారణంగా, మన రక్షణ అవసరాలను తిరిగి పరిశీలించడం కనీస కర్తవ్యం అనే ఇప్పుడు చేస్తున్నాము"ని మాక్‌నమారా అన్నారు

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై తిరిగి చర్చలు

జెనీవా, జూలై 10

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం సమస్యను చర్చిస్తున్న సోవియట్, అమెరికా, బ్రిటిష్ ప్రతినిధులు నేడు జెనీవాలో తిరిగి సమావేశమయినారు. రెండున్నర సంవత్సరాలుకు పైగా జరుగుతున్న ఈ సంప్రతింపులలో ఇది 827 వ సమావేశం విరామం లో అమెరికా శాశ్వత ప్రతినిధి అయిన అడిలైస్టీవెన్సన్ నేటి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు

లేదని అమెరికన్ అధికారులన్నారు

అమెరికావారు ఈ ఉపగ్రహాన్ని సోవియట్ మీదుగా పంపనిచేశారు అమర్చారు

Laboratory Instruments
for
Industrial, Research & Educational Laboratories
INDSALES CORPORATION
11 Hormuman Circle,
Bombay 1